ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

11.7.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 38 | పేజీలు : 20 Pages : 20 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

## తప్పెవరిది? శిక్షెవరికి!?



కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఇష్టారాజ్యం

'పర్యవేక్షణ లోపం'పై నర్సింగ్ సిబ్బందికి నోటీసుల కలకలం

చేయని తప్పునకు 44 మందికి 'సంజాయిషీ శిక్ష'?

రాష్ట్ర చరిత్రలోనే ఇదొక సంచలనం

డబ్బులు దండుకునేది పారిశుద్ధ్య సిబ్బందైతే.. నోటీసులకు జవాబివ్వాల్సింది నర్సింగ్ సిబ్బందినా?

.. వివరాలు 5లో



# బీసీ రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్

## 42శాతం అమలుకు ఆమోదం



అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్

ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ

తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం

వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

**హైదరాబాద్ :** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరితో కలిసి

మిగతా 2 లో



05

## కరెంట్ సార్లకు షోకాజ్ 'షాక్'!

సంజాయిషీ కోరుతూ సీఎండీ ఉత్తర్వులు

17 మంది విద్యుత్ సిబ్బందికి నోటీసులు

## ఇందిరమ్మ ఇళ్లలో ఎంపీ కోటా పెట్టాలి

సీఎం రేవంత్‌కు రఘునందన్ లేఖ



02

# అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలక పాత్ర



ఉభయ సభలు సజావుగా సాగడానికి సహకరించాలి

మీడియా సలహా కమిటీ తొలి భేటీలో స్పీకర్ ప్రసాద్ కుమార్

**హైదరాబాద్ :** తెలంగాణ ఉభయ సభలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని, ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఇందులో కీలక పాత్ర పోషించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- మొదటి సమావేశం గురువారం

మిగతా 2 లో



## కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఆరుగురు మృతి

కల్తీ కల్లులో రసాయనాలు ఉన్నట్లు గుర్తింపు

.. వివరాలు 2లో



## సికింద్రాబాద్ బోనాల జాతర

రెండ్రోజుల పాటు వైన్స్ మూసివేత

.. వివరాలు 2లో



## సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్‌రావు

సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు

.. వివరాలు 2లో

# అంగన్‌వాడీ టీచర్‌పై 'హత్యా'చారం!



- లొద్ది తండాలో అంగన్‌వాడీ టీచర్ పై అఘాయిత్యం
- లిఫ్ట్ ఇస్తానని బైక్ ఎక్కించుకుని దారి మళ్లింపు
- ప్రమాదాన్ని పసిగట్టి బైక్ మీద నుంచి దూకిన టీచర్
- కిందపడ్డ టీచర్ పై 'లైంగిక దాడికి యత్నం'
- బయటకు చెబుతుందేమోని తలను రోడ్డుకేసి కొట్టి పరారైన దుండగుడు
- కోమాలో 'అంగన్‌వాడీ టీచర్ మాజోజు స్వరూప'
- పోలీసుల అదుపులో దుండగుడు
- నిందితుడిని కఠినంగా శిక్షించాలి: సాయిూశ్వరీ

06

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బీసీ రిజర్వేషన్లకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

పొంగులేటి మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు- వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే




ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.


## మరోమారు యశోదాలో చేరిన కేసీఆర్



**హైదరాబాద్,జూలై10 :** మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. వైద్యుల సూచన మేరకు ఆయన అడ్మిట్ అయ్యారు. కేసీఆర్‌కు మరోసారి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. ఈ నెల 3న కూడా ఆయన యశోద ఆసుపత్రిలో చేరారు. అప్పుడు బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి రెండ్రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఈనెల 5న డిశ్చార్జి అయ్యారు. వారం రోజుల పాటు- విశ్రాంతి తీసుకోవాలని, తర్వాత తర్వాత పరీక్షలు చేయాల్సి ఉంటు-ందని డిశ్చార్జి సమయంలో వైద్యులు తెలిపారు. ఈక్రమంలో వైద్య పరీక్షల కోసం కేసీఆర్ మళ్లీ యశోద ఆసుపత్రిలో చేరారు. కెసిఆర్ వరుసగా ఆస్పత్రిలో చేరడంపై బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల గోల్‌మాల్

### సీఐడీ విచారణలో వెలుగుచూసిన అవినీతి




**హైదరాబాద్,జూలై 10 :** హెచ్‌సీఏలో రెండేళ్లలో 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ప్లేయర్స్ ఎంపికలో అవినీతి చేసినట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. హెచ్‌సీఏ సభ్యులు ప్లేయర్స్ తల్లిదండ్రులు నుంచి భారీ మె-త్తంలో డబ్బులు వసూలు చేశారు. హెచ్‌సీఏలో చెక్ పవర్‌ను దుర్వినియోగం చేసినట్లు- తేలింది. బీసీసీఐ ద్వారా వచ్చిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని సీఐడీ పేర్కొంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును తెలంగాణ సీఐడీ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2025 సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో టికెట్ల వివాదం నేపథ్యంలో చేపట్టిన దర్యాప్తులో ఆర్థిక అక్రమాలు వెలుగుచూడటంతో.. జగన్‌మోహన్‌ని సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్‌మోహన్‌తోపాటు- హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆయన భార్య కవితలను సీఐడీ అరెస్ట్ చేసి విచారించింది. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్‌ఆర్‌హెచ్ నుంచి కాంప్లిమెంట్రీ- పాస్‌లను సైతం బ్లాక్‌లో అమ్ముకొని నిందితులు సొమ్ము చేసుకున్నారు. క్రీడాకారుల కోసం ఉపయోగించాల్సిన కాంప్లిమెంటరీ పాస్‌లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని తేలింది. ఎస్‌ఆర్‌హెచ్‌పై జగన్మోహన్ రావు వేధింపుల వ్యవహారంలో యాజమాన్యం స్టేట్‌మెంట్‌ను సీఐడీ రికార్డ్ చేసింది. ఐపీఎల్ 2025 టికెట్ల కోసం జగన్‌మోహన్ రావు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినట్లు- ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎస్‌ఆర్‌హెచ్,హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొనడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేయాలని సీఐడీని ప్రభుత్వం ఆదేశించింది. ఎస్‌ఆర్‌హెచ్, టీ-సీఏ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీఐడీ ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసింది. ఆర్థిక అక్రమాలు, పత్రాల ఫోర్జరీ, బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులు, నిధుల మళ్లింపు విడుదల వంటి ప్రాథమిక ఆధారాలు సీఐడీ సేకరించింది. నివేదిక ఆధారంగా సీఐడీ కేసు నమోదు చేసి జగన్‌మోహన్ రావును అరెస్ట్ చేసింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం



పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు

**హైదరాబాద్ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లిం ల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల ప్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడంలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు.

## ఇందిరమ్మ ఇళ్లలో ఎంపీ కోటా పెట్టాలి

### సీఎం రేవంత్‌కు రఘునందన్ లేఖ



**హైదరాబాద్,జూలై 10 :** ఇందిరమ్మ ఇళ్లలో ఎంపిలకు వాటా ఇవ్వాలని కోరుతూ..తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు బహిరంగ లేఖ రాశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు కూడా 40 శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా 17 మంది ఎంపీలకూ అవకాశం కల్పించాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికలో సహేతుకత పెరగడానికి ఇది దోహదపడుతుందన్నారు. పేద ప్రజలకు మరింత న్యాయం జరగడం కోసమే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఇందులో వినియోగిస్తున్నట్లు- వివరించారు. గతంలో ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ వెంటనే నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు- రఘునందన్‌రావు లేఖలో పేర్కొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో మీడియాదే కీలకపాత్ర

మొదటి పేజీ తరువాయి



శాసనసభ భవనంలోని కమిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ పరిపూర్ణాచారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా కమిటీ- చైర్మన్, కో చైర్మన్ కమిటీ సభ్యులకు స్పీకర్, చైర్మన్, మంత్రి, సెక్రటరీలు పుషగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ లేజిస్లేటివ్ మీడియా అడ్వైజరీ నూతన కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస రెడ్డి , కో చైర్మన్ పరిపూర్ణాచారి మరియు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో కీలకమైన శాసనసభ, మండలి గౌరవం, ప్రాధాన్యతలను కాపాడుతూ మీడియా సలహా మండలి ద్వారా మీ వంతుగా సేవలను అందించడం మంచి అవకాశం అని చెప్పారు. సీనియర్ జర్నలిస్టులుగా మీరు ఎంతో అనుభవం ఉన్నవారని, ఉభయ సభలు సజావుగా జరగడానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందించాలని కోరారు. మనందరం కలిసి శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగి, అర్థవంతమైన చర్చల జరిగే విదంగా చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అందరి ఉద్యేశం అని వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సమయంలోనే కాదు, ఇతర సమయాలలో కూడా శాసనసభ కు సంబంధించిన వార్తలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసనసభ ,శాసనమండలి సమావేశాలు సజావుగా నడవాలి అంటే మీడియా పాత్రనే కీలకమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ- సభను హుందాగా నడవడానికి అన్ని విధాలుగా సహకారం అందించాలని, రానున్న రోజుల్లో శాసన సభ,శాసన మండలి ఒకే భవనంలోకి రాబోతున్నాయి కావున కొన్ని చేంజెస్ కూడా చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మీడియా కమిటీ- సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్న అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనసభ, శాసన మండలి వ్యవహారాలలో మీడియాకు బాధ్యతను కల్పించడానికి, మరింత పాత్రను పోషించడానికే మీడియా అడ్వైజరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. ఉభయ సభల నిర్వాహణలో అందరి సహకారాన్ని కోరారు. సమావేశాల సందర్భంగా మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వసతులపై ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సమావేశాల సందర్భంగా జారీ చేసే పాస్ ల విషయంలో కమిటీ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, మంచి వాతావరణంలో సమావేశాలు జరిగే విధంగా అందరం కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ- చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... సమావేశాల సందర్భంగా కవరేజ్ చేసే మీడియా ప్రతినిధులందరికి పాస్ లు అందే విధంగా సూచనలను అందిస్తామని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు అవసరమయ్యే సౌకర్యాలపై అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సూచనలను చేస్తామని తెలిపారు.

## సికింద్రాబాద్ బోనాల జాతర

### రెండ్రోజుల పాటు వైన్స్ మూసివేత

**హైదరాబాద్, జూలై10 :** సికింద్రాబాద్ ఉజ్జయిని బోనాలను పురస్కరించుకని రెండు రోజుల పాటు- వైన్ షాపులు బంద్ చేస్తున్నట్లు పోలీస్ శాఖ వెల్లడించింది. హైదరాబాద్ మహానగరంలోని సికింద్రాబాద్‌లో బోనాల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించింది. ఈ మేరకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జులై 13వ తేదీ ఉదయం 6:00 నుండి 15వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ హైదరాబాద్ పరిధిలోని వైన్స్ షాపులు, బార్లు బంద్ ఉంటాయని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి జాతర (బోనాలు) సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. సెంట్రల్ జోన్ పరిధిలో గాంధీ నగర్ డివిజన్.. అలాగే ఈస్ట్ జోన్ పరిధిలో చిలకలగూడ డివిజన్‌లోని చిలకలగూడ, లాలాగూడ, వారాసిగూడ.. అదే విధంగా నార్త్ జోన్ పరిధిలో బేగంపేట డివిజన్, గోపాలపురం డివిజన్ పరిధిలో గోపాలపురం, తుకారాం గేట్, మారేడుపల్లితోపాటు- మహంకాళి డివిజన్ అంటే.. మహంకాళి, రామ్‌గోపాల్‌పేట, మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం షాపులన్నీ మూసి ఉంటాయని ఆ ఉత్తర్వుల్లో వివరించారు. ఆషాఢ మాసం ప్రారంభమైంది. తెలంగాణలో బోనాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. బోనాలు నేపథ్యంలో ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. నగరంలోని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు భద్రతా ఏర్పాట్లు- చేశారు.



## సిట్ విచారణకు సహకరించని ప్రభాకర్‌రావు

### సుప్రీంలో పిటిషన్ వేయనున్న సిట్ అధికారులు



**హైదరాబాద్,జూలై10 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఐదుసార్లు విచారించారు. ఐదుసార్లు సుమారు నలభై గంటలపాటు ప్రభాకర్‌రావును సిట్ విచారించింది. అయితే విచారణలో సమాధానాలు చెప్పకుండా ఎస్ఐబీ మాజీ చీఫ్ అధికారుల సహనాన్ని పరీక్షించారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు విచారణకు సహకరించకపోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రభాకర్ రావుకు ఉన్న రిలీఫ్ రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ వెంకటగిరి ఢిల్లీకి వెళ్లారు. గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. పిటిషన్‌లో ప్రభాకర్ రావు మినహాయింపులు రద్దు చేయాలని కోరనున్నారు. ప్రభాకర్ రావును కస్టోడియల్ విచారణ చేస్తే కీలకమైన విషయాలు వెలుగు చూస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ప్రభాకర్ రావును ఆగస్టు ఐదు వరకు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఇప్పటివరకూ సిట్ అధికారులను ప్రభాకర్ రావు తప్పుదోవ పట్టించే విధంగానే సమాధానాలు చెబుతూ వచ్చారు. తనకేమీ సంబంధం లేదని, తన పైస్థాయి అధికారులు ఇచ్చిన ఆదేశాలనే అమలు చేశానని, వ్యక్తిగతంగా ఫోన్ ట్యాపింగ్ చేయమంటూ ఎవరికీ ఉత్తర్వులు ఇవ్వలేదంటూ చెప్పుకొచ్చారు. కానీ ఈ కేసులో అరెస్ట్ అయిన ఐదుగురు నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఇదంతా చేశామని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో ఆగస్టు 5 వరకు ప్రభాకర్ రావును అరెస్ట్ చేయొద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో..సిట్ అధికారులకు ఆయన డిఫెన్సివ్ మోడ్‌లోనే సమాధానాలు చెబుతూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీం ఇచ్చిన మినహాయింపులను రద్దు చేస్తే ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను కస్టోడియల్ విచారణకు తీసుకునే అవకాశం ఉంటు-ంది. ఈ మేరకు ప్రభాకర్ రావుకు ఇచ్చిన మినహాయింపులు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని సిట్ అధికారులు నిర్ణయించారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# రుణంపైనే ఆధారపడ్డ రైతన్నలు

### సకాలంలో రుణాలు అందక తంటాలు



**కరీంనగర్,జూలై 10 :** పంటరుణాల పంపిణీలో జగిత్యాల జిల్లాలో కనీసం 50శాతం మంది రైతులకు కూడా చేరడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు పంటరుణ పరిమితి అమలు లేకపోగా నిబంధనల ప్రకారం పంటరుణం తీసుకునే ప్రతిరైతుకు కిసాన్‌క్రెడిట్ కార్డును ఇవ్వాలి. రైతు ఖాతాలో బ్యాంకర్లు రుణం నిధులను జమచేసిన తరువాత రైతు వాడుకున్న మొత్తానికే వడ్డీ చెల్లించాలి. రైతుకు ఒకేసారి నిధులు అవసరం ఉండవు. పంట సాగునుంచి చివరి వరకు దఫాలుగా నిధులు అవసరం ఉంటాయి కాబట్టి ఖాతాలో నుంచి కార్డుద్వారా అవసరం ఉన్నపుడు తీసుకుని తిరిగి ఖాతాలో జమచేసే వీలుండాలి. దీనివల్ల రైతులకు ఎప్పుడూ నిధులు అందుబాటులో ఉంటాయి, వడ్డీ తగ్గుతుంది. పంటకాలంలోనైనా తమకు పంటరుణాలు దక్కుతాయని అన్నదాతలు ఆశలు పెంచుకున్నారు. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులే అధికంగా ఉండగా వీరికి ప్రభుత్వం అందించే పంటరుణాలే ఆధారం కానున్నాయి. గతకొన్ని సీజన్లుగా పంటరుణాల పంపిణీ లక్ష్యానికి దూరంగానే నిలిచిపోతుండగా కౌలు రైతులకు సైతం పంటరుణాల పంపిణీ దరిచేరడం లేదు. రైతులకు ఒకేసారి రుణమొత్తాన్ని చెల్లించి ఒకేసారి వసూలు చేస్తున్నారు. మరోవైపు పంటరుణ పరిమితి ఒక్కో పంటకు ఒక్కో రకంగా ఉంటున్నా ఈ పరిమితి మేరకు ఇవ్వడం లేదు. జిల్లాలో జాతీయ, గ్రామీణ, సహకార బ్యాంకులుండగా వీటిద్వారా రైతులకు రుణాలను అందిస్తున్నారు. కొన్ని బ్యాంకుల్లో పంటరుణాల మంజూరు, రెన్యూవల్స్ రైతులకు తలకుమించిన భారంగా మారుతోంది. మరోవైపు జిల్లాలో కౌలురైతులుంటారు కాబట్టి వీరిరికూడా వచ్చే వానాకాలం పంటరుణాన్ని దరిచేర్చేలా చర్యలుండాలి. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసినపుడే రైతులకు పంటరుణాల పంపిణీ లక్ష్యం నెరవేరుతుంది. రైతులకు పంట రుణంతో పాటుగా స్వల్ప, దీర్ఘకాలిక, భూమి అభివృద్ధి, బావుల తవ్వకం, మోటార్లు, పైపులైన్లకు కూడా రుణాలను మంజూరివ్వాల్సి ఉంటుంది.

## జగన్మోహన్ రావు తదితరులకు రిమాండ్

### చర్లపల్లి జైలుకు తరలించిన పోలీసులు



**హైదరాబాద్,జూలై10 :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్ష ఎన్నికలో అక్రమాల కేసులో అధ్యక్షుడు జగన్మోహన్‌రావుతో పాటు మరో నలుగురికి మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. వారిని అరెస్టు చేసినట్లు సీఐడీ గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, సునీల్, రాజేందర్ యాదవ్, కవితకు వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడైనట్లు సీఐడీ చెబుతోంది. అలాగే అవినీతి కూడా జరిగినట్లు తేల్చింది. ఈ క్రమంలో వీరికి కోర్టు రిమాండ్ విధించింది. నలుగురిని చర్లపల్లి జైలుకు తరలించగా, కవితను చంచల్‌గూడా మహిళా జైలుకు తరలించారు.

## పెన్షన్ డబ్బుల కోసం కిరాతకం

### తల్లిని బండరాయితో మోది హత్య

**నిజామాబాద్,జూలై 10 :** పింఛన్ డబ్బుల కోసం తల్లిని ఓ దుర్మార్గ కుమారుడు హత్య చేసాడు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని వర్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మోస్రా మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గొల్ల సాయవ్వ (57) కుమారుడు గొల్ల సాయిలు తల్లి పింఛన్ డబ్బుల విషయంలో గొడవ పడి డబ్బుల ఇవ్వకపోవడంతో తల్లిని బండరాయితో తల, ఛాతి, కడుపు మీద బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా సాయవ్వను బోధన్ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి వైద్యులు పరీక్షించగా ఆమె అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలి చెల్లెలు కొడుకు జెట్టి మహేష్ పోలీసులకు ఫిర్యాదు మేరకు వర్ని ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎసిబికి చిక్కిన నిమ్జ్ అధికారులు

**సంగారెడ్డి,జూలై10 :** జిల్లాలో అవినీతి నిరోధక శాకు రెండు పెద్ద అవినీతి తిమింగళాలు చిక్కాయి. గురువారం జహీరాబాద్ లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్ జోన్(నిమ్జ్) అధికారులు ఎసిబి వలలో పడ్డారు. నిమ్జ్ డిప్యూటీ- కలెక్టర్ రాజు, డిప్యూటీ- తహసీల్దార్ సతీశ్ లు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టు-బడ్డారు. భూసేకరణ పరిహారం చెక్కులు ఇచ్చేందుకు లంచం అధికారులు డిమాండ్ చేయడంతో బాధితరులు ఎసిబిని ఆశ్రయించారు. దీంతో పక్క ఎ÷-లాన్ ప్రకారం.. బాధితుల నుంచి 65 వేల రూపాయలు లంచంగా తీసుకుంటు-ండగా అధికారులు రాజు, సతీశ్ లను ఎసిబి పట్టు-కుంది. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు విచారిస్తున్నారు.

## స్కూలు బస్సులో మంటలు

### విద్యార్థులకు తప్పిన ముప్పు

**సంగారెడ్డి,జూలై 10 :** సంగారెడ్డి జిల్లాలో కిష్టారెడ్డిపేటలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు చెలరేగాయి. ఔటర్ రింగ్ రోడ్డు కు సమీపంలో రెడ్లగడ్డలో విద్యార్థులను బస్సులోకి ఎక్కిస్తున్న క్రమంలో మంటలు అంటుకున్నాయి. వెంటనే విద్యార్థులను బస్సు డ్రైవర్, క్లీనర్ కిందకు దించేశారు. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశాయి. బస్సు పాక్షికంగా కాలిపోయిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ప్రాణాపాయ తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ తోనే బస్సులో మంటలు అంటుకున్నట్టు- సమాచారం.

## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన



**హైదరాబాద్,జూలై 10 :** ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటినుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో పాటు- కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా, కేంద్రం మానవతా దృక్పథంతో కాకుండా మారణయత్నాలతో ముందుకు వెళుతోంది. ఇది బాధాకరం అని అన్నారు. ఇక ఎలక్షన్ కమిషన్ వ్యవహారాలపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా ఈ సంస్థ మారిందని, ఇది ప్రజాస్వామ్యానికి శోచనీయ పరిణామమని విమర్శించారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

### మూడు గేట్లు ఎత్తి నీటి విడుదల



**శ్రీశైలం,జూలై 10 :** కృష్ణ బేసిన్‌కు వరద ప్రవాహం యధావిధిగా కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయానికి 1,62 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుండగా శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన ఉన్న జూరాల12 సుంకేసుల ప్రాజెక్టు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలంకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంనకు లక్ష అరవై వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో కొనసాగుతుండడంతో ప్రాజెక్ట్ మూడు గేట్లను ఎత్తి దిగువ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వైపుకు 81 వేల క్యూసెక్కులు కుడి ఎడమ గట్టు జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 67 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండడంతో నాగార్జునసాగర్ కు మొత్తం 1లక్ష 48 వేల క్యూసెక్కుల నీటిని వదులు తున్నారు. ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ను కురుస్తున్న వర్షాలకు జూరాల ఎగువన ఉన్న అలమట్టి నారాయణపూర్ ప్రాజెక్టులకు ఇన్ ఎ÷-లో సాగుతుంది. నారాయణపురం డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు ఒక లక్ష పదివేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నడంతో 12 గేట్ల ఎత్తి శ్రీశైలం వైపుకు వెళుతున్నారు. జూరాలలో ఎగువ దిగువ విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అనంతరం మరో 29వేల కేశకులను వదులుతున్నారు. సుంకేసుల బ్యారేజ్ కి ఎక్కువ తుంగభద్ర నది నుంచి 55 వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వైపుకు 52 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుపై ఆధారపడిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 1600 కి శక్తుల నీరు ఎత్తిపోస్తుండగా... రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా 20వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 215 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202 టిఎంసిల మేర నీరు నిలువ ఉంది. అడుగులలో 885 అడుగులకు గాను 882.70 అడుగులలో నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులో ఇంతే స్థాయి-ంలో నీటిని నిలువ ఉంచుతూ శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు- ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి అనుగుణంగా గేట్లు- తెరుస్తూ మూస్తూ వస్తున్నారు. గురువారం మూడు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో వారం రోజుల పాటు- ఇదే మోతాదులో కృష్ణా బేసిన్ కు వరద కొనసాగే అవకాశాలు ఉన్నట్లు- అధికారులు అంచనా వేస్తున్నారు.

## కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఆరుగురు మృతి

### కల్తీ కల్లులో రసాయనాలు ఉన్నట్లు గుర్తింపు

**హైదరాబాద్,జూలై10 :** కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందారు. మొత్తం 37 మంది అస్వస్థతకు గురయ్యారు. నిమ్స్ ఆసుపత్రిలో 31 మందికి చికిత్స అందిస్తున్నారు. వీరిలో 27 మంది ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. నలుగురికి డయాలసిస్ చేస్తున్నట్లు- చెప్పారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు కేసులో ఎక్సైజ్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. రెండు రోజుల క్రితమే కల్లు శాంపిళ్లను అధికారులు పరీక్షలకు పంపారు. కూకట్‌పల్లిలోని పలు కల్లు దుకాణాల నుంచి ఈ నమూనాలు సేకరించారు. ఈ క్రమంలో వాటిని ల్యాబ్‌లో పరీక్షించగా.. కాంపౌండ్‌లలో సేకరించిన కల్లులో కెమికల్స్ ఉన్నట్లు గుర్తించారు. రసాయనాలు కలిపిన కల్లు వల్లే అస్వస్థతకు గురైనట్లు అధికారులు నిర్ధరించారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఏడుగురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.

## కల్తీకల్లు బాధితులకు 10లక్షల పరిహారం

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్



**హైదరాబాద్,జూలై 10 :** కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు, బాధితులకు రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్తీ కల్లు ఘటనలో అనధికారికంగా ఆరుగురు మృతి చెందారు. ఒకటి రెండు సీసాల కల్లు తాగిన వారి కిడ్నీలు దెబ్బతిన్నాయి. కల్తీ కల్లులో సైకో ట్రాఫిక్ సబ్ స్టన్స్ కలిపినట్టు- స్పష్టంగా తెలుస్తోంది. ఎక్సైజ్ శాఖ కల్లు కాంపౌండ్ వారితో కుమ్మక్కైకంది. ఈ ఘటన మొదటిసారి కాదు.. గతంలోనూ వెలుగు చూశాయి. ఎక్సైజ్ అధికారులు రోజూ కల్లు కాంపౌండ్‌లలో తనిఖీలు చేయాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి' అని రామచందర్‌రావు అన్నారు.

## కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

### ఒక్కో కుటుంబానికి 20లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్



**హైదరాబాద్,జూలై10 :** హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. కుటుంబం కోసం కాయాకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఇంతమంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## పన్ను వసూళ్లలో నెరవేరని లక్ష్యం

### ఉద్యోగుల నిర్లక్ష్యంతో దక్కని ఫలితం

**హైదరాబాద్,జూలై10 :** పన్నులపై వడ్డీలమీద వడ్డీల భారం పడడంతో, ఇంటిపన్నుల వసూళ్లు మందగించాయి. గ్రామాలు, పట్టణాల్లో ఇంటిపన్ను వసూళ్లు మందకొడిగా సాగుతున్నాయి. పట్టణాలు విస్తరించడం,కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడ్డా ప్రజల ఆదాయవనరులు పెరగడం లేదు. దీంతో పట్టణాల్లో వ్యాపారాలు చితికి పోతున్నాయి. పురపాలికలు రోజు రోజుకు విస్తరిస్తుండగా, ఆ మేరకు ఆదాయం రావడం లేదు. పట్టణం అభివృద్ధి చెందడంతో పాటు ఓవైపు మాల్స్, వ్యాపార సముదాయాలు, మరోవైపు ఇళ్ల నిర్మాణాలు పెరుగుతున్నాయి. కానీ ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగడం లేదని అంటున్నారు. మున్సిపాలిటీల పరిధిలోని దుకాణాల విషయంలో కొందరు అద్దె చెల్లిస్తుండగా, మరికొందరు పెండింగ్‌లో పెట్టడంతో మునిసిపల్ ఆదాయం దెబ్బతింటోంది. లీజుకు తీసుకున్న వారు పెద్ద మొత్తంలో సబ్ లీజుకు దుకాణాలను ఇచ్చుకుంటున్నారు. దీనివల్ల కూడా రావలసిన ఆదాయం రాకుండా పోతోంది. మునిసిపాలి టీకి పన్నుల వసూలు కూడా అంతంత మాత్రంగానే ఉంది. పన్ను వసూల్ళలో నిర్లక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల మునిసిపాలిటీకి రావాల్సిన మేర ఆదాయం రావడం లేదని తెలుస్తోంది. మాల్స్, వ్యాపార సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు విస్తరిస్తుండటంతో పట్టణం రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఆ స్థాయిలో ఆదాయం మాత్రం రావడం లేదు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు సమకూర్చా లంటే పన్నుల రూపంలో ప్రజలు ఆదాయం చెల్లించాల్సి ఉంది. అధికార యంత్రాంగం నిర్లిప్తత, కింది స్థాయి ఉద్యోగుల ఉదాసీనత కారణంగా సరైన అస్సెస్‌మెంట్ చేయకపోవడం వల్లే పట్టణం పరిగినంత వేగంగా ఆదాయం పెరగడం లేదని తెలుస్తోంది.

## ఓకే సినిమాగా బాహుబలి విడుదల

### అక్టోబర్ 31న విడుదలకు రాజమౌళి సంచలన నిర్ణయం

**హైదరాబాద్, జూలై 10 :** బాహుబలి సినిమాతో తెలుగు ఇండస్ట్రీని హాలీవుడ్ రేంజ్ కు తీసుకెళ్లిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి.. ఈ మూవీ అభిమానులకు సర్ ప్రైజ్ ప్రకటించారు. అద్భుతమైన విజువల్స్, పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో సరికొత్త ప్రపంచాన్ని సృష్టించిన 'బాహుబలి' విడుదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాజమౌళి సోషల్ మీడియా వేదికగా ఈ మూవీ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. రెండు భాగాలను కలిపి ఒకే మూవీగా తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి: ది ఎపిక్' -టైటిల్ తో ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈమూవీ తొలి భాగం 'బాహుబలి: ది బిగినింగ్' జూలై 10, 2015న విడుదలైంది. రెండో భాగం 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' 2017లో విడుదలైంది. భారతీయ సినీ చరిత్రలోనే వెయ్యి కోట్లు వసూల్ చేసిన చిత్రంగా ఈ మూవీ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
4 హైదరాబాద్ శుక్రవారం 11 జూలై 2025

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

**2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం**

**వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్లు**

**కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**



**న్యూఢిల్లీ,జూలై10 :** రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగిన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగిన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.





# బ్రిడ్జి కూలిన ఘటనలో 15 మంది మృతి

**మరో ముగ్గురి కోసం గాలింపు ముమ్మరం**

**ఘటనపై విచారణ జరపాలని ప్రియాంక డిమాండ్**

**గాంధీనగర్,జూలై 10 :** ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్ లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలో గల మహిసాగర్ నదిపై నిర్మించిన 40 ఏళ్ల పురాత వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిన విషయం తెలిసిందే. గంభీర బ్రిడ్జిలోని కొంత భాగం నదిలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య తాజాగా 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించ లేదని జిల్లా కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. 'బ్రిడ్జి కూలిన ఘటనలో మరణించిన వారి సంఖ్య 15కు పెరిగింది. ముగ్గురు వ్యక్తులు గల్లంతయ్యారు. వారి కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయని తెలిపారు. 900 మీటర్ల పొడవున్న ఈ వంతెనలోని రెండు పిల్లర్ల మధ్య ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలి నీటిలో పడిపోయింది. దీంతో ఆ స్లాబ్ మీద ఉన్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఓ ఆటోరిక్షా, మరో బైక్ నీటిలో పడిపోయినట్టు- పేర్కొన్నారు. అప్పుడే స్లాబ్ చివరివరకూ వచ్చిన ఓ పెద్ద ట్యాంకర్ ప్రమాదకరంగా వేలాడిందని, మరో వాహనం కూడా ఇలాగే నిలిచిపోయిందని తెలిపారు. సెంట్రల్ గుజరాత్, సౌరాష్ట్రను గంభీర వంతెన కలుపుతుంది. తాజా ఘటనతో ఇరు ప్రాంతాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే వడోదరలో గంభీర బ్రిడ్జి కూలిపోయిన ఘటనపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారన్న ప్రియాంక గాంధీ.. భారీ బ్రిడ్జి కూలడంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద ప్రాంతంలో రెండవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, అదే సమయంలో దర్యాప్తు కూడా జరగాలని ప్రియాంక గాంధీ అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా ఈ అంశంపై స్పందించారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గుజరాత్ వంతెన కూలిపోవడం, అహ్మదాబాద్ విమాన ప్రమాదం వంటి ఇటీవలి విషాదాలు నాయకత్వ సంక్షోభం, అవినీతి, అసమర్థత ఫలితంగా జరిగాయని ఆరోపించారు.

## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూకంపం

**న్యూఢిల్లీ,జూలై 10 :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్లలోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు- హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని దిల్లీ, ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణాలోని ఝజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు- జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ దిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు- తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించ లేదని అధికారులు తెలిపారు. మరోవైపు, దిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది.

## గురుగ్రామ్‌లో కుంభవృష్టి

**రహదారులు జలమయం..ఇంటికే పరిమితమైన జనం**

**న్యూఢిల్లీ,జూలై 10:** భారీ వర్షాలతో గురుగ్రామ్ జలమయం అయింది. పలు ప్రాంతాలలో మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. దీనితో వేలాది మంది ఇళ్లకు పరిమితం కావల్సి వచ్చింది. గురువారం గురుగ్రామ్‌లో అధికారులు జాగ్రత్త చర్యలకు సూచనలు వెలువరించారు. కార్పొరేట్ ఆఫీసులు, ప్రైవేటు- సంస్థల ఉద్యోగులు ఇంటి నుంచే పనికి దిగారు. ఈ ఆకాశహార్మాల నగరంలో అనేక చోట్ల నీరు నిలిచిపోయింది. ట్రాఫిక్ ఆగింది. నగరపు దక్షిణ ప్రాంతపు రహదారిపై బీరు సీసాలతో వెళ్లుతున్న ట్రక్కు గుంతలు పడ్డ రోడ్డులో కూరుకుపోయింది. దీనితో బీరు బాటిల్స్‌ను రక్షించుకునేందుకు డ్రైవర్ ప్రయత్నించాల్సి వచ్చింది. ఘటనలో ఎవరూ గాయపడలేదు. ప్రాంతానికి చేరుకున్న క్రేన్ సాయంతో అతి కష్టం మీద ట్రక్కును పైకి లాగారు. పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. కొన్ని ప్రైవేటు- విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాయి. బుధవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో వర్షం ఆరంభం అయింది. రాత్రింతా పడుతూనే ఉంది. 12 గంటల వ్యవధిలో నగరంలో 133 మిమిల వర్షపాతం రికార్డు అయిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతానికి ఐఎండి ఆరంజ్ అలర్ట్ వెలువరించింది. ఇక్కడి జాతీయ రహదారులలో ఆరు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయింది. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సరిగ్గా పనిచేయడం లేదని, అందుకే పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని నగర ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. దుస్థితిని తెలిపే ఫోటోలను పెట్టారు. హర్యానాలోని ఇతర ప్రాంతాలు అంబాలా, హిసార్, కర్నాల్ , రొహతక్ , భివానీలలో కూడా భారీ వర్షాలు పడ్డాయని అధికారులు తెలిపారు.

## భార్యను తొక్కి చంపేసిన కిరాతకుడు

**బెంగళూరు, జూలై10 :** ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దారుణానికి తెగించాడు. తన భార్య మెడపై కాలుతో తొక్కి చంపేశాడు. ఈ సంఘటన బెంగళూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీనివాసపూర్‌లో పద్మజ-హరీష్ కుమార్ అనే దంపతులు నివసిస్తున్నారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తుండగా భార్య ఓ ప్రైవేటు- కంపెనీలో జాబ్ చేస్తోంది. హరీష్ గత కొన్ని నెలల నుంచి జాబ్ మానేసి ఇంటి వద్దే ఉంటున్నాడు. దంపతుల మధ్య గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. షాపింగ్‌కు వెళ్లొచ్చిన భార్యతో భర్త గొడవకు దిగాడు. దంపతులు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరుకోవడంతో భార్య గొంతునులిమిన నెట్టేశాడు. ఆమె కిందపడిన వెంటనే మెడపై కాలుతో తొక్కడంతో ఊపిరాడక భార్య ఘటనా స్థలంలోనే చనిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## నోయిడా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

**నోయిడా,జూలై10 :** నోయిడా సెక్టార్ 8లోని ఒక రసాయన కర్మాగారంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఫ్యాక్టరీ ఆవరణ నుండి పెద్ద ఎత్తున దట్టమైన పొగలు ఎగసిపడటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురియ్యారు. భారీగా మంటలు చెలరేగుతుండటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక దళాలు హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించాయి. అగ్నిమాపక దళం తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినట్లు- అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడ్డారు. పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కార్మికులను చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## పురోగతిలో అమెరికాతో వాణిజ్య చర్చలు

**వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్**


**న్యూఢిల్లీ,జూలై10 :** అమెరికాతో వాణిజ్య చర్చలు నడుస్తున్నాయని వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గురువారం తెలిపారు. భారతదేశం-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో అగర్వాల్ ముఖ్య సంధానకర్తగా ఉన్నారు. ఇప్పటికే పలుమార్లు అమెరికాతో వాణిజ్య చర్చలు జరిపారు. త్వరలోనే ఒక కొలిక్కి అవకాశం ఉన్నట్లు- కనిపిస్తోంది. వాస్తవానికి ట్రంప్ విధించిన డెడ్‌లైన్ గడువు జూలై 9తో ముగిసిపోయింది. అయితే కొన్ని దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు పొడిగించారు. అయితే అమెరికా.. భారత్‌లో వ్యవసాయం, పాడి పరిశ్రమపై మినహాయింపులు కోరుతోంది. ఈ రెండు కూడా భారతదేశంలో చాలా సెంటిమెంట్. ఈ నేపథ్యంలోనే ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు సందిగ్ధంలో పడ్డాయి.తాజాగా ఇదే అంశంపై గురువారం రాజేష్ అగర్వాల్ స్పందించారు. ఎగుమతి లాజిస్టిక్స్‌పై జరిగిన కార్యక్రమంలో అగర్వాల్ వాణిజ్య ఒప్పందాలపై మాట్లాడారు. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి భారతదేశం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ ఒప్పందం యొక్క మొదటి దశను సెప్టెంబర్-అక్టోబర్ నాటికి ముగించడానికి లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- చెప్పారు. భారతదేశం ఇప్పటి వరకు 26 దేశాలతో 14కి పైగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు అమలు చేసిందని అగర్వాల్ అన్నారు. ప్రస్తుతం ప్రధాన మార్కెట్లతో అనుసంధానం అవుతున్నామని.. ఇప్పటికే యూకేతో ఒక ఒప్పందాన్ని ముగించినట్లు- పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌తో కూడా చర్చల దశలో ఉన్నట్లు- తెలిపారు. ఇక భారతదేశం.. చిలీ, పెరూ వంటి లాటిన్ అమెరికన్ దేశాలతో కూడా వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నట్లు- చెప్పుకొచ్చారు. ఆస్ట్రేలియా, యూఏఈలతో వాణిజ్య ఒప్పందాలు ఉన్నాయని.. న్యూజిలాండ్‌తో కూడా చర్చలు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పెద్ద ఎత్తున ఒప్పందాలు చేసుకోబోతున్నట్లు- ఆయన చెప్పుకొచ్చారు. ప్రిల 2న ట్రంప్.. ఆయా దేశాలపై సుంకాలు విధించారు. అయితే ఆయా దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవ్వడంతో ఈ నిర్ణయాన్ని మూడు నెలల పాటు- తాత్కాలికంగా వాయిదా వేశారు. అయితే ఆ డెడ్‌లైన్ మొన్న జూలై 9తో ముగిసింది. ఈ మేరకు ఆయా దేశాలను హెచ్చరిస్తూ లేఖలు కూడా రాశారు. ఇక రెండు మిత్ర దేశాలకు ఇప్పటికే సుంకాలు విధించారు. మిగతా దేశాలకు ఆగస్టు 1 వరకు గడువు విధించారు. ఈలోపు అమెరికాతో ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అమెరితో యూకే, వియత్నాం మాత్రమే ఒప్పందాలు చేసుకున్నాయి. చైనా మాత్రం పరస్పరం తాత్కాలింగా తగ్గించుకోవాలని నిర్ణయం తీసుకున్నాయి.

# చైనాలో అధికార మార్పిడి తప్పదా

**కొంతకాలంగా అజ్ఞాతంలోకి జిన్‌పింగ్**

**జిన్‌పింగ్‌ను తప్పించేపనిలో కమ్యూనిస్టులు**

**ప్రపంచవ్యాప్తంగా చైనా రాజకీయాలపై చర్చ**



**బీజింగ్,జూలై 10 :** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగిపోతున్నారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికారం నుంచి తప్పుకోబోతున్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. కొంతకాలంగా జిన్‌పింగ్ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, బ్రిక్స్ సమావేశానికి హాజరు కాకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. నియంతృత్వ పోకడలతో చైనా మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న జిన్‌పింగ్ ఇప్పుడు ఎందుకు అనూహ్యంగా తప్పుకుంటున్నారన్నది అంతు చిక్కట్లేదు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు, అంతర్జాతీయ మీడియా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దశాబ్దానికి పైగా చైనా రాజకీయాలను శాసిస్తున్న జిన్‌పింగ్, తన పాలనా పగ్గాలను నెమ్మదిగా కమ్యూనిస్టు పార్టీలోని కీలక విభాగాలకు బదిలీ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో జిన్‌పింగ్ పలు కీలక అంతర్జాతీయ సమావేశాలకు, దేశీయ అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన గైర్హాజరయ్యారు. గత 12 ఏళ్లలో ఆయన బ్రిక్స్ సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే మొదటిసారి. చైనాలో జిన్‌పింగ్ తనదైన ముద్ర వేశారు. ఓ నియంతగా పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో చైనాను అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక సంస్కరణలు చేపట్టారు. షీ జిన్‌పింగ్ 2012లో చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. తన పాలన ప్రారంభంలోనే అగ్రశ్రేణి నాయకుల నుంచి చిన్న ఉద్యోగుల వరకు అందరినీ లక్ష్యంగా చేసుకున్నారు. భారీ ఎత్తున అవినీతి వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించారు. ఇది పార్టీలో తన ప్రత్యర్థులను తొలగించి, తన పట్టు నిలుపు కునేందుకు సహాయపడింది. జిన్‌పింగ్ తనకు అనుకూలంగా 2018లో రాజ్యాంగాన్ని సైతం సవరించారు. అధ్యక్ష పదవికి ఉన్న రెండు-పదవీకాలాల పరిమితిని తొలగించారు. ఇది ఆయనకు జీవితకాల అధ్యక్షుడిగా ఉండే అవకాశాన్ని కల్పించింది. ఈ చర్య ద్వారా ఆయన అధికారాన్ని తన గుప్పిట్లో శాశ్వతంగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమైంది. అందుకే ఆయన ఓ నియంతలా పేరు తెచ్చుకున్నారు. చైనా చరిత్రలో మావో జెడాంగ్ తర్వాత అత్యంత శక్తివంతమైన నాయకుడిగా మారారు. శాశ్వత అధ్యక్షుడిగా ఉండేందుకు జిన్‌పింగ్ రాజ్యాంగ నిబంధనలను మార్చుకున్నప్పటికీ, ఇప్పుడు ఆయన అధికారాన్ని వదులుకునేందుకు సిద్ధమయ్యారనే వార్తలు ఆసక్తి రేపుతున్నాయి. అయితే దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయి. ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. నిర్మాణ రంగం సంక్షోభంలో ఉంది. యువతకు ఉద్యోగాలు లేవు. ప్రభుత్వ అప్పులు పెరిగిపోతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు ఆర్థిక వృద్ధిపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఆర్థిక సవాళ్లకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనడంలో జిన్‌పింగ్ విఫలమయ్యా రనే విమర్శలు పార్టీలోనే పెరుగుతున్నాయి. జిన్‌పింగ్ అధికారాన్నంతటినీ కేంద్రీకృతం చేశారు. తన గుప్పిట్లో ఉంచుకున్నారు. ఇది పార్టీలో అసమ్మతి రాజేసింది. మాజీ నాయకులు, సీనియర్ పార్టీ సభ్యులు జిన్‌పింగ్ నిర్ణయాలపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. పార్టీలోని వివిధ వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి రావడం వల్లే, జిన్‌పింగ్ తలొగ్గి ఉండొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చైనాలో అధికార మార్పిడి ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాల్లో జరిగే సాధారణ ఎన్నికల పక్రియకు పూర్తి విరుద్ధంగా ఉంటుంది. అన్ని ప్రభుత్వ సంస్థలు, సైన్యం, న్యాయవ్యవస్థ, మీడియా... ఇలా అన్నీ పార్టీ నియంత్రణలోనే పనిచేస్తాయి. పార్టీ నాయకుల ఎంపిక, పదవీ విరమణ వంటి నిర్ణయాలు పార్టీలోని అత్యున్నత స్థాయి కమిటీలైన పొలిట్‌బ్యూరో, దాని స్టాండింగ్ కమిటీలే తీసుకుంటాయి. ఒకవేళ జిన్‌పింగ్ వైదొలిగితే ఆయన స్థానంలో ఎవరు బాధ్యతలు తీసుకుంటారనేదానిపై స్పష్టత లేదు. జిన్‌పింగ్ వారసుడిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నవాళ్లలో ప్రస్తుతం చైనా ప్రధానిగా లీ కియాంగ్ ముందున్నారు. జిన్‌పింగ్‌కు అత్యంత సన్నిహితుడు, నమ్మకస్తుడు. లీ కియాంగ్ తో పాటు- డింగ్ జుయెజియాంగ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. చైనాలో అధికార మార్పిడి పక్రియ చాలా రహస్యంగా సాగుతుంది. ఒకవేళ జిన్‌పింగ్ అధికారం నుంచి తప్పుకుంటే, అది చైనా రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 11 జూలై 2025 హైదరాబాద్


# తప్పెవరిది? శిక్షెవరికి!?

## కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఇష్టారాజ్యం



### 'పర్యవేక్షణ లోపం'పై నర్సింగ్ సిబ్బందికి నోటీసుల కలకలం

### చేయని తప్పునకు 44 మందికి 'సంజాయిషీ శిక్ష'?

**రాష్ట్ర చరిత్రలోనే ఇదొక సంచలనం**

**డబ్బులు దండుకునేది పారిశుధ్య సిబ్బందైతే.. నోటీసులకు జవాబివ్వాల్సింది నర్సింగ్ సిబ్బందినా?**

### ఉన్నతాధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

కరీంనగర్ మాతా,శిశు ఆరోగ్య కేంద్రంలో ఇష్టారాజ్యం నడుస్తోంది. ఓ వైపు వైద్యాధికారుల ఇష్టారీతిన విధులు నిర్వహణకు పాల్పడుతున్నా.. చర్యలు తీసుకునే ధైర్యం చేయని ఉన్నతాధికారులు.. చిన్నస్థాయి ఉద్యోగులైన నర్సింగ్ సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తూ 'తప్పుడు నిర్ణయాలు' తీసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.


**- నేటి సాక్షి, కరీంనగర్ బ్యూరో:**

### తప్పెవరిది.?-శిక్షెవరికి.?

ఇటీవల ఒక దినపత్రికలో వచ్చిన 'అసంపూర్ణ' వార్తా కథనాన్ని అడ్డం పెట్టుకుని ఉన్నతాధికారులు 'బ్లాక్ మెయిల్'కు పాల్పడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మాతా, శిశు ఆరోగ్య కేంద్రంలో 'పురుడు' పోసుకున్న బాలింతల అటెండర్ల నుంచి 'జబర్దస్తీ'గా డబ్బులు వసూలు చేస్తూ 'అవినీతి మరకలు' అంటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ సమాచారం వార్తగా రావడంతో దీన్ని ఆధారం చేసుకొని సదరు ఉన్నతాధికారి విచారణ జరిపి 44 మందికి 'పర్యవేక్షణా లోపం' పేరిట సంజాయిషీ ఇవ్వాలని నోటీసులు జారీ చేస్తూ 'పరోక్ష బ్లాక్ మెయిల్'కు పాల్పడుతున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. నిజానికి 'ఈ-తప్పు పారిశుధ్య సిబ్బంది' డబ్బులు వసూలు చేస్తే,



ఆ విషయం ఉన్నతస్థాయి వైద్యాధికారుల విచారణలో వెల్లడైనా.. వారినే శిక్షించాల్సిందిపోయి.. నిజాయితీగా డ్యూటీ చేస్తూ.. సంబంధంలేని 44 మంది 'నర్సింగ్-సిబ్బంది'పై నింద వేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయడం వెనుక ఏదో ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తమ దగ్గర అన్ని రకాల ఆధారాలున్నాయని.. ఒక బుక్ కూడా మెయింటైన్ చేస్తున్నట్టు సమాచారం. ప్రతీచోట తమ నిబంధనలకు విరుద్ధంగా ప్రతీ విభాగంలో తమతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని నర్సింగ్ సిబ్బంది వాపోతున్నారు. ప్రతీ విభాగంలో ఎలాంటి విధులు నిర్వహిస్తున్నామో అధికారులకు తెలుసునని.. నర్సింగ్ సిబ్బందిని తమ గుప్పిట్లో పెట్టుకొని ఆటాడించుకునేందుకు కొందరు ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వక 'డ్రామా ప్లే' చేస్తున్నట్టు వినిపిస్తోంది. డబ్బులు 'పారిశుద్ధ్య సిబ్బంది' చేస్తే.. ఏ అక్రమానికి పాల్పడని తమను 'సంజాయిషీ నోటీసు'లపై ఎలా సంతకం చేయాలని అంటారని తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నట్టు సమాచారం. ఇదే 'సంజాయిషీ-నోటీసు'లను తరచూ గైర్హాజరయ్యే వైద్యాధికారులపై ఎందుకు ఉండదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చేయని తప్పును ఎలా అంగీకరిస్తామని, దానికి నోటీసులు ఎలా ఇస్తామని, పెట్టనే పెట్టమని కరాఖండిగా చెబుతున్నట్టు వినవచ్చింది. ఈ 'సంజాయిషీల నోటీసుల' యవ్వారం చినికి చినికి గాలి వానగా మారేట్టు ఉందని తెలుస్తోంది.!



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE SUPERINTENDENT,GOVT. GENERAL HOSPITAL, KARIMNAGAR.
Rc.No.E1/SPL/GGH-KNR/2025 Date: 09.07.2025

MEMO


Sub: - Estt- Adverse news published in "Eenadu" Telugu daily news paper on 08.07.2025 caption for "VARASUDU PUTTADU....MAHALAXMI VACHINDI"- Issue Memo to Certain staff -Regarding.

Ref:- Adverse news published in "Eenadu" Telugu daily news paper on 08.07.2025.

@@@@

As per the reference cited, the Senior Nursing Officer, Nursing Officers and FNO's JSW posted in the Labor Room, OT, Post OP ICU, Maternity Ward-I, are here by called for explanation regarding the adverse news published in "Eenadu"

| SL.No | Name of the Employee | Designation |
|---|---|---|
| 1 | Smt.K.Saritha | Senior Nursing Officer |
| 2 | Smt.B.Nirmala | Senior Nursing Officer |
| 3 | J.Surekha | Senior Nursing Officer |
| 4 | Smt.N.Sandhya Rani | Nursing Officer |
| 5 | Sri.Y.Mahesh | Nursing Officer |
| 6 | Kum.S.Navya | Nursing Officer |
| 7 | Kum. D.Pravalika | Nursing Officer |
| 8 | V.Krishnaveni | Nursing Officer |
| 9 | Kum.V.Shirisha | Nursing Officer |
| 10 | Kum.M.Kavya sri | Nursing Officer |
| 11 | Kum.T.Sravanthi | Nursing Officer |
| 12 | V.Daisy Pala | Nursing Officer |
| 13 | J.Pramod Kumar | Nursing Officer |
| 14 | Smt.D.Showrilu | Nursing Officer |
| 15 | E.Ravali | Nursing Officer |
| 16 | P.Ruchitha | Nursing Officer |
| 17 | B.Vamsha Sree | Nursing Officer |
| 18 | G.Saroja | Nursing Officer |
| 19 | V.Sujana Febi | Nursing Officer |
| 20 | G.Rukimini Devi | Nursing Officer |
| 21 | G.Rama | Nursing Officer |
| 22 | N.rajitha | Nursing Officer |
| 23 | M.Mamtha | Nursing Officer |
| 24 | J.Prasanna Kumari | Nursing Officer |
| 25 | S.Renuka | Nursing Officer |
| 26 | M.Surjana | Nursing Officer |



| SL.No | Name of the Employee | Designation |
|---|---|---|
| 27 | G.Radhika | Nursing Officer |
| 28 | B.Komala | Nursing Officer |
| 29 | N.Swapna | Nursing Officer |
| 30 | M.Saritha | Nursing Officer |
| 31 | G.Sumalatha | Nursing Officer |
| 32 | S.Mounika | Nursing Officer |
| 33 | L.Anjali | Nursing Officer |
| 34 | M.Ramya | Nursing Officer |
| 35 | J.Rajitha | Nursing Officer |
| 36 | M.Jyothi | Nursing Officer |
| 37 | R.Sumalatha | Nursing Officer |
| 38 | K.Srivani | Nursing Officer |
| 39 | Smt.Sujatha | FNO's |
| 40 | Smt.Rajamani | FNO's |
| 41 | Smt.Bhagya | JSW |
| 42 | Smt.Swaroopa | JSW |
| 43 | Smt.Rani | JSW |
| 44 | Smt.Komala | JSW |

Therefore the above said staff are instructed to submit the explanation Within 24 hours and failing which, it would be construed that there is no explanation, and action will be initiated as per CCA rules.

Superintendent,
Govt. General Hospital,
Karimnagar.

To.
The above individuals .
Copy to Medical Superintendent, TVVP., Karimnagar.
Copy submitted to:
The Principal, Govt. Medical College, Karimnagar for information.
The Collector & District Magistrate, Karimnagar for favuor of information.
The Director of Medical Education, T.S., Hyderabad for favuor of information.
The Commissioner, TVVP. T.S., Hyderabad for favour of information.
The Director of Public Health &Family Welfare, T.G., Hyderabad for favour of information.
Copy to file.



# రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే!

## బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ప్రవీణ్ కుమార్

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికార బాధ్యతలు చేపడుతుందని ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జోస్యం చెప్పారు. కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రవీణ్ కుమార్ స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో కలిసి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయన్ని ప్రారంభించారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తక్కువ రోజుల్లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సంపూర్ణంగా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత బయట పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.కేటీఆర్ విసిరిన సవాల్ కు సీఎం రేవంత్ రెడ్డి తోక ముడిచాడని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక సీట్లు కైవసం చేసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యకర్తలను చూస్తే ప్రతిపక్షంలో కాకుండా ప్రభుత్వంలో ఉన్న ధీమా ఉందని కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు జోష్ పెంచాలని, ప్రతి గ్రామంలో ముమ్మరంగా పర్యటించాలని, ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని ఆ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణ, జడ్పీ మాజీ చైర్మన్ దావ వసంత, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్, మార్క్ ఫైడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, మల్లాపూర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరెంట్ సార్లకు షోకాజ్ 'షాక్'!

**సంజాయిషీ కోరుతూ సీఎండీ ఉత్తర్వులు**

**17 మంది విద్యుత్ సిబ్బందికి నోటీసులు**

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** ఇటీవల కోరుట్ల పట్టణ శివారులో గల 'వినాయక విగ్రహాల తయారీ పరిశ్రమ' వద్ద 'పచ్చి గణపతి విగ్రహాన్ని' ఎండలో ఆరబెట్టేందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో 'హైటెన్షన్' విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు చనిపోయి.. 10 మంది తీవ్రంగా గాయపడ్డాడ ఘటనపై విద్యుత్ ఉన్నతాధికారులు కాస్తా ఆలస్యంగా స్పందించారు. ఆ-ప్రమాదానికి కారణమైన 17 మందికి షోకాజ్




నోటీసులు జారీ చేసింది. కోరుట్ల ఏడీఈ, ఏఈ, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మేన్లు.. జూనియర్ లైన్ మేన్ లు, ఇతర ఆ లైన్ మీద పనిచేసే సిబ్బంది మొత్తం 17 మందికి షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఆ రోజు ప్రమాదం ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? ఎందుకు ఆ విద్యుత్ తీగలు కిందికి వేళాడుతున్నాయి? ఎందుకింత నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు? ఈ ప్రమాదంలో ఇద్దరు చనిపోవడంతో పాటు మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సమాధానం ఏంటి? అని విద్యుత్ ఉన్నతాధికారులు 'సంజాయిషీ-నోటీసులు' జారీ చేసినట్టు మెట్ పల్లి డీఈ మధుసూదన్తెలిపారు.



# కోరుట్లలో 'కృతజ్ఞతాయాత్ర'


**నేటి సాక్షి, కోరుట్ల:** టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జగిత్యాల జిల్లా శాఖ ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం చీటీ శ్రీనివాస్ రావు గురువారం 'కృతజ్ఞతాయాత్ర' చేపట్టారు. బుధవారం రాత్రి జగిత్యాల సుమంగళి గార్డెన్లో జరిగిన 'జిల్లా అధ్యక్ష కార్యవర్గ' ఎన్నికలు జరిగాయి. అందులో చీటీ శ్రీనివాస్ రావు రెండవ అధ్యక్షులుగా విజయం సాధించారు. తన గెలుపుకు కారణమైన వారికి ధన్యవాదాలు తెలిపేందుకు గాను 'కృతజ్ఞతాయాత్ర' చేపట్టారు.

### కోరుట్లతో శ్రీకారం..

తన గెలుపునకు కారణమైన కోరుట్లతో మొదలెడుతూ.. సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ ఆలయ సిబ్బంది నూతన కార్యవర్గానికి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఐజేయూ తాత్కాలిక కార్యాలయంలో గెలుపొందిన టీంకు ఘనస్వాగతం పలికారు.స్వీట్ల పంపిణీ చేశారు.

### నేను మీలో ఒకడిని..

నేను అధ్యక్షుడిని కాదు.. మీలో ఒకడిని.. ఈ గెలుపు మీది.. మీకు ఎలాంటి ఆపద ఎదురైనా అండగా నిలిచి పరిష్కారానికి కృషి చేస్తానని ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాస్ రావు స్పష్టమైన హామీ ఇచ్చారు. మనలో మనకు ఏవైనా పొరపొచ్చాలు వచ్చినా.. అన్నింటినీ పక్కనబెట్టి ఐక్యంగా ముందుకెళదామని పిలుపునిచ్చారు. ఈ 'అనధికార' కార్యక్రమానికి హాజరైన చీటీ శ్రీనివాస్ రావుతో పాటు ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి.. ఉపాధ్యక్షులు హైదర్ అలీ.. కోశాధికారి



సిరిసిల్ల వేణుగోపాల్.. ఈసీ మెంబర్ నరేష్ కు ఐజేయూ కోరుట్ల పట్టణశాఖ శాలువాలతో 'చిన్న సన్మానం' చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బీ రంగారావు నేతృత్వంలో స్థానిక పట్టణశాఖ అధ్యక్షుడు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి వినోద్, ఉపాధ్యక్షులు ఎండి ముబీన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# అబాకస్‌లో అల్ఫోర్స్ విద్యార్థుల సత్తా

## రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం, పథకాలు సొంతం

**నేటి సాక్షి, కరీంనగర్:** రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో అల్ఫోర్స్ ఈ–టెక్నో స్కూల్ విద్యార్థులకు సత్తా చాటారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్ఐపీ అబాకస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఈ అన్విత(7వ తరగతి) మొదటి స్థానంతో పాటు నగదు బహుమతి, సర్టిఫికేట్, మెడల్ సొంతం చేసుకుంది. హర్షిత్ రజత పతకంతో పాటు సర్టిఫికేట్ అందుకున్నాడు. ఎండీఏ ఇస్లాం(6వ తరగతి) మొదటి రన్నరప్‌తోపాటు మెడల్లు, సర్టిఫికెట్ దక్కించుకున్నాడు. గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్‌వీ నరేందర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో ప్రథమ బహుమతులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పురాతన కాలం నుండి కొనసాగుతున్న అబాకస్ పాఠశాలల్లో సైతం చక్కటి ప్రణాళికల ద్వారా రూపొందించడం జరుగుతుందని చెప్పారు. దీనిని సాధన చేసిన వారికి విశ్లేషణాత్మక ఆలోచన ధోరణి ఉంటుందని, జ్ఞాపకశక్తి, పోటీ తత్వాన్ని పెంచుకుంటారని అభిప్రాయపడ్డారు. నేటి కాలంలో అబాకస్ కు చాలా క్రేజ్ ఉన్నదని దేశ విదేశాల్లో సైతం ఈ అబాకస్కు చాలా విశిష్టత ఉందని చెప్పారు ప్రస్తుతం భారత దేశంలో సైతం చాలామంది విద్యార్థులు ఈ పురాతన పద్ధతి ద్వారా గణిత శాస్త్రంలో నైపుణ్యాన్ని సాధిస్తూ వివిధ పోటీ పరీక్షలలో విజయాన్ని చాలా సులభంగా సాధిస్తున్నారని చెప్పారు అబాకస్ యొక్క విశిష్టతను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు దీనిపై దృష్టి సారింప చేసే విధంగా శ్రద్ధ పెట్టాలని కోరారు ముఖ్యంగా అబాకస్ ద్వారా ఏకాగ్రత పెంపొందించవచ్చని విద్యార్థులకు నేర్చుకునేటువంటి ఆసక్తిని సైతం దీని ద్వారా కల్పించవచ్చని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉర్సుకు షేర్‌అలీ బాబా దర్గా ముస్తాబు

## రేపు సందల్ మహోత్సవం.. ఎల్లుండి ఉత్సవాలు

## జయప్రదం చేయాలని దర్గా కమిటీ వేడుకోలు

**నేటి సాక్షి, కరీంనగర్:** నగరంలోని 8వ డివిజన్ అలుగునూర్ రెవెన్యూ పరిధిలోని తీగల వంతెన పక్కన గల హజ్రత్ సయ్యద్ షేర్ అలీ బాబా 62వ ఉర్సును జయప్రదం చేయాలని దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం సందల్ మహోత్సవం ఉంటుందని, ఆదివారం ఉత్సవాలతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. గత 61 సంవత్సరాలుగా షాసాహబ్ మొహల్ల నుంచి సందల్ గంద లేపనం మహోత్సవం ర్యాలీగా కేబుల్ బ్రిడ్జి మీదుగా దర్గాకు చేరుకుంటుందని చెప్పారు. గతంలో శాసహాబ్ వీధికి చెందిన దివంగత హాజీరాబీ సందల్ గంధ లేపనంను తీసుకెళ్లే వారని, ఆమె మరణాంతరం ఆమె వారసులైన మహమ్మద్ అబ్దుల్ బారి వసీంతో పాటు దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీ, మొహసీబోద్దిన్ మొయిజ్ ఆధ్వర్యంలో ఈఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉరుసు ఉత్సవాలకు వచ్చే వందలాదిమంది ప్రజలకు, యేటా షాసాహబ్ వీధికి చెందిన సయ్యద్ నదిముద్దీన్ ఖాద్రీ ఆయన సోదరుల తరఫున అన్నదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ బేగ్, నదీమోద్దీన్ ఖాద్రి, ఫహీమోద్దీన్, మున్నా, ఆయుబ్ ఖాన్, సలీం, అలీ తదితరులు పాల్గొన్నారు.





# అంగన్‌వాడీ టీచర్‌పై 'హత్యా'చారం!

- లొద్ది తండాలో అంగన్‌వాడీ టీచర్ పై అఘాయిత్యం
- లిఫ్ట్ ఇస్తానని బైక్ ఎక్కించుకుని దారి మళ్లింపు
- ప్రమాదాన్ని పసిగట్టి బైక్ మీద నుంచి దూకిన టీచర్
- కిందపడ్డ టీచర్ పై 'లైంగిక దాడికి యత్నం'
- బయటకు చెబుతుందేమోని తలను రోడ్డుకేసి కొట్టి పరారైన దుండగుడు
- కోమాలో 'అంగన్‌వాడీ టీచర్ మాజోజు స్వరూప'
- పోలీసుల అదుపులో దుండగుడు
- నిందితుడిని కఠినంగా శిక్షించాలి: సాయీశ్వరీ

**అదును చూసి.. అఘాయిత్యానికి ఒడిగట్టాడు ఓ కీచకుడు. మారుమూల అటవీప్రాంతం నుంచి ఊళ్లోకి లిఫ్ట్ ఇస్తానని బైక్ ఎక్కించుకుని 'హత్యా'చారానికి ఒడిగట్టాడు. ప్రమాదాన్ని పసిగట్టిన 'ఆ అంగన్‌వాడీ టీచర్' బైక్ మీద నుంచి దూకి తప్పించుకునే యత్నం దుండగుడి చేతిలో 'తీవ్రంగా' గాయపడి 'కోమా'లోకి వెళ్లింది. ఏ క్షణాన్నైనా 'ఆమె' అందరినీ వదిలి వెళ్లి'పోయే'.. స్థితిలో వెంటిలేషన్ పై మృత్యుదేవతతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది.**

*- నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో (రాధారపు నర్సయ్య)*

## అసలేం జరిగిందంటే..

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామ శివారులో 'లొద్ది తండా'లో అంగన్‌వాడీ టీచర్‌గా మాజోజి స్వరూప పనిచేస్తోంది. రోజూవారీగా తన విధులను ముగించుకుని సాయంత్రం మద్దిమల్ల గ్రామానికి నడుచుకుంటూ వెళుతోంది. ఈ క్రమంలో అదే దారిలో 'ఆ–లొద్ది తండా'కు చెందిన వ్యక్తి ఒకరు ఆమె రాకపోకలపై కన్నేసి అఘాయిత్యానికి పాల్పడేందుకు ముందే 'ప్లాన్' వేసుకున్నట్టున్నాడు. అదును చూసి కాటేసేందుకు 'రండి.. మీ ఊర్లో దింపుతా'.. అని స్వరూపకు లిఫ్ట్ ఇచ్చాడు. ఇంకేం ఆమెను బైక్ ఎక్కించుకుని మద్దిమల్లకు కాకుండా అడవిలోకి వెళ్లే తోవలోకి బైక్ దారిమళ్లించడంతో గమనించిన స్వరూప కేకలు వేసింది. ప్రమాదాన్ని పసిగట్టి స్వరూప కిందకు దూకింది. వెంటనే ఆ దుండగుడు ఆమెపై లైంగిక దాడికి యత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో బయటి ప్రపంచానికి చెబుతుందేమోని స్వరూప తలను రోడ్డుకేసి కొట్టి పారిపోయాడు. ఆ దారి వెంట వెళుతోన్న కొందరు ఆమెను ఎల్లారెడ్డిపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తలకు తీవ్రగాయాలు కావడంతో ఆమె బతికే పరిస్థితి లేదని వైద్యులు చేతులెత్తేశారు. ఏ క్షణంలోనైనా ఆ అంగన్‌వాడీ టీచర్ స్వరూప తుది శ్వాస విడిచే పరిస్థితి ఉందని వైద్యులు నిర్ధారించారు.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరీ తన తోటి అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఎల్లారెడ్డిపేట ఆసుపత్రికి వెళ్లి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోన్న స్వరూపను చూశారు. వైద్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. స్వరూపపై అఘాయిత్యానికి ఒడిగట్టి, ఆమె చావుకు కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీలకు ఎలాంటి రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, చిన్నపిల్లలకు సేవలను అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి ఒక్క టీచర్‌కు స్కూటీలను అందించాలని డిమాండ్ చేశారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా వైద్యఖర్చుల కోసం కలెక్టర్ తక్షణ సాయం కింద రూ. 50 వేలు ఇచ్చారని, ఆ సొమ్మును డీడబ్ల్యూ అధికారి బాధితులకు అందించారని సాయీశ్వరి చెప్పారు. ఆమె వెంట ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, ఏఐటీయూసీ నాయకురాలు అనసూర్య, అజ్జ వేణు, అంగన్‌వాడీ టీచర్లు వారి బంధువులతో మాట్లాడి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వరూప కుటుంబాన్ని ఆదుకోవాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ పరామర్శించిన వారిలో చొప్పరి అంజలి, తుంగతుర్తి పద్మ, జ్యోతి, వాణి, సులోచన తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నాయకుల మీడియా సమావేశం.



**నేటి సాక్షి, కొడిమ్యాల:** కొడిమ్యాల మండలంలో కొద్దిరోజులుగా నడుస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు వివాదంపై గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపై వస్తున్న ఆరోపణలపై తన ప్రమేయం ఉన్నట్లు నిరూపిస్తే బాధ్యత వహిస్తానన్నారు. గత ప్రభుత్వంలో అవినీతికి అంతే లేకుండా దోచుకున్నారని మరొకసారి బురదజల్లే రాజకీయాలు చేస్తే సహించేది లేదని, స్థానికంగా ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకానే అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఇలాంటి వి పురావృతం అయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గోల్కొండ రాజు, యూత్ అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, నాయకులు కడారి మల్లేశం, చంద్రమోహన్ రెడ్డి రాజేందర్, వినోద్ రెడ్డి, రాజేష్, ప్రసాద్,జితేందర్ రెడ్డి ,అంజయ్య గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**నేటి సాక్షి. కొడిమ్యాల:** చొప్పదండి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గంగాధర క్రాస్ రోడ్ చర్చిలో గురువారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా పర్లపల్లి ఏలీయా,ఉపాధ్యక్షుడిగా జాన్,ప్రధాన కార్యదర్శిగా సాము వినయ్ కుమార్,సంయుక్త కార్యదర్శిగా అశోక్,కోశాధికారిగా టైటస్ లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ఎస్.తిమోతి జయరాజ్,పి.అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఆరు మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 11 జూలై 2025 హైదరాబాద్


# ఇంగ్లాండ్‌ను తొలి సెషన్‌లోనే దెబ్బకొట్టాడు

## లార్డ్స్ టెస్టులో టీమ్ఇండియా హవా

## ఇంగ్లాండ్ నడ్డి విరిచిన నితీశ్‌కుమార్ రెడ్డి




లార్డ్స్ టెస్టులో టీమ్ఇండియా యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి జట్టుకు తొలి సెషన్‌లోనే బ్రేక్ ఇచ్చాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్‌ను తొలి సెషన్‌లోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ (18 పరుగులు), బెన్ డకెట్ (23 పరుగులు) ను పెవిలియన్ చేర్చి టీమ్ఇండియా డగౌట్‌లో జోష్ నింపాడు. దీంతో 50 పరుగులలోపే ఇంగ్లాండ్ రెండు వికెట్లు కోల్పోయింది.డ్రింక్స్ బ్రేక్ వరకు 14వ ఓవర్‌లలో ఇంగ్లాండ్ స్కోర్ 39-0. ఇక డ్రింక్స్ బ్రేక్ అనంతరం కెప్టెన్ గిల్, నితీశ్‌కు బంతినిచ్చాడు. అయితే రెండో బంతికే డకెట్ ఫోర్ బాదాడు. ఆ తర్వాత బంతికే డకెట్‌ను అద్భుత బంతితో నితీశ్ బోల్తా కొట్టించాడు. నితీశ్ వేసిన షార్ట్ బాల్‌ను ఆడేందుకు డకెట్ ప్రయత్నించాడు. అది బ్యాట్‌కు ఎడ్జ్ అయ్యి కీపర్ రిషబ్ పంత్ చేతిలో పడింది. దీంతో ఇంగ్లాండ్ 43 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఇలా జట్టుకు నితీశ్ తొలి బ్రేక్ ఇచ్చాడు.ఇక డకెట్ ఔట్ అవ్వడంతో ఒలీ పోప్ క్రీజులో వచ్చాడు. ఎదుర్కొన్న రెండో బంతిని సింగిల్‌గా మలిచాడు. ఆఖరి బంతికి జాక్ క్రాలీ క్రీజులో ఉన్నాడు. ఈసారి కూడా సింపుల్‌గా స్లో డెలివరీ వేశాడు నితీశ్. ఈ బంతి కూడా క్రాలీ బ్యాట్‌ను తాకి వికెట్ల వెనుక కీపర్ చేతుల్లో పడింది. అంతే క్రాలీ 43 బంతులాడిన క్రాలీ 18 పరుగుల వ్యక్తిగత స్కోర్‌తో పెవిలియన్ చేరాల్సి వచ్చింది. దీంతో ఇంగ్లాండ్ డగౌట్ నిశబ్దంగా మారిపోయింది. అలా నాలుగు బంతుల వ్యవధిలో ఇంగ్లాండ్ ఓపెనర్లు ఇద్దరినీ కోల్పోయింది. ప్రస్తుతం 22 ఓవర్లకు ఇంగ్లాండ్ 73-2 స్కోర్ తో ఉంది. క్రీజులో జో రూట్ (19), ఒలీ పోప్ (7) ఉన్నారు. కాగా నితీష్ పెర్ఫార్మెన్స్‌కు ఫిదా అయిన కెప్టెన్ గిల్ మామా అంటూ మరింత ఉత్సాహపరిచాడు. స్టంప్స్ మైక్‌లో రికార్డు అయిన ఆడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. టీమిండియా మరోసారి టాస్ గెలవడంలో విఫలమైంది, ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఇది వరుసగా మూడో టాస్ ఓటమి. లార్డ్స్‌లో జరిగిన మూడవ టెస్ట్‌లో, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలి బౌలింగ్ స్పెల్‌ను జస్ప్రిత్ బుమ్రా, ఆకాశ్ దీప్ ప్రారంభించారు. పది ఓవర్ల తర్వాత కూడా వికెట్ రాకపోవడంతో బౌలింగ్ స్పెల్ మార్చారు. నితీష్ రెడ్డిని బౌలింగ్‌కు దించాడు కెప్టెన్ గిల్. కెప్టెన్ తనపై ఉంచి నమ్మకాన్ని నితీష్ ప్రూవ్ చేసుకున్నాడు. మూడో బంతికే డకెట్‌ను అవుట్ చేశాడు. రెండో బంతికి ఫోర్ కట్టిన ఇంగ్లీష్ ఓపెనర్‌ను తర్వాత బంతికే బోల్తా కొట్టించాడు. లెగ్ సైడ్ వేసిన షార్ట్ బంతి రావడంతో దాన్ని కూడా బౌండరిగా మార్చాలని చూశాడు. కానీ అతని ఎత్తు పారలేదు. బంతి డకెట్ గ్లౌవ్‌కు తగిలి పంత్ చేతికి చిక్కింది. అంతే 23 పరుగులు చేసిన డకెట్ పెవిలియన్ బాటపట్టాల్సి వచ్చింది. అదే ఓవర్‌లో ఆఖరి బంతికి నితీష్ రెడ్డి మరో మ్యాజిక్ చేశాడు. ఈసారి మరో ఓపెనర్ క్రాలేని అవుట్ చేశాడు. 4 బంతుల వ్యవధిలోనే ఇద్దరు ఓపెనర్లను అవుట్ చేశాడు. బంతిని లూప్ చేయడంతో క్రాలే టెంప్ట్ అయ్యాడు. దీంతో బంతి గ్లోవ్‌ను తాకుతూ స్టంప్స్ వెనుక ఉన్న పంత్ చేతిలో పడింది. దీంతో క్రాలే 18 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. తొలి ఓవర్‌లోని వికెట్లు తీయడంతో టీమిండియా కెప్టెన్ సహా సహచర ఆటగాళ్లంతా నితీష్ రెడ్డిని మరింతగా ప్రోత్సహించారు. తెలుగులో మాట్లాడుతూ శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. ఓ అద్భుతమైన బంతిని చూసి బాగుందిరా మామా అంటూ పొగడటం స్టంప్‌మైక్‌లో రికార్డు అయింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో బాగుందిరా మామా అనే హ్యాష్ ట్యాగ్‌తో ట్రెండ్ అవుతోంది. అంతే కాదు వాట్ రా రెడ్డి అనే మాట కూడా బాగా ట్రెండ్ అవుతుంది. సాధారణంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్లేయర్లు ఒకే టీంలో ఉండటంతో వారి వారి భాషల్లో ఉండే ట్రెండీ వర్డ్స్ తరచూ మాట్లాడుతుంటారు క్రికెటర్లు. దీనికి తోడు ఐపీఎల్ రాక కూడా వారిని మరింత లోకలైజ్ చేసింది. ఆయా ఫ్రాంఛైజీల కోసం ప్రమోషన్స్ కూడా ఆయా భాషల్లో చేస్తున్నారు. అందుకే ఇలాంటి ట్రెండీ వర్డ్స్‌ను క్రికెటర్లు ఈ మధ్య కాలంలో తరచూ వాడుతున్నారు. ఇప్పుడు నేషనల్ టీమ్‌కు ఆడినప్పుడు కూడా సదరు ఆటగాడిని ప్రోత్సహించేందుకు వారి భాషలోనే చెబుతున్నారు. ఇక్కడ గిల్ చేసింది కూడా అదే. మొన్నటి ఐపీఎల్ వరకు దేశ విదేశ క్రికెటర్లంతా కూడా తగ్గేదేలే అన్న డైలాగ్‌ను, ఆ బాడీ లాంగ్వేజ్‌ను బాగా వాడేశారు. ఐపీఎల్‌లో భారీ స్కోర్ చేసినా మంచి వికెట్లు తీసిన ఈ సిగ్నేచర్ స్టైల్‌లో క్రికెట్ అభిమానులను ఉత్సాహపరిచేవాళ్లు. పుష్ప పాన్ ఇండియా మూవీగా విడుదలైన తర్వాతా ఈ డైలాగ్ బాగా ఫేమస్ అయిపోయింది. విదేశీ క్రికెటర్లు సైతం ఈ డైలాగ్‌తో రీల్స్ చేశారు. గ్రౌండ్‌లో కూడా తగ్గేదేలే అని గడ్డం సవరించి అభిమానుల్లో జోష్ నింపారు.

### తొలి రోజు ముగిసిన ఆట.. ఇంగ్లాండ్ 251/4




లార్డ్స్: ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న మూడో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్.. ఆట ముగిసే సమయానికి 4 వికెట్లు కోల్పోయి 251 పరుగులు చేసింది. జో రూట్ (99 బ్యాటింగ్ ; 191 బంతుల్లో 9 ఫోర్లు), బెన్ స్టోక్స్ (39 బ్యాటింగ్‌బీ 102 బంతుల్లో 3 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. జాక్ క్రాలీ (18), బెన్ డకెట్ (23), ఓలీ పోప్ (44), హ్యారీ బ్రూక్ (11) పరుగులు చేశారు. భారత బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి 2, జస్ప్, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ పడగొట్టారు.



# సిరీస్ పట్టేసింది

## చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు

## ఇంగ్లాండ్‌పై టీమ్ఇండియా గ్రాండ్ విక్టరీ

భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్?లో మరో మ్యాచ్? మిగిలుండగానే 3- 1 తేడాతో నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన (32 పరుగులు), షఫాలీ వర్మ (31 పరుగులు), రోడ్రిగ్స్ (24 పరుగులులి), హర్మన్‌ప్రీత్ కౌర్ (26 పరుగులు) రాణించారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లాండ్ విలవిల్లాడింది. సోఫియా డంక్లీ (22 పరుగులు) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2, శ్రీ చరణి 2, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. కాగా, ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ జూలై 12న జరగనుంది. ఈ మ్యాచ్?కు ఎడ్జ్‌బాస్టన్ వేదిక కానుంది. మొదటి రెండు టీ20ల్లో నెగ్గిన టీమ్ఇండియా మూడో మ్యాచ్‌లో త్రుటిలో విజయాన్ని చేజార్చుకుంది. మూడో మ్యాచ్?లో భారత్ 5 పరుగుల స్వల్ప తేడాతో ఓడింది. ఇక నాలుగో టీ20లో టీమ్ఇండియా కమ్?బ్యాక్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ పట్టేసింది. అయితే ఇంగ్లాండ్?పై సిరీస్ నెగ్గడం భారత మహిళల జట్టుకు ఇదే తొలిసారి. ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకు ఆరు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఇందులో అన్ని సిరీస్‌లు ఇంగ్లాండే గెలిచింది. 2006లో డర్బీలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఏకైక టీ20లో మాత్రం భారత్ గెలుపొందింది.

**చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్..**

మాంచెస్టర్‌లో జులై 9న జరిగిన నాల్గవ టీ20I మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఇంగ్లాండ్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్?కు జీవితంలో మర్చిపోలేని విధంగా మారింది. ఆమె గతంలో మిథాలీ రాజ్ పేరిట ఉన్న ఒక ఆల్-టైమ్ మ్యాచ్‌ల రికార్డును సమం చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు భారత్ తరపున 333 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇది మిథాలీ రాజ్‌తో సమానంగా భారత మహిళా క్రికెటర్‌కు అత్యధిక మ్యాచ్‌లు. మరో ఒక్క మ్యాచ్ ఆడితే, ఆమె భారత మహిళల క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా నిలవనుంది. 36 ఏళ్ల హర్మన్‌ప్రీత్ 2009 మార్చి 7న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది.హర్మన్‌ప్రీత్ కౌర్ భారత క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా కొనసాగుతోంది. బ్యాట్, బంతి రెండింటితోనూ ఆమె అదరగొడుతుంది. ఇప్పటివరకు ఆడిన 6 టెస్టు మ్యాచ్‌లలో 200 పరుగులు చేసింది. ఇందులో ఆమె అత్యధిక స్కోరు 69. బౌలింగ్‌లో 12 వికెట్లు తీసింది. వన్డేల విషయానికి వస్తే, 146 మ్యాచ్‌లలో 3943 పరుగులు సాధించింది. ఇందులో 6 సెంచరీలు, 19 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆమె అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 171 నాటౌట్. వన్డేల్లో 31 వికెట్లు పడగొట్టింది.ఇక టీ20 ఫార్మాట్‌లో, 181 మ్యాచ్‌లలో 3639 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ, 14 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో 32 వికెట్లు కూడా తీసింది.టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బ్యాటింగ్ ఎంచుకొని 126 పరుగులు చేసింది. దీనికి బదులుగా భారత జట్టు 17 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. హర్మన్‌ప్రీత్ 26 పరుగులు చేసి భారత్ సిరీస్ గెలవడంతో సాయపడింది.

# జగన్మోహన్ రావు ఎన్నికే పెద్ద మోసం




## వెలుగులోకి సంచనల విషయాలు

ఉచిత టిక్కెట్ల కోసం ఐపీఎల్ టీం సన్ రైజర్స్ పై బెదిరింపులకు దిగిన హెచ్ సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును సీఐడీ అరెస్టు చేసింది. ఇప్పుడు అసలు ఆయన హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఆయన ఎన్నికే చెల్లదన్న ఆరోపణలు వస్తున్నాయి. హెచ్సీఏ అధ్యక్ష ఎన్నికల్లో జగన్మోహన్రావు నకిలీ పత్రాలు సమర్పించినగా సీఐడీ అధికారులకు ఫిర్యాదు అందింది. శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ పేరుతో నకిలీ పత్రాలు సృష్టించిన జగన్మోహన్రావు ఎన్నికల్లో పోటీ చేశారు. గౌలీపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ సి కృష్ణ యాదవ్ సంతకం ఫోర్జరీ చేశారు. కృష్ణ యాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత... ఫోర్జరీ పత్రాలను జగన్మోహన్ రావుకు అందించారు. నకిలీ పత్రాలుతోనే HCA అధ్యక్షుడిగా ఎన్నికైన జగన్మోహన్ రావు ఎన్నికయినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే HCA నిధులు దుర్వినియోగం చేశారని జగన్ మోహన్ రావు పై అభియోగాలు ఉన్నాయి. నిధులు దుర్వినియోగంపై సిఐడి కి ఫిర్యాదు చేసిన టి సి ఏ అధ్యక్షుడు గురువారెడ్డి దర్యాప్తు చేయాలని కోరారు. ధరమ్ గురవా రెడ్డి ఫిర్యాదు ఆధారంగా, సీఐడీ 2025 జూన్ 9న భారతీయ శిక్షాస్మృతి (IPC) సెక్షన్‌లు 465 (ఫోర్జరీ), 468 (మోసం కోసం ఫోర్జరీ), 471 (నకిలీ పత్రాలను ఒరిజినల్‌గా ఉపయోగించడం), 403 (ఆస్తి దుర్వినియోగం), 409 (పబ్లిక్ సర్వెంట్ చేత నేరపూరిత విశ్వాస విచ్ఛిన్నం), 420 (మోసం), 34 (సాధారణ ఉద్దేశంతో చేసిన చర్యలు) కింద కేసు నమోదు చేసింది. జగన్మోహన్ రావు, హెచ్‌సీఏ కోశాధికారి సి.జె. శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కంటేలతో కలిసి సుమారు 2.32 కోట్ల రూపాయలను నిధులను అక్రమంగా ఉపయోగించినట్లు సీఐడీ దర్యాప్తులో తేలింది. జులై 9, 2025న జగన్మోహన్ రావు, శ్రీనివాసరావు, సునీల్ కంటే, రాజేంద్ర యాదవ్, కవితను సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్మోహన్రావుకు కోశాధికారి శ్రీనివాసరావు సీఈవో సునీల్ సహకరించినట్లు ఆధారాలు లభించాయి. జగన్మోహన్రావు ,శ్రీనివాసరావు, సునీత్, రాజేంద్ర యాదవ్, కవిత అరెస్ట్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) ఫ్రాంచైజీ హెచ్‌సీఏ అధికారులపై బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్, అదనపు ఉచిత టికెట్ల డిమాండ్ ఆరోపణలు చేసింది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో మార్చి 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ముందు, జగన్మోహన్ రావు కార్పొరేట్ బాక్స్ (F3) ను తాళం వేసి, 20 అదనపు ఉచిత టికెట్లను డిమాండ్ చేసినట్లు SRH ఆరోపించింది. SRH ఈ బెదిరింపులపై బీసీసీఐ , ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేసింది, హెచ్‌సీఏ బ్లాక్‌మెయిలింగ్ విధానాలను అరికట్టాలని కోరింది. తెలంగాణ విజిలెన్స్ కమిషన్ నివేదిక కూడా SRH ఆరోపణలను ధృవీకరించింది, దీని ఆధారంగా సీఐడీ చర్యలు తీసుకుంది. రావు బీఆర్ఎస్ పెద్దలకు అత్యంత సన్నిహితులు. 2010లో అక్షర ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించాడు. హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో అధ్యక్షుడిగా, జనరల్ సెక్రటరీగా, తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. హెచ్‌సీఏ చాలా కాలంగా వివాదాల్లో మునిగి తేలుతోంది. అజహరుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కూడా నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చాయి.

# సందడి చేసిన శుభమన్

భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన యువీక్యాన్ ఫౌండేషన్ కోసం జులై 8, 2025న లండన్‌లో ఒక ఛారిటీ డిన్నర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ విందులో క్రికెట్ ప్రపంచంలోని అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి, చికిత్స కోసం నిధులు సేకరించడానికి ఈ డిన్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విందుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన టీమ్ మొత్తంతో కలిసి వచ్చాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ ఒక ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్‌తో కలిసి కనిపించడం మళ్ళీ చర్చకు దారితీసింది.క్యాన్సర్ మహమ్మారిని జయించిన తర్వాత యువరాజ్ సింగ్ 2011లో యువీక్యాన్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఈ ఫౌండేషన్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి, ముందుగానే గుర్తించడాన్ని ప్రోత్సహించడానికి, రోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు పనిచేస్తుంది. దానిలో భాగంగానే లండన్‌లో జరిగిన ఈ ఛారిటీ డిన్నర్ లక్ష్యం ఫౌండేషన్ కోసం నిధులను సేకరించడం. ఇప్పుడు ఈ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్, సారా టెండూల్కర్ కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.వైరల్ అవుతున్న ఫోటోలో శుభ్‌మన్ నవ్వుతూ కనిపించాడు. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ అతని ముందు కూర్చుని ఉంది. అయితే, ఈ ఫోటో గిల్ తన జట్టుతో విందుకు వచ్చినప్పుడు, సారా అప్పటికే అక్కడ ఉన్నప్పుడు తీసినది అని చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఈ ప్రోగ్రాం ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్లో షేర్ చేసింది. అందులో ఆమె తన ఫ్రెండ్స్?తో కనిపించింది.శుభ్‌మన్ గిల్ పేరు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో చాలాసార్లు వినిపించింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరూ గతంలో సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. అలాగే, పరస్పరం పోస్ట్‌లకు లైక్ చేయడం, కామెంట్ చేయడం కూడా జరిగేది. కానీ ఆ తర్వాత ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ద్వారా వదంతులకు తెర దించారు. అయితే, శుభ్‌మన్, సారా ఈ వదంతుల గురించి ఇప్పటివరకు బహిరంగంగా నోరు విప్పలేదు.




# భారత షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్‌పై సస్పెన్షన్

భారత ప్రముఖ షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్ డోపింగ్ పరీక్షలో విఫలం కావడంతో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ ఆమెను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. నాడ్ విడుదల చేసిన సస్పెండ్ చేయబడిన క్రీడాకారుల జాబితాలో జాస్మిన్ కౌర్ పేరు కూడా ఉంది. 22 ఏళ్ల జాస్మిన్ కౌర్.. ఈ ఏడాది డెహ్రాడూన్‌లో జరిగిన క్రీడల్లో 15.97 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోతో బంగారు పతకం సాధించింది. పంజాబ్‌కు చెందిన ఈ క్రీడాకారిణి గత ఏడాది జరిగిన విశ్వవిద్యాలయాల మధ్య పోటీలలో 14.75 మీటర్లు త్రో చేసి రెండో స్థానంలో నిలిచింది. ఆమెకు దగ్గు మందులలో సాధారణంగా కనిపించే టెర్బుటాలినే అనే ఉత్ప్రేరకం డోపింగ్ పరీక్షలో కనుగొనబడింది. ఇదిలా ఉండగా.. 20 ఏళ్ల లోపు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన రెజ్లర్ నితికపై 4 సంవత్సరాల నిషేధం విధించబడింది. ఈ నిషేధం గత ఏడాది మే 28 నుంచి అమల్లోకి వచ్చింది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంతో పాటు ఆసియా ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్ రెజ్లర్ రితిక హుడాకు కొన్ని రోజుల క్రితం విధించిన నిషేధాన్ని అనుసరించి, ఇప్పుడు మరో ఇద్దరికి నిషేధం విధించబడింది.రితిక హుడాకు జులై 7న తాత్కాలిక నిషేధం విధించబడింది. ఢిల్లీలో జరిగిన ఎంపిక పోటీల సందర్భంగా నాడా సేకరించిన మూత్ర నమూనాలో డోపింగ్‌కు పాల్పడినట్లు కనుగొనబడటంతో ఈ చర్య తీసుకున్నారు. ఈ వరుస సంఘటనలు భారత క్రీడా ప్రపంచంలో పెద్ద సంచలనం సృష్టించాయి. డోపింగ్ వాడకం పట్ల క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తేల్చి చెప్పారు.

# నేటి సాక్షి


TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రామయణంలో బిగ్‌బీ వాయిస్?

ప్రతిష్ఠాత్మకంగా రానున్న 'రామాయణ' సినిమాకు సంబంధించిన వీడియో ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో నటీనటుల వివరాలు ప్రకటించిన దగ్గరనుంచి సినీ ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. మరోవైపు, ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ కూడా భాగమైనట్లు- తెలుస్తోంది. దీనిపై కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల రూపొందిన 'కల్కి 2998 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అద్భుతమైన నటనతో ఆశ్చర్యపరిచారు బిగ్ బీ. ఇప్పుడాయన 'రామాయణ'లోనూ భాగం కానున్నట్లు- సమాచారం. ఇందులో జటాయువు పాత్రకు అమితాబ్ వాయిస్‌ఓవర్ ఇవ్వనున్నట్లు- టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. దీనిపై బాలీవుడ్ నటు-డు, చిత్ర నిర్మాత రాజ్ బి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు. యశ్ ఎంపికపై రాజ్ తన ఇన్‌స్టాలో స్పందించారు. మొదటిసారి ఒక విలన్‌ను కూడా అందరూ మెచ్చుకుంటు-న్నారని అన్నారు. యశ్ ఆ పాత్రలో వందశాతం న్యాయం చేస్తారని తెలిపారు. మనమంతా అతడి కోసం ఎదురుచూడాలని పోస్ట్ పెట్టారు. దీనిపై యశ్ స్పందించారు. 'ధన్యవాదాలు సర్. రామాయణం.. అన్ని భావాలకు అతీతమైన కావ్యం' అని రిప్లై పెట్టారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా దీని గ్లింప్స్ విడుదలైన నేపథ్యంలో రణ్‌బీర్ ఎంపికపై గతంలో ఈ సినిమా క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి వైరల్‌గా మారాయి. 'రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరికంటే అతడిని ముందుగా ఎంపిక



చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నటనలో ఆయనతో ఎవరూ పోటీ- పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. రావణుడి సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించే అవకాశం ఉందని సమాచారం. రెండు భాగాలుగా ఇది రానుంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానుంది. సుమారు రూ.1600 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.




## పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్

### ధనుష్ మూవీలో హీరోయిన్ ఛాన్స్ మిస్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసుగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ-వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టు-కుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది. తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు- తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ- మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక మేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు.అ యితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా, పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది. ప్రస్తుతం షూటింగ్‌లతో బిజీగా ఉన్న పూజా, త్వరలోనే మళ్లీ ఫాంలోకి వస్తారని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ విడుదల








'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' బాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన నిర్మాత ప్రవీణ పరుచూరి.. ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమాతో, దర్శకురాలిగా, పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రానా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం -ట్రైలర్ విడుదల చేసింది. ఇది ఊహించని ట్విస్ట్ లతో.. నాన్ స్టాప్ కామెడితో ఆకట్టుకుంది. ఇందులో రామకృష్ణ అనే యువకుడు ఒక చిన్న పట్టణంలో డ్యాన్స్ స్టూడియో నడుపుతుంటాడు. అతను సావిత్రిని ప్రేమిస్తుంటాడు, ఆమె కూడా అతని భావాలకు స్పందిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఓ రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. ఆనందంగా వెళ్లిన రామకృష్ణ జీవితంలో అప్పటి నుంచి భారీ మలుపు తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమకథ మాత్రమే కాకుండా, ఒక అనూహ్యమైన మిస్టరీ, దైవిక సంబంధాల నడుమ నడిచే కథ గా మారుతుంది. ఇక మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తూ తమ పాత్రలకు స్వచ్ఛమైన అమాయకత్వాన్ని తీసుకొచ్చారు. రవీంద్ర విజయ్ కూడా తన పాత్ర ద్వారా బలమైన ప్రభావాన్ని చూపిస్తున్నారు. మొత్తానికి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంలో సఫలమైంది. ఈ సినిమా జులై 18 న విడుదలకు సిద్ధమవుతుంది. రొటీన్ ప్రేమ కథలకు భిన్నంగా మలచిన ఈ గ్రామీణ డ్రామా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చే అవకాశం ఉంది.






## కార్తీ కొత్త సినిమా మార్షల్

తమిళ హీరో కార్తీ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజిగా ఉన్నాడు. విభిన్న కథలతో సినిమాలు చేస్తూ తనకంటూ సెపరేట్ గుర్తింపు తెచ్చుకున్నాడు. అటు తమిళ్ తో పాటు ఇటు తెలుగులోను కార్తీ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. కార్తీ నటించిన యుగానికి ఒక్కడు, ఖైదీ, ఊపిరి, ఆవారా, ఖాకి, సర్దార్ వంటి సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచాయి. కార్తీ సినిమా అంటే మినిమం గ్యారెంటీ- అనే అభిప్రాయం సినిమా ప్రేక్షకుల్లో ఉంది. ప్రస్తుతం సర్దార్ కు సీక్వేల్ సర్దార్ 2 తో పాటు- మరో సూపర్ హిట్ ఖైదీ కి సీక్వెల్ ఖైది 2లో నటిస్తున్నాడు కార్తీ. ఇక ఇప్పుడు మరో సినిమా చేస్తున్నాడు. కార్తీ కెరీర్ లో 29వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు 'మార్షల్' అనే టైటిల్ ను ఫిక్స్ చేస్తూ అఫీషియల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు మేకర్స్. నేడు చెన్నైలో పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ సినిమాకు కోలీవుడ్ సూపర్ హిట్ సినిమా తనక్కారన్ డైరెక్ట్ చేసిన యంగ్ దర్శకుడు 'తమిళ' దర్శకత్వం వహిస్తున్నాడు. యంగ్ సెన్సషన్ సాయి ఆభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా భారీ బడ్జెట్‌తో నిర్మించాలని ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా కథ రామేశ్వరం నేపథ్యంలో సాగుతుండడం మెజారిటి పోర్షన్ సముద్రం లోకేషన్స్ షూట్ చేయాల్సి ఉందట. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న మార్షల్ సినిమాను డ్రీమ్ వారియర్ పిచర్స్ బ్యానర్ పై ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.

## బాహుబలికి పదేళ్లు

### రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్‌తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్‌లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్‌గా ఓ వింటేజ్ లుక్‌లో – ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్‌లో కనిపించిన ప్రభాస్ యూత్‌ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్‌కెఎస్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి. 'ఇది కేవలం ఓ బర్త్‌డే మూమెంట్ మాత్రమే కాదు, రాబోయే విజయం కోసం మొదటి సూచన కూడా..! ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ సన్నివేశాలు మెస్మరైజ్ చేస్తాయనడం గ్యారంటీ-' అంటూ తెలిపాడు. బాహుబలి పదేళ్లు పూర్తి చేసుకున్న స్పెషల్ రోజున ఇలా ప్రభాస్ నుంచి వచ్చిన తాజా లుక్ అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
11 జూలై 2025


# ఘనంగా జాతీయ మత్స్య రైతుల దినోత్సవం

**నేటి సాక్షి, నారాయణపేట, జులై 10 :** నారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ మత్య దినోత్సవం పురస్కరించుకొని మత్స్య కారులు కేక్ కటింగ్ జరుపుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కాంత్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం జీవో నంబర్ 69 ద్వారా రాబోయే కాలంలో మన జిల్లాకు రిజర్వార్లు ఏర్పాటు కావడం ద్వారా మత్స్య సంపద పెరగడం.మన జిల్లా వాసి మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారు మత్స్య శాఖ మంత్రి కావడం, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి గార్ల సహకారంతో నారాయణపేట జిల్లా అభివృద్ధికి శుభసూచికంగా భావించవచ్చు అని అన్నారు.త్వరలో చేప పిల్లల పంపిణీ టెండర్ల నోటిఫికేషన్ వస్తుందని ఈ సందర్భంగా అధ్యక్షులు కాంత్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్



నాగరాజు , జిల్లా మత్స్య శాఖ అధికారి ఎస్ ఏ రెహమాన్ జిల్లా మత్స్య శాఖ ఉపాధ్యక్షులు నీరటి నరసింహ నాయుడు జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్లు శ్రీనివాస్ ,ఆనంద్ ,హనుమంతు గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగిరి హనుమంతు జిల్లా ఆర్టీఏ నెంబర్ పోశల్ రాజేష్ ,కాకర్ల భీమయ్య, పట్టణ మత్స్య శాఖ అధ్యక్షులు వెంకటప్ప , రాము , మారుతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వాసవి మాత పల్లకి సేవ

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 10 :** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి శుక్రవారం అమ్మవారి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర పూజా కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా అర్చకుడు హరి శంకర శర్మ ఆధ్వర్యంలో దేవాలయంలో 1 వ బృందం బిల్లకంటి స్వప్న బృందం ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు అమ్మవారికి అభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే రాత్రి 7 గంటలకు అమ్మవారి శ్రీ చక్రాలకు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తారు. 7:30 గంటలకు లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. రాత్రి 8:30 గంటలకు అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహిస్తారు. రాత్రి 9:00 గంటలకు తదుపరి అమ్మవారికి మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహించి తదుపరి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం బిల్ల కంటి స్వప్న బృందం ఆధ్వర్యంలో అల్పాహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కావున ఆర్యవైశ్యులందరూ ఈ పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని వాసవి మాత అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు కల్వ కన్నయ్య శెట్టి,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా విశ్వహిందూ పరిషత్ (మాజీ )అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య కోరారు.



# మంగలి ఒంపు పైపుల పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 10 :** నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికమ్మ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మరికల్ మండల కేంద్రంలోని మంగలి ఒంపు దగ్గర పైపులు వేసి పనిని పూర్తిచేసి గురువారం పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఒంపు పనులు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రైతుల కార్యకర్తల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి , మరికల్ టౌన్ అధ్యక్షులు హరీష్, మండల అధ్యక్షులు బేలగుంది వీరన్న, మార్కెట్ డైరెక్టర్ వినతమ్మ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య, మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, రామన్ గౌడు సురేందర్ గౌడ్, కురుమయ్య, మరికల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు యువజన కాంగ్రెస్ యూత్... సీనియర్ నాయకులు పెంట మీద రఘు, టైసన్



రాఘవేంద్ర, చెన్నయ్య, రామ కృష్ణ, రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఏహెచ్ టీయు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మానవ అక్రమ రవాణా ఒక హీనమైన నేరమని, మనుషులను అమ్మడం లేదా కొనడం లాంటి అనైతిక చర్యలకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా విభాగం ఆధ్వర్యంలో సీపీ, మరియు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రవి ఆదేశానుసారం హన్మకొండ కుమారపల్లి లోని ప్రభుత్వ మార్కజి ఉన్నత పాఠశాల లో మానవ అక్రమ రవాణా మరియు బాలల సంక్షేమం పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రామారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ 10 నుండి 18 సంవత్సరాల మధ్య వయసు చాలా కీలకమని ఇలాంటి దశలోనే ప్రలోభాలకు గురై ఇతరుల చేతుల్లో మోసపోయే అవకాశం ఉంది గనుక అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని తెలియ




జేశారు. బాలలు ఏ విషయమైనా తల్లిదండ్రుల తో పంచుకునే స్నేహ పూర్వక వాతావరణం ఏర్పరచాలని, అపరిచితులతో చనువుగా ఉండకూడదని, మొబైల్ ఫోన్ వాడకం తగ్గించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడానికి జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని చెప్పినారు. ముఖ్యంగా పిల్లలను భిక్షాటన చేయించడం, మాదక ద్రవ్యాల సరాఫరాకు వాడుకోవడం, బాల కార్మికులుగా మార్చడం, యుక్త వయసులోకి వచ్చిన వారిని అనైతిక చర్యల్లోకి దింపడం, బాల్య వివాహాలు వంటివి మీ దృష్టికి వస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు మరియు 1098,100,1930 టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ అవగహన కార్యక్రమం లో సుమారు 350 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ భాగ్యలక్ష్మి, మరియు పీసీ రామారావు, మార్కజి పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జీవన జ్యోతిర్లింగ క్షేత్రానికి సంపూర్ణ సహకారం

**నేటి సాక్షి జిన్నారం :** జిన్నారం మండల కేంద్రలం లో నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగం శివాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెర శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, తెలిపారు. గురువారం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించేలా దేవాలయాలు నిర్మించడం సంతోష కరమన్నారు. జీవన జ్యోతి ర్లింగం క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. దేవాలయం నిర్మాణ అంశంలో ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులచే ఇప్పటివరకు 200 పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ దేవాలయాలు నిర్మించబోతున్నామని



తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 10 :** గురు పౌర్ణమి సందర్భంగా శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు ధన్వాడ శ్రీ శ్రీ శ్రీ వృద్ధ మల్లికార్జున స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. స్వామివారికి రుద్ర అభిషేకం బిల్వార్చన ఈ కార్యక్రమంలో అర్చకులు పటేల్ నరసింహులు తదితరులు భక్తులు పాల్గొనడం జరిగింది.

# గురుస్వామికి గురు పౌర్ణమి శుభాకాంక్షలు



**నేటి సాక్షి, దేవరకద్ర జూలై 10 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో కర్ణం రాజు గురుస్వామికి గురువారం స్థానిక గురుస్వాములు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు బాలరాజు, యాదయ్య, అంజి, బాల్ రాజ్, రాంరెడ్డి, నారాయణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ప్రత్యేక పూజలు

## శ్రీ శ్రీ శ్రీ మాణిక్యేశ్వరి మాత దేవాలయంలో



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 10 :** శ్రీ శ్రీ శ్రీ మహయోగిని మానికేశ్వరి మాతా 92వ పుట్టినరోజు సందర్భంగా జగత్ గిరి గుట్టలో అమ్మవారిని దర్శించుకునీ, ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసుల మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి గారు, డిప్యూటీ స్పీకర్ రాంచందర్ నాయక్ గారు, బాలకృష్ణ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు. ఈ సందర్భంగా మాతా మానికేశ్వరీ పాటల సీడీ ను విడుదల చేశారు.

# శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు వార్షిక మహాభారత ఉత్సవాలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రపురం మండలంలోని చుట్టుగుంట రామాపురంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజు వార్షిక మహా భారత ఉత్సవాలను గురువారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వేద పండితులు మంత్రోత్సవాల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాకులు మాట్లాడుతూ మహాభారత ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఈనెల 10వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 28వ తేదీన జరిగే పుష్ప యాగంతో మహాభారత ఉత్సవాలు పూర్తవుతాయన్నారు. ధ్వజారోహణ కార్యక్రమానికి ఉభయ దాతలుగా ఎగువ రామాపురానికి చెందిన ఆడి రామకృష్ణారెడ్డి కుమారులు ఆడి రంజిత్ కుమార్ రెడ్డి, ఆడి విజయ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ మహాభారత ఉత్సవాల్లో భాగవతారిణి అనసూయ వారిచే ప్రతి రోజూ మధ్యాహ్నం రెండు గంటలకు హరికథ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి ప్రతిరోజు పౌరాణిక నాటకాలు తోపాటు వివిధ రకాల కళా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించండి

## నర్సంపేట డిపో మేనేజర్ కు వినతి పత్రం



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి జూలై 10:** బస్సు సౌకర్యం కల్పించండి మేడం అంటూ నర్సంపేట డిపో మేనేజర్ కు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా కన్వీనర్ శ్రావణ్ కుమార్ వినతి పత్రం అందించారు. వరంగల్ జిల్లా కన్వీనర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నర్సంపేట డిపో పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలోనికి బస్సు సౌకర్యం కల్పించాలని మూడు చెక్కలపల్లి, ఎర్ర చెరువు తండా, వేదనగరం, బులియ తండా, ఇలాంటి గ్రామాల నుండి నర్సంపేట కు వచ్చే విద్యార్థులకు ఉపయోగపడే బస్సు సౌకర్యం కొన్ని మండలాలకు కొన్ని గ్రామాలకు లేకపోవడం ఎంతో బాధాకరం పేద మధ్య తరగతి చదువుకునేటువంటి గ్రామాల విద్యార్థులు రోజు కళాశాలకు ఆటో, బైక్ లపై వచ్చి చదవాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో వచ్చే వారి కోసం బస్సు సౌకర్యం కల్పించవలసిందిగా డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సిద్దు సంతోష్ గౌతమ్ చరణ్ పాల్గొన్నారు.

# కల్వట్టు పనులు పూర్తి చేయాలి

## నారాయణపేట సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 10 :** నారాయణపేట జిల్లాలోని మండల కేంద్రంలోని ఏడవ వార్డులో ఏర్పడిన కలువటు సమస్యను సకాలంలో పరిష్కరించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తాలో ఏడవ వాడుకు చెందిన ప్రజల ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ తెలిపారు. జూన్ నెలలో ధన్వాడ మండల కేంద్రంలోని కంసాన్పల్లి గున్ముకుల గ్రామాలకు వెళ్లే రహదారిలో కల్వటు సమస్య ఏర్పడిన రహదారులకు రాకపోకలు నిలిచిపోయాయని ఆయన వివరించారు. ఇట్టి విషయంపై ధన్వాడ గ్రామపంచాయతీ అధికారులకు, మండల పరిషత్ అధికారులకు సంబంధిత శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. కల్వట్టు మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి చేయకపోతే కాలిని ప్రజల ఆధ్వర్యంలో సిపిఐ ఆధ్వర్యంలో దసరా వారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# శ్రీ ధర్మ వ్యాదుడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** అలంకార్ జంక్షన్ 11వ డివిజన్ లో ఆరె కటిక గురువు శ్రీ శ్రీ శ్రీ ధర్మ వ్యాదుడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ఐక్య మత్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఆరెకటికలు ఐకమత్యంగా ఉండి వారి సంఘం బలోపేతానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఆరెకటికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ఆరె సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి - సురేందర్, మాజీ కార్పొరేటర్ మిరియాల్కర్ దేవేందర్, విష్ణువర్ధన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరెకటిక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుజరాత్, హర్యానా తరహాలో సామాజిక న్యాయం పాటిస్తాం

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,పిఎసి సభ్యుడు కుసుమ్ కుమార్




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 10 :** గుజరాత్, హర్యానా తరహా మోడల్ సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ, యువతకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, పిఎసి సభ్యుడు కుసుమ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయానికి గురువారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పిఏసి సభ్యుడు జె. కుసుమ్ కుమార్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా పార్టీ తరపున డిసిసి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న కుసుమ్ కుమార్ మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణం సంబంధించి నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా కుసుమ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మొదటినుండి వెన్నుదన్నుగా ఉన్న వారికి పార్టీ పదవుల్లో కీలక ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణు గౌడ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఒబెదుల్లా కొత్వాల్, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట ఆర్ఓబి పనులను త్వరగా పూర్తి చేయాలి

## నిర్మాణ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్న హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కాజీపేట ఆర్ఓబి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు గురువారం కాజిపేట ఫాతిమా నగర్ సమీపంలో కొనసాగుతున్న ఆర్ఓబి నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు పూర్తయిన ఆర్ఓబి నిర్మాణ పనులను, ఇంకా పూర్తి చేయాల్సిన పనులను గురించి ఆర్ అండ్ బి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 72 మీటర్ల బోస్ట్రింగ్ గడ్డర్స్ ఒక వైపు పూర్తయిందని, మరొక వైపు పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ సురేష్ బాబు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆర్ఓబి పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

## పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన జిల్లా పార్టీ ఇన్చార్జి కుసుమకుమార్, ఎమ్మెల్యే జిఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 10 :** దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట్ మండలం అచ్చయ్య పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బోయిని చంద్రశేఖర్, మూసాపేట్ మండలం పలు గ్రామాలకు చెందిన వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కుసుమ కుమార్, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) స్వాగతం పలికారు. గ్రామానికి వచ్చిన జిల్లా పార్టీ ఇంచార్జ్, దేవరకద్ర ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మరియు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న చిల్లర రాజకీయాలు నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరామని కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు తెలిపినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమం

## టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమం



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్) జూలై 10 :** కామన్ స్కూల్ విధానాన్ని అమలుపరచాలి. ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి.తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం రోజు నర్సింహులపేట మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఉపాధ్యాయుల సమస్యలను సేకరిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కులానికో గురుకులం పెట్టి సమాజంలో విద్యార్థుల మధ్య కులాల అంతరాన్ని పెంచింది ప్రజా ప్రభుత్వాన్ని చెప్పుకునే ప్రస్తుత ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలని అవలంబిస్తూ" కొత్త సీసాలో పాత సారాయి "అన్న చందంగా నియోజకవర్గానికి రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ఈ మధ్యనే ముఖ్యమంత్రి జరిపిన విద్యా సమీక్షలో చెప్పారని ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని పేరు మాత్రమే మార్చి అందులో కులాలవారీగా విద్యార్థులను విభజించి బోధన కొనసాగించాలని భావిస్తుందని ఉందని అలా కాకుండా ఒకే తరగతిలో అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు బోధించే కామన్ స్కూల్ విధానం కావాలని టి పి టి ఎఫ్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ నర్సింహులపేట మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉన్నత ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వై క్రాంతి కుమార్ మాట్లాడుతూ పి ఆర్ సి గడువు ముగిసి జులై 1 2025 నాటికి రెండు సంవత్సరాల అయిందని తక్షణమే పిఆర్సి కమిటీ నుండి నివేదిక తెప్పించుకొని 51% ఫిట్మెంట్ ప్రకటించాలని అన్నారు అదేవిధంగా అన్ని రకాల పెండింగ్ బిల్లులు మెడికల్ బిల్లులు చెల్లించడానికి ప్రతినెల 700 కోట్ల విడుదల చేస్తామని చెప్పిన ప్రజా ప్రభుత్వం ఇప్పటికి 180 కోట్లు మాత్రమే విడుదల చేసి ఇచ్చిన మాట తప్పిందని తక్షణమే మిగతా 520 కోట్లు విడుదల చేసి అన్ని రకాల పెండింగ్ పిల్లలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ వేణుగోపాల్ , బొమ్మ శ్రీనివాస్, ఎల్ .వెంకన్న, ఏ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
11 జూలై 2025



# శ్రీ దత్త మందిరంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 10 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలకేంద్రం లోని శ్రీ దత్తా మందిరాన్ని గురువారం గురుపూర్ణిమ సందర్భంగా కుటుంబ సమేతంగా జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. పురాతన ఆగమ శాస్త్రానుసారం వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా, భక్తులు భక్తి పారవశ్యంతో తన్మయం చెందారు. పూజారి నుండి ఆశీర్వాదం తీసుకుని, ఆలయ ప్రాంగణంలోని ప్రశాంత వాతావరణంలో భక్తులు ధ్యానం చేసుకుంటూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ గురువుల ప్రాముఖ్యతను, వారి మార్గదర్శకత్వం మన జీవితాలకు ఎంతో అవసరమని వివరించారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని, తరతరాలుగా వస్తున్న ఆచార వ్యవహారాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. యువతరానికి మన సంప్రదాయాల గురించి అవగాహన కల్పించాలని, వారిని ఆ దిశగా ప్రోత్సహించాలని కోరారు. మన పురాతన సంస్కృతిని సంరక్షించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ను శాలువాతో సత్కరించినట్లు ఎర్ర శేఖర్ యువసేన నాయకుడు వేణుగోపాల్ తెలిపారు.



# పంచాయతీరాజ్ చట్టం 2018ని మార్చాలి

## పేటలో ఎమ్మెల్యేకు విన్నతి

**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 10 :** నారాయణపేట ఎమ్మెల్యే మరియు తెలంగాణ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గారికి విషయం. బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించిన లాభం జరగాలంటే, తెలంగాణలోని పంచాయతీ రాజ్ చట్టం 2018 ని మార్చాలి, ఎన్నికల్లో ఆంక్షలు లేకుండా పోటీకి చేయుటకు అవకాశం కల్పించాలి బీసీ ఐక్యవేదిక. తెలంగాణ తరపున తమరికి తెలియజేయునది గత ప్రభుత్వాన్ని తెలంగాణలోని ప్రజల ను ఆకాంక్షలను ఆశయాలను పంచాయతీ రాజ్ చట్టం 2018 తీసుకోవచ్చు సర్పంచులకు ఎంపీటీసీలను ఎంపీపీ లను మొదలైన స్థానిక సంస్థల అధికారుల కు మరియు ప్రభుత్వ ఆయా శాఖలో ఉన్న అధికారులకు సొంత నిర్ణయం తీసుకునే అధికారాలు లేకుండా చేసింది సర్వాధికారాలు ఒక జిల్లా కలెక్టర్ గారికి మాత్రమే కల్పించి ప్రతి వ్యవస్థను నాశనం చేసింది కావున మీ ప్రభుత్వమైనా ప్రజలకు న్యాయం చేయాలంటే మీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడానికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో కల్పించి సొంత నిర్ణయం తీసుకుని అధికారం కల్పించాలంటే పంచాయతీ రాజ్ చట్టం 2018ని మార్చాల రిజర్వేషన్స్ లో మహిళా రిజర్వేషన్స్ కోటలో బీసీ మహిళల వాటా తెల్పాలి.ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆంక్షలు లేకుండా పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలి.తెలంగాణలో పంచాయతీరాజ్ చట్టం 2018 సవరించి దాని స్థానంలో పాత చట్టాన్ని అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాల్సిందిగా బీసీ ఐక్యవేదిక తరపున కోరుతున్నామ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజు ప్రజాపతి ఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అటవీ సంపదకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు

**నేటి సాక్షి,వేమనపల్లి :** ప్రాణహిత వన్యప్రాణి అభయారణ్యం పరిధిలో అటవీ సంపదకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోటపల్లి డిప్యూటీ రేంజర్ పాష అన్నారు.ఎఫ్ డి ఓ సర్వేశ్వర్,కోటపల్లి అటవీ క్షేత్ర అధికారి సదానందం ఆదేశాల మేరకు బుధవారం రోజున ముల్కలపేట గ్రామంలో పట్టుపురుగుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రాణహిత వన్యప్రాణి అభయారణ్యం పరిధిలో పట్టుపురుగుల పెంపకం నిషేధం అని ఎవ్వరు కూడా పట్టుపురుగుల పెంపకం చేస్తే అటవీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.పట్టు పురుగు అధికారులు తమకు వచ్చిన పట్టు పురుగుల పిల్లలను అమాయకమైన పట్టుపురుగు పెంపకం దారులకు కట్టబెట్టడంతో మీరు అడవికి వెళ్తే మీరే మోసపోతారని ఎట్టి పరిస్థితుల్లో అడవిలోకి వెళ్లకూడదని అడవి మన జాతీయ సంపద కావున దీనిని తరాలకు అందించడం అటవీ శాఖతో పాటు ప్రజల యొక్క బాధ్యత అని గుర్తుచేశారు.వీరితో బీట్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.




# క్యుఎయల్ఆర్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ విజయవంతం

## క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ లాజికల్ రీజనింగ్ (క్యుఎయల్ఆర్)" పై 3 రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్ విజయవంతం

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కిట్స్ వరంగల్ క్యాంపస్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, హ్యుమానిటీస్ విభాగం మ్యాథమెటిక్స్ ఫ్యాకల్టీ సభ్యుల కోసం "క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ లాజికల్ రీజనింగ్ (క్యుఎయల్ఆర్)" పై మూడు రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీస్ సహకారం తో జూలై 7 నుండి 9, 2025 వరకు విజయవంతంగా నిర్వహించబడింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో క్యుఎయల్ఆర్ యొక్క ప్రాముఖ్యత మరియు అనువర్తనాలను హైలైట్ చేశారు. పరిమాణాత్మక ఆప్టిట్యూడ్ మరియు లాజికల్ రీజనింగ్ అనేవి జీవితంలో ని వివిధ అంశాలలో వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే ముఖ్యమైన నైపుణ్యాలు. ఈ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా, వ్యక్తులు తమ సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంచుకోవచ్చు విమర్శనాత్మకంగా ఆలోచించవచ్చు. అంతే కాకుండా విషయ పరిజ్ఞాన సమాచారంతో కూడిన విజయ వంత నిర్ణయాలు తీసుకోవచ్చు. వారి వ్యక్తిగత మరియు వృత్తి పరమైన జీవితాల్లో విజయం సాధించడానికి ఈ నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని మేము అధ్యాపకులను మరియు విద్యార్థు లను ప్రోత్సహిస్తున్నాము అని ప్రిన్సిపాల్ సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యంయల్ఏ కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ సంయుక్తంగా గణిత శాస్త్ర ఫ్యాకల్టీ సభ్యులనీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీస్ ట్రెయినర్స్ నీ అభినందించారు. ఈ ముగింపు కార్యక్రమంలో, విద్యా వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు, ఎం అండ్ హెచ్ విభాగాధిపతి డాక్టర్ కె. శివశంకర్, శిక్షణ ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ టి. చంద్రబాయి, ఎం అండ్ హెచ్ విభాగ అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. మంజులతా దేవి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పి ఆర్ ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, టి అండ్ పి కార్యాలయం నుండి బోధకులుగా డి. శరత్, జి. ధనుష్ మరియు పి. సింధూర, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# నివాళులు అర్పించిన టిఆర్ఎస్ నాయకులు



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 10 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నేతాజీ రెడ్డి గారి నాన్న మాధవరెడ్డి గారీ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జుట్ల శంకర్,అశోక్ గౌడ్,బండారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలు గమనిస్తున్నారు

## పాండురంగారెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి గురువారం విలేఖరులకు అందిజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పోరాటాన్ని ప్రజలు గమనించాలని బిఆర్ఎస్ అధికారంలో వుండగా కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం చాలని, ఏపికి 64 శాతం తీసుకోవచ్చు అంటూ బిఆర్ఎస్ అధినేత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణకు ద్రోహం చేసారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే, కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు మరింత ఎక్కువ వాటా వచ్చేది. తెలంగాణకు అదనంగా 220 టిఎంసిల నీటి వినియోగం పెరిగేది. కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం పేరుతో కూళేశ్వరం నిర్మాణం చేసి లక్ష కోట్ల ప్రజా దన్నాన్ని దుర్వినియోగం చేసి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని అన్నారు తప్పులన్నీ బిఆర్ఎస్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలను,తప్పుడు ప్రచారాలను ప్రజలు గ్రహించాలని కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తెలియజేశారు



# దేవాలయం నిర్మాణానికి విరాళం



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 10 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ కట్ట మైసమ్మ అమ్మవారి నూతన పున ప్రతిష్ట దేవాలయ నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి గారు 21116 /- రూపాయలు, మణికంఠ కిరాణం పూజ స్టోర్ అశోక్ గారు 1511 /- రూపాయలు గురువారం అందజేశారు.

# గ్లోబల్ స్కూల్ లో గురు పౌర్ణమి వేడుకలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని గ్లోబల్ హెయిట్స్ ఇ టెక్నో పాఠశాలలో గురు పౌర్ణమినీ పురస్కరించుకొని వ్యాస మహర్షి జయంతి సందర్భంగా పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ గట్ల లక్ష్మి మాట్లాడుతూ వ్యాస మహర్షి గురించి, మరియు గురువుల పట్ల విద్యార్థులు ఏ విధంగా నడుచుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గట్ల ప్రకాష్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## నేటి సాక్షి వార్తకు స్పందన

**కదిలి వచ్చిన అధికారులు సమస్యను - పరిష్కారం చేసిన ఏ ఈ చక్రపాణి**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు. మరియు స్కూల్ గోడకి ట్రాన్స్ఫారం అనుకోని ఉండడంతో.. చిన్న పార్టీ గాలికి మంటలు ఎగిసిపడుతున్నాయి. దయచేసి మమ్మల్ని కాపాడండి అంటూ విద్యార్థులు చెప్పడంతో గ్రామంలో ఉన్న కరెంట్ తీగలకు చెట్ల కొమ్మలు అన్ని తీసివేయడం జరిగింది అలాగే ఆ యొక్క స్కూల్ దగ్గర ఉన్నటువంటి ట్రాన్స్ఫారం ని తొందరగా.. తరలించాలని కోరగా వెంటనే స్పందించిన అధికారులు.. వీలైనంత తొందరలోనే.. అక్కడినుండి ట్రాన్స్ఫారం తీసి పక్కకు ఏర్పాటుచేసిన దానిపై పెట్టిస్తానని ఏఈ చక్రపాణి మహేశ్వరం తెలియజేయడం జరిగింది

## గ్రీన్ ఇండియా శ్రీ చైతన్య స్కూల్‌లో గురు పూర్ణిమ



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య స్కూల్ లో గ్రీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నిరంతరం స్వధర్మాన్ని ధర్మసూక్ష్మాన్ని బోదిస్తు విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే గురువుల ప్రాశస్తం గురించి మరియు వ్యాస మహర్షి గురించి తెలియపరుస్తు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయరత్నం మరియు డీన్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి,వన సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తు భావి తరాల భవిష్యత్తుకు చెట్లే ఆధారం అని వాటిని రక్షించడం మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు.

## తురక కాషా సంక్షేమ సంఘం నూతన కమిటీ




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జుబేర్ మరియు రాష్ట్ర గౌరవ సలహాదారులు చోటే హుస్సేన్ మియా ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నుతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా అధ్యక్షులు ఖాజావలి ఉపాధ్యక్షులు రుఖ్మతుల్లా ప్రధాన కార్యదర్శి సమీ ఉల్ల సహాయ కార్యదర్శి రహమతుల్లా జిల్లా ఇన్చార్జ్ షరీఫ్ గౌరవ అధ్యక్షులు ఎండి షబ్బీర్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులు వలి మాట్లాడుతూ తూర్కాశ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని విద్యాపరంగా ఆర్థికపరంగా వెనుకబడి ఉన్నారని తూ కాశకులాన్ని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించాలని ఆయన కోరారు

## సభ స్థలా పరిశీలన

**బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంత్ నాయుడు నాయకుడు**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా... మల్దకల్ మండలం లో బాస్ హనుమంతు నాయుడు మాట్లాడుతూ శుక్రవారం 11వ తారీకు జరగబోయే సభకు భారీ ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి సభలు సక్సెస్ చేయాలని మనకు గద్వాల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది కెసిఆర్ తోనే సాధ్యం కెసిఆర్ నాయకత్వం మళ్లీ రావాలి అంటే గద్వాల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలి పట్టణాలలో గ్రామాలలో కెసిఆర్ గులాబీ జెండా ఎగరేసి కెసిఆర్ కి గిఫ్టుగా ఇద్దాం ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలం అధ్యక్షుడు డి శేఖర్ నాయుడు కార్యకర్తలు. వీరేష్ గౌడ్. తిరుమలేష్. చిన్న యాదవ్. మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

# తడి చెత్త,పొడి చెత్త, మరియు ప్లాస్టిక్ పై అవగాహన

**ఒక మార్పు అభివృద్ధికి మలుపు**



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో కళాబృందాలచే తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి మరియు ప్లాస్టిక్ పైన పాట రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కళా బృందాల ద్వారా తడి చెత్త, పొడి చెత్త, హానికారమైన చెత్త గురించి మరియు ప్లాస్టిక్ గురించి అవగాహన చేయడం జరిగింది. ప్రజల ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందించాలని కోరారు. రోడ్లమీద కానీ,మురికి కాలువలో గాని, ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో, దోమలు, ఈగలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్య కి గురవుతారని,కావున చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యరాదు. పారేసినచో జరిమానా విధించబడును,ఇంటి చుట్టుపక్కల ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి,అలాగే కోరుట్ల పట్టణంలో ఉన్న వాణిజ్య సంస్థలందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు లేనియెడల జరిమానా విధించడంతోపాటు షాప్ సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్పి లు, మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా సమీకృత మార్కెట్

**బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ వారు సమీకృత మార్కెట్ భవనమును "3 కోట్ల రూపాయలతో నిర్మించి", ప్రస్తుతం నిరుపయోగంగా ఉంచారని భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో అయిజ మున్సిపాలిటీ, అంబేద్కర్ చౌక్ దగ్గర ఉన్న "సమీకృత మార్కెట్" భవనము ను నాయకులు మరియు ప్రజలతో కలిసి సందర్శించారు. గత రెండు సంవత్సరాల క్రితం ఈ భవనాన్ని కూరగాయలు, పూలు, పండ్లు మరియు మాంసపు విక్రయదారులకు, వినియోగదారుల కోసం నిర్మించారు. కానీ ప్రస్తుతం "మున్సిపాలిటీ మరియు ప్రభుత్వం నిర్లక్ష్యంతో", ఈ మార్కెట్లో ఎలాంటి క్రయ విక్రయాలు లేకపోవడం తో, ఇది పూర్తిగా "అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా" మారిందన్నారు. సమీకృత మార్కెట్ ను ఉపయోగంలో కి తీసుకురండని, "పలుమార్లు మున్సిపల్ అధికారులను, అడిషనల్ కలెక్టర్ మరియు కలెక్టర్" కి మొరపెట్టుకోవడం జరిగింది. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, వ్యాపారులకు అవకాశం కల్పించి, స్థానిక ప్రజలందరికీ అందుబాటులో ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు. అధికారులు మరియు ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉన్నట్లయితే, పూర్తిస్థాయిలో హద్దు, అదుపు లేకుండా, అసాంఘిక కార్యక్రమాలు చెలరేగిపోతాయి. సమీకృత మార్కెట్లో వీధి దీపాలు, సి.సి రోడ్లు, సీ.సీ కెమెరాలు, మంచినీరు మరియు ఇతర మౌలిక సదు-పాయాలు ఉండేలా చూడాలన్నారు. సమీకృత మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురాలేని పక్షంలో, సంబంధిత అధికారులు మున్సిపాలిటీ కమిషనర్ మరియు కలెక్టర్ తక్షణమే మీ విధుల్లో నుంచి తప్పుకోవాల్సిందిగా, భారతీ-య జనతా పార్టీ మరియు ప్రజల తరఫున మీకు డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్సేన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగరాజు, అయిజ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు కే.రాజశేఖర్, టి. నరసింహులు, మాధవాచారి, వీరేష్, వినోద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనుచరుడి కబ్జాల పర్వం

- గ్రామపంచాయతీ స్థలాన్ని ఆక్రమించిన రామకృష్ణ (ఆర్కె) రెడ్డి.
- అదే స్థలంలోనే దౌర్జన్యంగా కాంప్లెక్స్ నిర్మాణం..
- ఎన్ హెచ్ పి ఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు.



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల: జిల్లాలో ఎమ్మెల్యే అండదండలతో గట్టు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ స్థలాన్ని ఎమ్మెల్యే అనుచరుడు (ఆర్కె రెడ్డి) రామకృష్ణ రెడ్డి ఆక్రమించుకొని కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు ఆరోపించారు. అక్రమంగా అన్యాయంగా గ్రామపంచాయతీ స్థలాన్ని ఎమ్మెల్యే అనుచరుడు కాంప్లెక్స్ నిర్మాణం అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని అన్నారు. గ్రామపంచాయతీ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకుని కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్న ఎమ్మెల్యే అనిచరుడు రామకృష్ణారెడ్డి పై త్వరలోనే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.

# గుడుంబా రహిత మండలంగా మారుద్దాం



**గ్రామాల్లో గుడుంబాను నిర్మూలిద్దాం**

**నేటి సాక్షి,వేమనపల్లి :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముల్కలపేట గ్రామంలో ఎస్సై శ్యామ్ పటేల్ గురువారం కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి,ప్రతి ఇంటిని అణువణువు తనిఖీ చేసారు. ఈ తనిఖీలలో గుడుంబా తయారు చేస్తున్న బట్టిని ధ్వంసం చేసి దాదాపు 100 లీ.పానకం పారబోశారు. నాలుగు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేశారు. 30ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని నెంబర్ ప్లేట్ లేని ఒక బైక్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. .ప్రజలంతా గుడుంబా, గుట్కా, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. దీనివల్ల ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోవడమే కాక మీ యొక్క,మీ పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని తెలియజేశారు. గుడుంబా రహిత మండలంగా తీర్చి దిద్దడంలో ప్రజలందరి భాగస్వామ్యం కచ్చితంగా ఉండాలన్నారు. దీనిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనది అన్నారు. దీనికి గ్రామ పెద్ద మనుషులు భాగస్వాములు కావాలని,రాజకీయ నాయకులు ముందుండాలని సూచిస్తూ అక్కడ గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించినారు. ఇక మీద గుడుంబా తయారీ, అమ్మకం దారులు తమ పద్ధతి మార్చు కోకపోతే పీడీ యాక్ట్ నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. యువత గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారు చేసినట్లైతే వారి పేర్లను రహస్యంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని,అట్టివారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
11 జూలై 2025


# బొడ్రాయికి బోనాలు సమర్పించుకున్న భక్తులు

- ప్రతి ఇంటి నుండి బోనాలు సమర్పణ
- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగాగత సంవత్సరం పౌర్ణమి రోజున బొడ్రాయి శంకుస్థాపన కార్యక్రమం జరుపుకోవడం జరిగింది ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా బొడ్రాయి అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది తదుపరి బొడ్రాయికి ప్రతి ఇంటి నుండి బోనం తీసుకోవచ్చు నైవేద్యం ఎక్కించారు మన గ్రామ దేవత బొడ్రాయి గ్రామం లో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ బసవ శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీటీసీ పెంటల కుమారి రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, మాజీ సాగునీటి చైర్మన్ సిహెచ్ . యాదయ్య, ఆవుల నర్సింహా, ఆవుల అశోక్, మాధురి చంద్రయ్య, మరియు, భక్తులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# చేనేత కార్మికులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

## సిపిఐఎంఎల్ మాస్ లైన్ పట్టణ కార్యదర్శి కెంచె నారాయణ,



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 10 :** టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటీ నర్సిములు మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో చేనేత సహకార సంఘం 1951సం"రంలో ఏర్పడింది అందులో దాదాపు 4265 కార్మికులు పనిచేస్తున్నారు గాంధీనగర్ కాలనీకి చెందిన చేనేత కార్మికులకు సంఘం తరపున వంద మందికి ఇండ్లు నిర్మించి ఇచ్చినారు, చేనేత పనిముట్లు ఇచ్చి కాలనీ నిర్మించారు ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు వెంటనే ఇండ్ల పట్టాలను వెంటనే ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చేనేత మీనా ఆధారపడి జీవిస్తున్న కార్మికులను పేర్లను సొసైటీ నుండి తొలగించడం అన్యాయ మన్నారు. ఇప్పుడున్న సహకార సంఘం లో 72 సభ్యులు మాత్రమే ఉన్నారు నారాయణపేట పట్టణం లో వందలాది మంది కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని మొగ్గలు నేస్తున్న కార్మికులకు జౌళి శాఖ అధికారి ఏ.డి వెంటనే సహకార సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో చేనేత కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహి స్తామని అన్నారు గాంధీనగర్ కు చెందిన చేనేత కార్మికులకు వెంటనే ఇండ్ల పట్టాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సచిన్, నవీన్, నిఖిల్, నరేష్, అభి, జై, రాకేష్, శ్రీధర్, గణేష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు

# గురువు శిష్యుని జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి

## శ్రీరాములు అందెల



**నేటి సాక్షి ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురు పూర్ణిమ సందర్భంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ప్రసిద్ధ గురు వర్యులు శ్రీ శ్రీ శ్రీ కోమందూరి శేషాచార్యులు కి శ్రీరాములు పాదపూజ చేసి ఘనంగా సత్కరించి గురువర్యుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గురు సేవలు, ఆధ్యాత్మిక మార్గదర్శనం మన ప్రాంత ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సంస్కృతి పరంగా గురుపూర్ణిమకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు తమ గురువులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి మ-ఙేష్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, చెవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, నీలా రవి నాయక్, ఇంద్రవత్ రవి నాయక్, అమర్నాథ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, ధ్యాసాన్ని తిరుపతి రెడ్డి, తుమ్మల రమేష్, విక్కీ సాగర్, అంజిరెడ్డి, మురళి చారి, కృష్ణారెడ్డి, పాండురంగా రెడ్డి, శ్యామ్ సుందర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు హైందవి రెడ్డి, బీజేవైఎం నాయకులు రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ జెడి పవన్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల లో గురు పౌర్ణమి వేడుకలు



**నేటిసాక్షి, రాయికల్ :**రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని సాయి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ చిన్నమనేని నివేదిత కృష్ణారావు చేతుల మీదుగా సాయి బాబాకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి అనేకమంది భక్తులు తరలివచ్చి సాయి సన్నిధిలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిమవంత రావు, పంతులు శివశంకర్ శర్మ, భరత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, పుటకం రాజారెడ్డి, మాజీ సర్పంచ్ సామల లావణ్య వేణు, నీరటి శ్రీనివాస్, మరిపెల్లి నారాయణ గౌడ్, కొల్లూరు వేణు, నేరెళ్ల లక్ష్మయ్య, చంద్రకంటి రవీందర్, సుర కంటి నాగిరెడ్డి, కటిక రాజేశం, సామల మధు, రాయికల్ మహిళా సేవా సమితి సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య గురుకులాన్ని ఏర్పాటు చేయాలి

## జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండల పరిధిలో అధిక సంఖ్యలో గిరిజనులు నివసిస్తున్న దృష్ట్యా ఈ మండల పరిధిలో ఏకలవ్య పాఠశాలను ఏర్పాటు చేయాలని అల్ఇండియా బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అల్ ఇండియా బంజారా సేవ సంఘ రాయికల్ పట్టణ ఎన్నికలు శివాజీ ఫంక్షన్ హాల్ లో జరిగాయి. ఈ ఎన్నికల్లో భూక్యా రాకేష్ నాయక్ ను ఏకగ్రీవంగా పట్టణ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. జిల్లా ఆయన మాట్లాడుతూ రాయికల్ లో అధికంగా గిరిజన ప్రజలు ఉన్నందున గిరిజన పిల్లల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం రాయికల్ లో ఏకలవ్య పాఠశాలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ నాయక్, రాయికల్ మండల అధ్యక్షులు గూగ్లవత్ చిరంజీవి, నాయక్, ప్రధాన కార్యదర్శి భూక్యా శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

## బిఆర్ఎస్ నాయకుడు రవిచంద్ర పుట్టిన రోజు సందర్భంగా



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్) జూలై 10 :** డోర్నకల్ నియోజకవర్గం బిఆర్ ఎస్ నాయకుడు డిఎస్ రవిచంద్ర పుట్టిన రోజు సందర్భంగా నర్సింహులపేట బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,మాజీ వార్డు సభ్యుడు ఎండి మదార్ తదితరులు పాల్గొన్నారు.

# కే ఏ ఎన్ పి ఎస్ మహాసభను విజయవంతం చేయండి

## నారాయణపేట కేపిఎన్ పీఏస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 10 :** కేపిఎన్పిఎస్ తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలను విజయవంతం చేయాలంటూ గురువారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ చౌరస్తాలో కేఎన్పిఎస్ కన్వీనర్ లక్ష్మయ్య ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పేట జిల్లా కన్వీనర్ లక్ష్మయ్య మాట్లాడుతూ కుల అసమాన తల నిర్మూలన పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హాల్ తెలంగాణ చౌరస్తా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో 13న ఆదివారం నాడు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇట్టి మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో కే ఏ ఎన్ పి ఎస్ నాయకులు రామచంద్రయ్య, మధు,మల్లేష్,రఘు, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

## జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్



**నేటిసాక్షి, రాయికల్ :** గ్రామాల్లో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ పట్టణంలోని మేరు సంఘ భవనంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ , ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమీకృత వైద్య శిబిరంలో టీబి, హెచ్ఐవి, బీపీ ,మధుమేహ తదితర పరీక్షలను నిర్వహించారు. క్షయ నివారణకు లక్షణాలు గల ప్రతి ఒక్కరు తేమడ, ఎక్స్ రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఆరోగ్య ఉపకేంద్రాల వారిగా త్వర లో శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కస్తూరి సతీష్ కుమార్,హెచ్ఇఓ సాగర్ రావు, సూపర్వైజర్లు శ్రీనివాస్, ఉమారాణి ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# దోమల నివారణకు చర్యలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని బీసీ, ఏస్సీ, హాస్టల్లతో పాటు ఇటిక్యాల మోడల్ స్కూల్, ఒడ్డెలింగాపూర్, జగన్నాథ్పూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల లు, ఉప్పుమడుగు కేజీబీవీ పాఠశాల, అల్లీపూర్ మహాత్మ గాంధీ జ్యోతి రావు బాపూలె హాస్టల్ లలో దోమల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ( ఆల్ఫా సైఫర్ మెత్రిన్ )స్ప్రే చేయించి, పరిసరాల పరిశుభ్రత పట్ల అవగహన కల్పించరు. ఒడ్డెలింగాపూర్ ఎస్టీ మినీ గురుకులం పాఠశాలను జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ సందర్శించారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎం శ్రీలత, సబ్ యూనిట్ ఆఫీసర్ అవారి శ్రీధర్. హెచ్ఇఓ సాగర్ రావు, సూపర్ వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్స్ భూమయ్య, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు


# మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్

## మంజూరు చేసిన పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 10 :** నారాయణపేట జిల్లాలోని దన్వాడ మండల పరిధిలోని గున్ముక్ల గ్రామస్తులు మరియు కార్యకర్తల కోరిక మేరకు ఎంపీ నిధుల ద్వారా మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ ను స్థానిక ఎంపీ అరుణమ్మ మంజూరు చేశారు. ఈ సందర్భంగా మండల మరియు స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించి కాంట్రాక్టర్ తో పనులు ప్రారంభించారు. గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయినాధుడి సేవలో శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్



**నేటి సాక్షి న్యూస్ ప్రతినిధి/ శంకర్‌పల్లి రంగారెడ్డి జిల్లా :** గురుపౌర్ణమి సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సాయికాలనీలో వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సిఐకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆలయ కమిటీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సాయినాధుడి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలియజేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగిపోయింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరోత్తం రెడ్డి, మహిపాల్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలు



**నేటిసాక్షి, రాయికల్ :** జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం ను పురస్కరించుకొని మేడిపెల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, ఉపన్యాసకులు అనీష్ రాజు, విశ్వ ప్రసాద్ ,సాయి కృష్ణ ,రాంబాబు, రాజశేఖర్, నాగేశ్వరి,లు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు

# కనబడుటలేదు



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 10 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని ఎం నొన్ ని పల్లి గ్రామానికి చెందిన బోయ రాములు అనే వ్యక్తి గత పది రోజుల కిందట కోదాడలో గొర్రెలు మేస్తూ కనబడుటలేదని బాధితులు ఎన్. బీరప్ప ధన్వాడలో స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. గత పది రోజుల నుండి కోదాడ తదితర గ్రామాలను పరిశీలించడం జరిగిందని బోయ బీరప్ప వివరించారు. ఇట్టి విషయంపై ధన్వాడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

# పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి

## జి హెచ్ యం నాగేంద్రమ్మ కు ఘన సత్కారం




**నేటి సాక్షి, దేవరకద్ర జులై 10 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు పౌర్ణమిని పురస్కరించుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన దేవరకద్రలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జి హెచ్ యం కె.నాగేంద్రమ్మ ను పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతికి చెందిన హన్సిక, అఖిల, వైష్ణవి లు మండల స్థాయిలో ప్రతిభను చాటిన నేపథ్యంలో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో దేవరకద్ర లోని బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పాఠశాల జి హెచ్ యం నాగేంద్రమ్మ సేవలను కొనియాడుతూ శాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా జి హెచ్ యం నాగేంద్రమ్మ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్ఠలు తెచ్చిన విద్యార్థులను అభినందించారు. ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభను చాటుతామని అన్నారు. విద్యాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వివిధ పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు ఖాజా మైనోద్దీన్, టి.నాగేశ్వర్ రెడ్డి, శ్రీధర్, రవీంద్రప్ప, ఆయా తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయులకు సత్కారం



**నేటి సాక్షి ప్రతినిధి జిన్నారం :** బొల్లారం మున్సిపల్ మోడల్ స్కూల్ లోని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. తల్లి తండ్రుల తర్వాత స్థానం కేవలం గురువులకే దక్కడం వెనుక వారి నిస్వార్థ సేవ మాత్రమే అని బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. సమాజంలో గురువు పాత్ర కీలకమని భావితరాన్ని నిర్మించేది గురువులే అని ఆయన తెలిపారు ఈ సందర్భంగా మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ, ప్రతిక్షణంలోనూ అతను ఏదో క్రొత్త విషయాన్ని నేర్చుకునే ప్రతి అంశం వెనుక గురువు పాత్ర ఉంటుందని, కానీ ఆ గురువుని మనమందరం ప్రత్యక్షంగా చూడగలిగేది తరగతి గదిలో విద్యనభ్యసించినప్పుడు మాత్రమేనని అన్నారు. కానీ తను నేర్చుకునే ప్రతి అంశంలో దాగి ఉన్న గురువును గుర్తుంచుకుని గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని బొల్లారం మున్సిపల్ బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కేజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తెలిపారు.కార్యక్రమంలో టి రవీందర్ రెడ్డి సీనియర్ నాయకుడు జనరల్ సెక్రటరీ అఖిల్ మోహిత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం-ఎమ్మెల్యే కోవా లక్ష్మి




## జిల్లా స్థాయి దిశ కమిటీ సమావేశంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే. కోవా లక్ష్మి.

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 10 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్.కార్యాలయంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్. అధ్యక్షతన జిల్లా స్థాయి దిశ కమిటీ త్రైమాసిక సమావేశానికి కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, పి ఓ ఖుష్బు గుప్తా,అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డి ఎఫ్ ఓ నిరజ్ కుమార్, డి ఆర్ డి ఓ దత్తా రావు, తో పాటు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే. కోవ లక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి. మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో దిశ కమిటీ పాత్ర కీలకమని, జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని పునరుద్ఘాటించారు. నిధుల సక్రమ వినియోగం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు తీరును సమీక్షించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చూడాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యం గా కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా ప్రగతికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి.అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు

# సాయిబాబా మరియు ఖిల్లా మైసమ్మ తల్లిని దర్శించుకున్న దేప భాస్కర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం డివిజన్లో అల్మాపురి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం ఖిల్లా మైసమ్మ తల్లిని రామకృష్ణ పురం డివిజన్ చైర్మన్ సురేందర్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దేప భాస్కర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి లింగస్వామి గౌడ్ జ్ఞానేశ్వర్ యాదవ్ శేఖర్ ముదిరాజ్ శ్రీశైలం పెద్దవూర సైదులు సందీప్ నబి శ్రీధర్ హరి విప్లవ రెడ్డి మరియు తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సాయినాధుని ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే సబితా



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాధుని ఆలయాన్ని సందర్శించిన బిమహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ:"గురువులు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేసే మహానుభావులు. ఆశీస్సులతోనే మన ప్రయాణం సార్థకమవుతుంది," అని అన్నారు.తదుపరి, ఆమె అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శుక్రవారం
11 జూలై 2025




# ప్రతీ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి




- 452 సైకిళ్లను విద్యార్థులకు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి
- మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేశ్ బాటలు
- పీటీఎం 2.0 లో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**నేటి సాక్షి ప్రతినిధి,బాపట్ల జిల్లా(అద్దంకి) జూలై 10 :** అద్దంకి నియోజకవర్గ విద్యార్థులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రెండో దశలో సైకిళ్లను పంపిణీ చేశారు. గురువారం నాడు బాపట్ల జిల్లా కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల జెడ్పీ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ, సీఎస్ఆర్ నిధులతో తయ్యారు చేయించిన 452 సైకిళ్లను విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. మెరుగైన విద్యావ్యవస్థ స్థాపనకు మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విద్యా వ్యవస్థ బాగుంటేనే, దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తు నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తల్లిదండ్రులుగా మీరు పడుతున్న కష్టం మీ పిల్లలకు ఉండరాదనే కూటమి ప్రభుత్వ తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందని వివరించారు. రేపటి పౌరులైన విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి బాగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. బాల, బాలికలే ఈ దేశ సంపద అని చెప్పిన మంత్రి గొట్టిపాటి... కూలీ, నాలీ చేసుకుంటూ, తినీ తినకా పిల్లలను కష్టపడి చదివించుకునే తల్లిదండ్రులను అభినందించారు. విద్యతోనే అందరూ ఉన్నత స్థాయికి వెళ్తారనే ఉద్దేశంతోనే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా... కూటమి ప్రభుత్వం అందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఒక్కరు మాత్రమే చదువుకోండని కేవలం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి అమలు చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల హామీల్లో భాగంగా చెప్పిన తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలోని 67 లక్షల మందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసినట్లు తెలిపారు. అదే విధంగా విద్యార్థులు సెల్ ఫోన్ లకు , మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని హితవు పలికారు.

## అర్హులైన అందరికీ తల్లికి వందనం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి లోకేష్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మొదటిసారి తల్లికి వందనం పథకం అందని వారికి, వారి తల్లుల ఖాతాల్లో ఎందుకు జమ కాలేదో తెలుసుకుని తల్లికి వందనం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉచిత గ్యాస్ పథకం అమలులోనూ అధికారులు మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన విధంగా రంగుల పిచ్చితో లక్షలు వృధా చేయకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా అన్ని సంక్షేమ పథకాలను దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పెన్షన్లు పెంచడంతో పాటు ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అమలు చేయడంతో పాటు ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పారదర్శకంగా ప్రజా పాలన చేస్తుందన్నారు. పథకాల అమలు, పాఠశాల పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థుల అభ్యర్థన మే- రకు.. కొరిశపాడు జెడ్పీ పాఠశాలలో బాల బాలికలకు అదనపు వాష్ రూమ్ లు, రెస్ట్ రూమ్ తో పాటు పాఠశాలలో అదనపు వసతులు కల్పిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. పీటీఎం 2.0 సమావేశం అనంతరం మేదరమెట్ల, సోమవరప్పాడు ఎస్సీ కాలనీలో 25 కుటుంబాలకు శాశ్వత భూ హక్కు పత్రాలను మంత్రి గొట్టిపాటి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# మహంకాళి దేవాలయం నూతన కమిటీని సన్మానించిన పరమేశ్వర్ రెడ్డి



**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జూలై 10 :** నాచారం మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ ధర్మ కర్తలు బాధ్యతతో కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు గురువారం ఉప్పల్ నియోజకవర్గ నాచారం మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్, ప్రభుత్వ సహకారంతో నూతన చైర్మన్ లను గురువారం గణంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా దేవాలయ చైర్మన్ గా ఎన్నికైన వారు దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం పాలక కమిటీకి ఉన్నదని పేర్కొన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పదం లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు ఆలయాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు తాను తోడ్పడుతూ నాచారం ప్రజలు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు రానున్న మహంకాళి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రజల భక్తుల అభీష్టం మేరకు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని కమిటీకి సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో గొప్ప పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అద్భుతమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ గా మెతుకు శ్రీనివాస్ రెడ్డి , ధర్మకర్తలు,నెమలికొండ సునీల్ రెడ్డి, టి హెచ్ బాలరాజు, ఈ కృష్ణ యాదవ్, టీ ఉమ,తేనీరు రాకేష్, నర్సింగరావు, శ్రీమంతు గౌడ్, ఈఓ వెంకన్న,నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ రెడ్డి,కోఆర్డినేటర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, క్రాంతి కుమార్, లీల , భారతమ్మ, మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0





- పిల్లల మంచి భవిష్యత్తుకు టీచర్ - పేరెంట్స్ మంచి అవగాహన కలిగి ఉండాలి
- డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు

**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (పిట్టలవానిపాలెం) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నారా లోకేష్ సారాధ్యంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ గారి ఆదేశానుసారం కూటమి పిట్టలవానిపాలెం మండలం, సంగుపాలెం మండల ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0. ఘనంగా కోలాహాలంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి,మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు పాల్గొని ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ చాలా ప్రత్యేకమైనది. ఇది తల్లిదండ్రులు మరియు గురువుల మధ్య బంధాన్ని బలపరుస్తుంది. ఈ సమావేశం ద్వారా పిల్లలు యొక్క అభ్యాసం, ప్రవర్తన, ప్రగతి వంటి విషయాలపై చర్చ జరుగుతుంది. గురువులు పిల్లల బలాలు, బలహీనతల గురించి వివరంగా చెబుతారు. తల్లిదండ్రులు కూడా పాఠశాల అభివృద్ధికి అవసరమైన మద్దతు అందిస్తారు. పిల్లల భవిష్యత్తు మెరుగుపడేందుకు ఇది ఒక మంచి అవకాశం. ఇలాంటి సమావేశాలు తరచూ జరగాలి అని నా అభిప్రాయం. మీ ఉపాధ్యాయులు ఎంతో శ్రమించి మీకు బోధిస్తున్నారు. మీ తల్లి,!,, దండ్రులు ప్రతి దశలో మీకు ప్రోత్సాహం ఇస్తున్నారు. మీరు మంచి భవిష్యత్తుకు చేరుకోవడానికి మరింత కృషి చేయాలి. మొదటిలో విద్యా విధానం ప్రభుత్వ కళాశాలలు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ కళాశాలలు, ప్రవేట్ కళాశాలలు ఉండేవి. ప్రభుత్వ కళాశాలలు ప్రభుత్వమే నిర్వహించేది, గ్రాంట్ ఇన్ ఎయిడెడ్ కళాశాలలు ప్రభుత్వము ఆర్థిక సహాయం చేస్తూ యాజమాన్యాల ద్వారా నిర్వహిస్తారు, ప్రైవేట్ కళాశాలలు ప్రైవేట్ వ్యక్తులు సొంత ఆర్థిక వనరులతో నిర్వహిస్తారు. విద్యా వ్యవస్థ పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యా, కళాశాల విద్య (ఉన్నత విద్య), సాంకేతిక విద్య ఇలా పరిగణించబడేది. విద్యా శాఖ మంత్రివర్యులుగా గౌరవనీయులు నారా లోకేష్ గారు ఉండటం చాలా మంచి పరిణామం, ఈ క్రమంలో గౌరవ మంత్రివర్యులు లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తూ విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలు చేయడం ఎంతో గర్వకారణం. ఇదే కాకుండా నాణ్యమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయటం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్య కిట్టులు విద్యార్థులకు పాఠశాలలు తెరిచే మొదటి రోజుకే అందించడం గొప్ప విషయం. విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడంలో ప్రభుత్వ పాఠశాలల కృషి అమోఘం. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, అర్హత గలిగిన ఉపాధ్యాయులతో బోధన, మంచి క్రీడా ప్రాంగణములతో పాఠశాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లి దండ్రులు స్కూలు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కుమారి గారిని ఘనంగా సన్మానించారు అదేవిధంగా స్కూల్ కమిటీ వారు విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు,పేరెంట్స్ కమిటీ మెంబర్స్, మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్:** కొంతమంది కాంట్రాక్టర్లు చెరువులో మట్టిని తీసి టి ప్పర్ల ద్వారా దాదాపు 5 టిప్పర్ల ద్వారా మట్టిని తీసే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. మాదాపూర్ గ్రామస్తులు రేవేన్యూ, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించామని వారి నుండి ఎలాంటి స్పందన లేదని అందుకే పాత్రికేయులను ఆశ్రయించి నట్లు, కొందరు పాత్రికేయులు అక్కడికి చేరుకొని గ్రామ- స్తులతో కలిసి వివరాలు అడిగితే హిటాచి, జెసిబి అక్కడే వదిలేసి, ఐదు టిప్పర్లు ఇంకొక జెసిబి మరియు బ్లేడ్ ట్రాక్టర్ తో కలిసి అందరూ అక్కడ నుండి పారిపోయారు .సంబంధించిన అధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపుపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గురు పౌర్ణమి వేడుకలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరంలో గురుపూర్ణిమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అధ్యాపకులు తెలుగు పండితులు పిన్నంశెట్టి భానుమూర్తి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ, గురుపూర్ణిమ యొక్క గొప్పదనాన్ని మరియు గురుపూర్ణిమ యొక్క విశిష్టతను విద్యార్థులకు చెప్పడం జరిగింది. విద్య యొక్క విశిష్టత లో బాగంగా గురువు నేర్పే విద్య లో మానవీయ సంబంధాలు, కర్మ సిద్ధాంతాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, జ్ఞానం ఇవన్నీ నేర్పించడమే విద్య అని, ఆ విద్య ను నేర్చుకునేవారు విద్యార్థులు అవుతారు అని, అందుకే గురువుకు ఈ రోజున గౌరవ మర్యాదలతో సన్మానించుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి చెట్పల్లి శంకర్, ప్రబంధకారుని కోశాధికారి నీలి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నేటి సాక్షి,వేమనపల్లి :**ప్రాణహిత నది ప్రమాద స్థాయిని మించి ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సంధ్యారాణి,నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ అన్నారు.సమీప ప్రాణహిత నది,వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున దాటే ప్రయత్నం చేయకూడదని సూచించారు.మహారాష్ట్ర నుండి వేమనపల్లి,వేమనపల్లి నుండి కల్లంపల్లి,ముల్కలపేట నుండి రాచర్ల వరకు లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడంతో ముందస్తు జాగ్రత్తల కోసం రాకపోకలు నిలిపివేశారు.సమీప గ్రామాలకు సంబంధించిన గర్భిణీ స్త్రీలు,అనారోగ్యానికి గురై చికిత్స పొందవలసిన వారు ఎవరైనా ఉంటే నీల్వాయి ఎస్సై సెల్ నెంబర్ కు 8712656557 తెలియజేయగలరు.

# మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

## సంతాపం తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం దిల్వార్ గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాలమరణం చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలోభాగస్వాములు అయిన సబితా ,"చంద్రశేఖర్ రెడ్డి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




## అంత్యక్రియలకు బిఆర్ఎస్ నాయకుల చేయూత




**నేటి సాక్షి ప్రతినిధి కేశంపేట్ (చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొండారెడ్డిపల్లి గ్రామ నికి చెందిన వాసి షేక్ హుస్సేన్ తండ్రి బురన్ బుధవారం రాత్రి మరణించిన విషయం తెలుసుకున్న యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తూ అంత్రక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి దశరథ కర్ణకోట నరేష్ ఎండి కాజా పాషా ఎండి మహమ్మద్ మాధవ్ ఎండి తక్రుబ్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## మొక్కలు మానవ మనుగడకు ఉనికి



**నేటి సాక్షి ప్రతినిధి,బాపట్ల జిల్లా(కర్లపాలెం) జూలై 10 :** మొక్కలు మానవ మనుగడకు ఆధారమని మండల అభివృద్ధి అధికారి అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలో ఎంపీపీ ఎస్ కర్లపాలెం లో జరిగిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా స్థానిక జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి , ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ క్రమశిక్షణ గల విద్య విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఉపాధ్యాయులకు విద్యార్థులకు సూచన ఇచ్చారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కలను పంపిణీ చేశారు, తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు. విమల్మ, లక్ష్మీ ప్రసన్న, బి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే కు ఘన స్వాగతం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 10 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మూసాపేట మండలంలో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ కుసుమ కుమార్ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) కు ఆ గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గజమాలతో ఇద్దరినీ సన్మానించారు. శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయాన్ని చెక్కులను వారందరు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, జిఎంఆర్ యువసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకట మల్లప్ప నాయుడి పెద్ద ఖర్మ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** రాయచోటి నియోజకవర్గం అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రాచపల్లె గ్రామం నాయుని వారిపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు అమృత నాయుడు తండ్రి వెంకట మల్లయ్య నాయుడి పెద్ద ఖర్మ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. వెంకట మల్లప్ప నాయుడి చిత్రపటం వద్ద ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ ఒక కార్యక్రమంలో రాచపల్లి గ్రామం సర్పంచ్ వెంకటరెడ్డి ఆదినారాయణ రెడ్డి వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా గణేష్ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి పెద్దలు కార్యకర్తలు నాయకులు ఈ ఒక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# తిరుమల శ్రీవారిసన్నిధిలో మాజీ ఎంఎల్ఏలు

### శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డిలు



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గురువారం మాజీ ఎంఎల్ఏలు శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి లు కుటుంభ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి.అజ్ఞానమనే చీకటిని తొలగించే శక్తే గురువుని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, బ్రహ్మ సూత్రాలు, మహాభారతం, భాగవతం లను మానవాళికి అందించిన మహోన్నతుడు జ్ఞాన బ్రహ్మ వ్యాస మహర్షి జన్మదినమే గురు పౌర్ణిమ అని అన్నారు. తపః సంపన్నులై నటువంటి గురువులను పూజించి జ్ఞానాన్ని పొందే ఆచారానికి గురు పౌర్ణమి భూమికగా నిలుస్తోందన్నారు. మన సంస్కృతి , సంప్రదాయాలలో గురువుకు అగ్రతాంబూలం ఉందన్నారు.సమాజ ఉన్నతికి నిత్యం త్యాగం చేసే గురువులకు వందనాలు తెలియచేస్తూ, నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు పాలన

- అభివృద్ధికి కేరాఫ్ ఏ సీఎం చంద్రబాబు
- అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- పేదలను సంపన్నులుగా తీర్చిదిద్దేందుకే పి4
- బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (పర్చూరు) జూలై10:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రన్న పాలన సాగుతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఏలూరి వలపర్ల గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామంలో 4.20 కోట్లతో నూతనంగా నిర్మించనున్న కోనంకి జంగమేశ్వరపురం వయా వలపర్ల వరకు 3.75 మీటర్ల నుంచి 5.5 మీటర్ల రహదారికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా రూ.90 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సిసి రోడ్లను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి చేసిన అభివృద్ధి పథకాలతో ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందిస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఎమ్మెల్యే ఏలూరి ముందుకు సాగారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రన్న ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి పరుగులు తీస్తుందని పటిష్టమైన ప్రణాళిక ముందు చూపుతో పాలన సాగించడంలో సీఎం చంద్రబాబు కు సాటి లేరన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం పటిష్ట ప్రణాళికలతో స్వర్ణాంధ్ర విజన్ 2047తో ముందుకు సాగుతు న్నామన్నారు. పర్చూరు సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. మెరుగైన రవాణాతో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకు పర్చూరు ప్రగతి విజన్ కు రూప కల్పన చేశామన్నారు. వలపర్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

### నూతన అధ్యాయానికి విద్యాశాఖ మంత్రి లోకేష్ శ్రీకారం

వలపర్ల జడ్పీహెచ్ఎస్ మెగా పేరెంట్స్ మీటింగ్ ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. యువనేత విద్యాశాఖ మంత్రి లోకేష్ ఒక వినూతనమైన వరవడికి నాంది పలికారన్నారు. మంత్రివర్యులు నారా లోకేష్ విద్యా శాఖ మంత్రి అయిన తరువాత తీసుకున్న ఇది మొట్టమొదటి కార్యక్రమం పీ టి యం అని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఒక పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. పాఠశాలలో మెరుగైన వసతులు పాఠశాల అడ్మినిస్ట్రేషన్ లో తల్లిదండ్రులను భాగస్వాములు వసతులు కల్పనలో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వం పాఠశాల రూపు రేకులు మార్చాలనే సంకల్పతో విద్యాశాఖ మంత్రి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.పాఠశాలలో ఏర్పాటు చేయబడిన సైన్స్ లాబరేటరీ, కెమిస్ట్రీ లాబరేటరీ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యతోనే సమాజాభివృద్ధికి సాధ్యమని నమ్మి యువనేత లోకేష్ ఆ శాఖ బాధ్యతలు తీసుకున్నారని వెల్లడించారు. సమస్యలను పరిష్కరించి సమూలం మార్పులు తీసుకురావాలని ఉద్దేశమే యువనేత లక్ష్యం అన్నారు. పక్క ప్రణాళికతో దశలవారీగా పాఠశాలల ఉన్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేసే బ్రహ్మాండమైన కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం రూపకల్పన చేసి నిధులు విడుదల చేసిందన్నారు. తాను కూడా ఈ పాఠశాలకు పూర్వ విద్యార్థినని ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు. తాను ఈ స్థాయిలో ఉండడానికి చదివే ప్రధాన కారణమని దానికి గురువులు నా తల్లిదండ్రుల కృషి ఉందని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆసక్తికరంగా సంభాషించారు. మనకు టెన్త్ క్లాసులో 536 మార్కులు వచ్చాయని అప్పట్లో అదే టాప్ అన్నారు. ఏడవ తరగతిలో క్లాస్ ఫస్ట్ తానేనని ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాల కనుగొనంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వస్రం నాయక్, గ్రామ సర్పంచ్ బ్రహ్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామాంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ కంభంపాటి హనుమంతరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు వెంకట సుబ్బారావు, మాజీ సొసైటీ చైర్మన్ గుంటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వీరయ్య, సీనియర్ నాయకులు బషీర్, శేషయ్య , బలరాం, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమ్మి మహేష్, ఉపాధ్యాయులు సుబ్బారావు, రవికుమార్ తదితరులు ఉన్నారు

# బండి సంజయ్ జన్మదిన సందర్భంగా మెగా రక్తదానం శిబిరం





**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బీజేపీ జాతీయ నాయకులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని, రామగుండం నియోజకవర్గంలో ఒక సర్వోదయ సేవా కార్యక్రమంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి కందుల సంధ్యారాణి తన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బండి సంజయ్ సేవా దృక్పథాన్ని ప్రతిబింబించే విధంగా, జన్మదినాన్ని సామాజిక సేవతో చారిత్రకంగా నిర్వహించాలనే సంకల్పంతో ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమ ప్రారంభం లో ముందుగా జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి మంచి కార్యానికి పచ్చదనం కలుపుతూ ముందడుగు వేశారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదానం శిభిరం ప్రారంభించడం తో నాయకులు కార్యకర్తలు, అభిమానులు ముందుకొచ్చి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ బండి సంజయ్ దేశ ప్రజల రక్షణకై, హిందుత్వం, భద్రత, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ఎనలేని సేవలందిస్తున్నారనీ అన్నారు. అలాంటి మహానేత జన్మదినాన్ని రక్తదాన శిబిరంతో జరపడం మా అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు.రక్తదానం చేయడం ద్వారా ఓ ప్రాణాన్ని కాపాడే గొప్ప అవకాశాన్ని అందించిన ప్రతి దాతకూ ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజశారు ఈ కార్యక్రమం ద్వారా రక్త దానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాక, పార్టీ కార్యకర్తల్లో సేవా దృక్పథాన్ని బలపరిచింది అన్నారు, అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రామాణిక ధృవపత్రాల నీ రెడ్ క్రాస్ సొసైటీ దాతలకి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ ,ఉరకొండ అపర్ణ,కోడూరి రమేష్ ,తదగొండ నరసన్న,తోట కుమారస్వామి , పాకాల నరసింహ రెడ్డి, సిలువేరు అంజి, అందే రాజ్ కుమార్ చారి, కుడుముల సంజీవ్, ఈదునూరి చిరంజీవి, జక్కన బాలు,అభిషేక్, బూడిద హర్ష, నరేష్, జక్కుల పద్మ,జక్కుల నరహరి, బియ్యాల మహేందర్, జక్కుల ప్రవీణ్, సాయి పవన్ గౌడ్, మాదరబోయిన రాకేష్, పెద్యం సత్యనారాయణ, సిలారపు కళ్యాణ్, మంజు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం

- సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ హెచ్చరిక
- సోలార్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిపిన సమీక్షలో సింగరేణి చైర్మన్

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జాప్యం చేస్తే కాంట్రాక్ట్ రద్దు చేస్తాం మొదటి, రెండవ దశ లో చేపట్టిన ప్లాంట్ల నిర్మాణాలను అక్టోబర్ లోపు పూర్తి చేయాలి బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ పనులను ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆదేశం సింగరేణి భవన్, జులై 10, 2025 రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ చేపట్టిన సోలార్ ప్లాంట్ల నిర్మాణాలను ఒప్పందంలో పేర్కొన్న కాల పరిమితికి లోబడి పూర్తి చేయాలని, నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఏజెన్సీల కాంట్రాక్టులు రద్దు చేస్తామని, బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులు మరియు సంబధిత కాంట్రాక్టర్లతో ప్రత్యేకించి సమీక్షించారు. మొదటి దశలో ఇంకా పూర్తి చేయాల్సి ఉన్న 54.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం, రెండవ దశలో పూర్తి చేయాల్సి ఉన్న 67.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల నిర్మాణ ప్రక్రియ పై నిశితంగా సమీక్షించారు. ఈ నిర్మాణాలను నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయకుండా, తీవ్ర జాప్యం చేస్తున్న నిర్మాణ ఏజెన్సీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిల్లుల చెల్లింపుల విషయంలో సింగరేణి సంస్థ నుంచి ఎటువంటి జాప్యం లేనప్పటికీ నిర్మాణ సంస్థలు తమ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా సరే ఇచ్చిన పనులను అక్టోబర్ నెల నాటికి వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఇకపై ఎటువంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశారు.నిర్మాణ ఏజెన్సీలకు ఇదే చివరి అవకాశంగా భావించాలని,నిర్మాణాలను అక్టోబర్ కల్లా పూర్తి చేయనట్లయితే సదరు ఏజెన్సీకి ఇచ్చిన కాంట్రాక్టును రద్దు చేయడం జరుగుతుందని, పనుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిన కంపెనీలో బ్లాక్ లిస్టులో పెట్టడం జరుగుతుందని కూడా హెచ్చరించారు. నిర్మాణ పనులను అక్టోబర్ నెల కల్లా పూర్తి చేయడానికి సింగరేణి సోలార్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. సోలార్ ప్లాంట్ల పనులను నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయించకపోతే సంబంధిత అధికారుల పనితీరును వారి సర్వీస్ రికార్డులతో నమోదు చేస్తామని హెచ్చరించారు. మందమర్రిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం (బి.ఇ.ఎస్.ఎస్) వ్యవస్థ పనులను కూడా ఆగస్టు లోపు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు కాగా కేంద్ర ప్రభుత్వ సూర్య ఘర్ యోజన పథకం కింద సింగరేణిలో వివిధ భవనాలపై చేపట్టిన 32.75 మెగావాట్ల రూఫ్ టాప్ ప్లాంట్ల నిర్మాణపు



పనులన్నీ డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి. సత్యనారాయణ రావు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ (సోలార్) బి.సీతారామం, జనరల్ మేనేజర్ (వర్క్ షాప్) ఫ్రిజరాల్డ్, పీపీడీ(హెచ్వోడీ) విశ్వనాథరాజు, సంబంధిత ఏరియా ఇంజినీర్లు, సోలార్ ప్లాంట్ల ఇంజినీర్లు, వర్క్ షాప్ ఇంజినీర్లు వివిధ కాంట్రాక్టు ఏజెన్సీల ప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

## సరస్వతి మెమోరియల్ బాలికల పాఠశాలలో మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**నేటి సాక్షి ప్రతినిధి,( బాపట్ల) జూలై 10 :** ఆంధ్రప్రదేశ్ లో విద్యాప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నేడు మెగా పేరెంట్ – టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్న సందర్భంగా బాపట్ల పట్టణంలోని సరస్వతి మెమోరియల్ బాలికల పాఠశాలలో మెగా పేరెంట్ – టీచర్స్ మీటింగ్ లో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ మాతృ దేవో భవ,అమ్మ అంటే రెండు అక్షరాలు కాదు, కనిపించే దేవత. అమ్మ అంటే ధైర్యం. మనకి నడక నేర్పేది అమ్మ, మనకి బాధ్యత నేర్పేది అమ్మ. మన భవిష్యత్తు కోసం జీవితాన్ని త్యాగం చేసింది అమ్మ. ఇక్కడ ఉన్న తల్లులు అందరికి వందనం అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. పేదరికం నుండి బయటకు తెచ్చే ఒకే ఒక్క ఆయుధం విద్య అని నేను బలంగా నమ్ముతాను. రాష్ట్ర ప్రభుత్వ చరిత్రలో ఈ రకంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ని చేసినటువంటి ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికి మాత్రమే చెల్లుతుందని అన్నారు. ఈ సమావేశం ద్వారా పిల్లల తాలూకా అభ్యసన సామర్థ్యాలను తల్లిదండ్రులకి తెలియజేయడంతో పాటు తల్లితండ్రుల సలహాలు సూచనలు గ్రహించడం ద్వారా పాఠశాలలను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి అనేటువంటి దృక్పథంతో ధృడ సంకల్పంతో ఈ మెగా పేరెంట్ – టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనేటువంటి విధానం ద్వారా ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేస్తోందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఇచ్చేటువంటి పుస్తకాలు బ్యాగులు షూస్, బెల్టులు వీటిపై ఏ రాజకీయ నాయకుడు ఫోటో లేకుండా గురువులందరికీ మార్గదర్శకుడు అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో కిట్లు అందించడం ద్వారా నేటి బాలలైనటువంటి రేపటి పౌరులలో ఒక సర్వేపల్లి రాధాకృష్ణ గారి గుర్చి తెలియ జేయడం జరుగుతోందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వవిద్యను తయారుచేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం అందుకే పుస్తకాలు, యూనిఫాంలు, షూలు నాణ్యమైనవి ఇచ్చాం. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే ఎటువంటి ఆర్థిక భారం ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, షూ, బెల్ట్, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తుంది కూటమి ప్రభుత్వం. ఉపాధ్యాయులు ఎంత చెప్పినా, పిల్లలు ఇంటికి వెళ్లిన తర్వాత తల్లి – దండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి. పిల్లలకి ఈ రోజు స్కూల్లో ఏం పాఠాలు చెప్పారు, హెూంవర్క్ చేసారా,లేదా అనేది గమనించాలి. జీవితంలో ఎల్లప్పుడూ కష్టతరమైన మార్గాన్నే ఎంచు కోండి. చిన్నచిన్న విషయాలకే విద్యార్థులు కుంగిపోకూడదు. ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితంలో లక్ష్యసాధనకు ముందుకు సాగాలి. ఒక సబ్జెక్టులో ఫెయిలయ్యారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆ ఫెయిల్యూర్ మనలో కసి, పట్టుదల పెంచాలి కానీ, అధైర్యపడకూడదు. అదేవిధంగా అత్యాధునిక సదుపాయాల తో పాఠశాల విద్యను మరింత బలోపేతం చేసి ఉచిత విద్యను అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కూడా కృషి చేస్తుందని అన్నారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీజీ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మపేరు తో ఒక మొక్క నాటాలని) సుమారు 45 లక్షల మంది విద్యార్థులతో మొక్కలు నటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు..

# నానో యూరియా వల్ల లాభాలు

**కూసుమంచి వ్యవసాయ అధికారి ఆర్ వాణి**

## సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయి





**నేటి సాక్షి పాలేరు, జూలై 10 :** నేటి ఆధునిక యుగంలో వ్యవసాయం విపరీతమైన ఖర్చుతో కూడిన దిగుబడిని అందిస్తుంది.. రైతులు పూర్తిగా రసాయన ఎరువుల మీద ఆధారపడి అధిక మోతాదులో ఉపయోగిస్తూ దిగుబడి కోసం కష్టపడుతున్నారు .. కానీ విరివిరిగా ఎరువుల వాడకం వలన భూమి పొరల్లో క్షీణత మొదలై దిగుబడి రాకపోగా రైతులకు నష్టం కలిగించే అవకాశం కనిపిస్తోంది.. చిన్న చిన్న గా రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తూ .. సేంద్రియ ఎరువుల వైపు వెళ్తే రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయి అంటున్నారు కూసుమంచి మండల వ్యవసాయ అధికారి ఆర్ వాణి.. ఈ సందర్భంగా ఆమె రైతులకు అనేక సూచనలు ,సలహాలు పాటించాలని సూచించారు నానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే ఎరువు. ఇది మొక్కలకు చాలా తక్కువ మొత్తంలో అవసరమైన పోషకాలను అందిస్తుంది. సాంప్రదాయ యూరియా (గ్రాన్యులర్ యూరియా)తో పోలిస్తే, నానో యూరియాకు అనేక లాభాలున్నాయి. పంట దిగుబడి పెరుగుదల: నానో యూరియాను ఆకులపై పిచికారీ చేయడం వల్ల, మొక్కలు పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహిస్తాయి. దీనివల్ల పంట దిగుబడి 8% వరకు పెరుగుతుందని అంచనా. ఎరువుల వినియోగ సామర్థ్యం: సాంప్రదాయ యూరియాలో దాదాపు 30-50% నత్రజని నేలలోంచి ఆవిరైపోతుంది లేదా లీచ్ అవుతుంది. నానో యూరియాలో ఈ నష్టం చాలా తక్కువగా ఉంటుంది, ఎందుకంటే ఇది నేరుగా మొక్కల ఆకుల ద్వారా శోషించబడుతుంది. దీంతో, తక్కువ యూరియాతోనే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు అని తెలిపారు. పర్యావరణానికి మేలు: తక్కువ మొత్తంలో యూరియా వాడటం వల్ల భూగర్భ జలాల్లోకి నత్రజని చేరడం తగ్గుతుంది. ఇది పర్యావరణ కాలుష్యాన్ని నివారిస్తుంది అని సూచించారు. ఖర్చు ఆదా: నానో యూరియా తక్కువ పరిమాణంలో అవసరం కాబట్టి, రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయి. అలాగే, తక్కువ ఎరువును వాడటం వల్ల రైతులకు డబ్బు ఆదా అవుతుందనీ తెలిపారు. మెరుగైన పంట నాణ్యత: నానో యూరియా వాడకం వల్ల పంటల నాణ్యత కూడా మెరుగుపడుతుంది. సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయ మార్గాలు : సాంప్రదాయ యూరియా వాడకాన్ని తగ్గించడానికి లేదా పూర్తిగా నివారించడానికి అనేక ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. ఇవి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మరియు పర్యావరణాన్ని పరిరక్షించడంలో సహాయపడతాయి. సేంద్రీయ ఎరువులు: పశువుల ఎరువు Farmyard Manure - FYM : పశువుల పేడ, మూత్రం, గడ్డిని కలిపి తయారు చేసే ఎరువు. ఇది నేలకు సేంద్రీయ పదార్థాన్ని అందిస్తుంది, నేల సారవంతతను పెంచుతుంది. కంపోస్ట్ ఎరువు : పంట వ్యర్థాలు, కూరగాయల వ్యర్థాలు, ఇతర సేంద్రీయ పదార్థాలతో తయారు చేసే ఎరువు. ఇది నేలకు పోషకాలను నెమ్మదిగా అందిస్తుంది. వర్మీ కంపోస్ట్ : వానపాముల సహాయంతో సేంద్రీయ వ్యర్థాలను కుళ్ళబెట్టి తయారు చేసే ఎరువు. ఇది నేలకు సూక్ష్మపోషకాలను అందిస్తుంది. పచ్చి రొట్ట ఎరువులు:శనగలు, జనుము, డాంచా వంటి మొక్కలను పెంచి, అవి పూతకు రాకముందే దున్నేయడం ద్వారా నేలకు నత్రజనిని అందిస్తారు. జీవన ఎరువులు :రైజోబియం Rhizobium పప్పు దినుసుల వేళ్ళలో నివసిస్తూ వాతావరణంలోని నత్రజనిని నేలలో స్థిరీకరిస్తుంది. అజోటోబాక్టర్ Azotobacter: వాతావరణంలోని నత్రజనిని స్థిరీకరించి, ఇతర పంటలకు ఒదిస్తుంది. పీఎస్బీ PSB - Phosphate Solubilizing Bacteria: నేలలో నిశ్చలంగా ఉన్న భాస్వరాన్ని మొక్కలకు అందుబాటులోకి తెస్తుంది. అజోస్పైరిల్లమ్ Azospirillum ధాన్యపు పంటలకు నత్రజనిని అందిస్తుంది. నిదానంగా విడుదలయ్యే ఎరువులు ఈ ఎరువులు పోషకాలను నెమ్మదిగా విడుదల చేస్తాయి, దీనివల్ల మొక్కలు వాటిని ఎక్కువ కాలం వినియోగించు కోగలుగుతాయి యూరియా కోటింగ్‌లు లేదా ప్రత్యేకమైన అల్లికలతో వీటిని తయారు చేస్తారు. సమగ్ర పోషక యాజమాన్యం రసాయన, సేంద్రీయ, జీవ ఎరువులను కలిపి ఉపయోగించడం. ఇది నేల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, పోషకాలను సమర్థవంతంగా అందించడంలో సహాయపడుతుంది. నానో యూరియా ఇతర ప్రత్యామ్నాయాలు రైతులకు మరింత సమర్థవంతమైన, ఆర్థికంగా లాభదాయకమైన, పర్యావరణహితమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించడానికి సహాయపడతాయని తెలిపారు. కావున రైతులందరూ నత్రజని వాడకాన్ని వీలైనంతగా తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలనీ రైతులకు సూచించారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**నేటి సాక్షి ( రేగుంట ప్రసాద్ ) లక్షెట్టిపేట :** మండలం లోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఆసం సుదర్శన్ అనే 34సంవత్సరాల వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. మృతుడు ఏప్రిల్ 16న తన ఎలక్రిక్ బైక్ పై లక్షెట్టిపేట వస్తుండగా అక్షర ఆసుపత్రి సమీపంలో ఉత్కూర్ చౌరస్తా నుండి గంపలపెల్లి వైపు వెళ్తున్న బైక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య మౌనిక పిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన బైక్ నడిపిన అడ్లూరి బాపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

# గురు పౌర్ణమి ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి జులై 10 :** ఉప్పల్ బాగాయత్ లో స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ పూజారి చిర్ర సుమన్ శర్మ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయంలో ఏర్పాటు చేసిన దత్తాత్రేయ పటానికి పూజలు చేసిన అనంతరం మహిళా భక్తులు లలిత పారాయణ మంత్రాన్ని ఉచ్చరిస్తూ బొప్పన చెరువు కట్ట మైసమ్మ తల్లికి పూజలు చేశారు. అన్నదాతలు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో అనేక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఆలయ కమిటీ కంచ మీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ రమాకాంత్ రెడ్డి శామీర్పేట రాకేష్ రెడ్డి పూజల ప్రభాకర్ చింతల నరసింహారెడ్డి, సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి ఆలయ భక్తులు ఎం చంద్రారెడ్డి కుమార్ సురేష్, అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసిన శివ శంకర్ గౌడ్ ఏ సతీష్ జెన్నీ మహేష్ వడబోయిన బాలకృష్ణ గౌడ్ లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# ప్రమాద హెచ్చరికలు జారీ చేసిన అధికారులు.



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 10 :** భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో కొమరంభీం ప్రాజెక్ట్ డ్యామ్ గేట్లు ఏ క్షణంలో నైనా తెరిచే అవకాశం ఉందని ప్రాజెక్టు అధికారులు గురువారం ఉదయం హెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కొమరంభీం ప్రాజెక్టు నీటిపారుదల, కమాండ్ ఏరియా అభివృద్ధి శాఖ అధికారులు. ఒక ప్రకటనలో తెలిపినారు

# మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు




**నేటి సాక్షి :** గురుపూర్ణిమా దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌతమి నగర్ సాయిబాబా ఆలయంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటికి మ్నెక్కలు పంపిణి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు రమేష్ బాబు అంజన్న చందర్ అన్నకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో నాయకులు నారాయణదాసు మారుతి చింటూ మహేందర తదితరులు పాల్గొన్నారు

# ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఘనంగా సన్మానం



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** గురుపౌర్ణమి సందర్భంగా అలాగే తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ పదవిలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గోదావరిఖనిలోని జనక్ భవన్ నందు ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా సేవలను పలువురు నేతలు ప్రశంసించారు. గత 13 సంవత్సరాలుగా పెరుగని కనీస వేతనాలపై చర్చను ప్రారంభించి, రాష్ట్రంలో సుమారు 1.3 కోట్ల అసంఘటిత కార్మికుల కోసం సంకల్పంతో ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం జనక్ ప్రసాద్. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్ సదానందం, వికాస్ కుమార్ యాదవ్, ఏనుగు రవీందర్ రెడ్డి, లక్ష్మీపతి గౌడ్, శ్రీ దాస్, ఆరేపల్లి శ్రీను, శ్రీ రాజయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# దశదినకర్మలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 10 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం ఎంవీఎస్ గార్డెన్ లో గురువారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు వెంకటరెడ్డి దశదినకర్మలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం మన తెలంగాణ రిపోర్టర్ మారేపల్లి శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్ ఆ గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అలాగే మారేపల్లి శ్రీనివాస్ కు ధైర్యం చెప్పి అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ హామీ ఇచ్చినట్లు ఎర్రశేఖర్ యువసేన నాయకుడు వేణుగోపాల్ తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి




**నేటి సాక్షి,వేమనపల్లి :** పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అటవీ రేంజ్ అధికారి మహమ్మద్ హఫీజోద్దిన్ ప్రజలను కోరారు. గురువారం నీల్వాయి అటవీ ప్లాంటేషన్ లో వనమహొత్సవం నిర్వహించి ఎస్సై శ్యామ్ పటేల్, ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రెడ్డి, విద్యార్థులు కలిసి 50 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులను తిరిగి పెంచేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## ఇద్దరికీ గాయాలు



**నేటి సాక్షి ప్రతినిధి శంకర్పల్లి న్యూస్ రంగారెడ్డి జిల్లా :** తేదీ 10/7/25 నాడు సమయం ఉదయం అందాజ 7 గంటల ప్రాంతంలో మోమిన్ పెట్ శంకరపల్లి రోడ్డు పై ఒక వికారాబాద్ డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు వికారాబాద్ నుంచి శంకరపల్లికి వస్తూ లక్ష్మారెడ్డి కూడా బస్టాప్ దగ్గర ఎదురుగుండా మోమిన్ పెట్ వైపు వెళ్తున్న ఒక టూ వీలర్ ని యాక్సిడెంట్ చేయగా టూ వీలర్ పై పై వెళ్తున్న ఇద్దరు స్నేహితులు రావత్ (25) సమేహ (25) కిందపడి బస్సు తగిలి బలమైన గాయాలు రావత్ కి కుడి కాలు రెండు చోట్ల ఫ్రాక్చర్ మరియు సమేహ కి చిన్న చిన్న గాయాలు తగిలాయి.. వారిని సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది. ప్రస్తుతం వీరి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉంది..

# యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఘనంగా నిర్వహణ



## శంకర్‌పల్లి వద్ద యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఘనంగా నిర్వహణ

**నేటి సాక్షి ప్రతినిధి శంకర్పల్లి న్యూస్ రంగారెడ్డి జిల్లా :** శంకర్‌పల్లి మండల పరిధిలోని పిల్లిగుండ్ల ఆవరణలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్ ఆధ్వర్యంలో సోమవారం యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండకల్లా నాగేందర్ రెడ్డి హాజరై, పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, "యువత ప్రతీ ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చొప్పించేందుకు కష్టపడి పనిచేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయి అని పేర్కొన్నారు. అదేసమయంలో, చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్‌లతో కలసి సమన్వయంగా పని చేయాలని యూత్ కాంగ్రెస్ సభ్యులకు సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించే లక్ష్యంతో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జి అరవింద్, అసెంబ్లీ ఇంచార్జి వసీం, చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్, జిల్లా ఉపాధ్యక్షులు బడే సంజయ్, జిల్లా సెక్రెటరీ దయ గౌడ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొట్టం నరసింహా రెడ్డి, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. సమావేశంలో నియోజకవర్గ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు యువతను చైతన్యం చేయడం, పార్టీ కార్యకలాపాలను మరింత ముమ్మరం చేయడం తదితర అంశాలపై చర్చ జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తెచ్చేందు కృషి చెయ్యాలి

## ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను పెంచి ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకురావాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు అదే విధంగా విద్యార్థుల్లో ప్రతిభ, నైతిక విలువల పెంపుకు మెగా టీచర్ ప్యారెంట్ 2.0 ఎంతో ఉపయోగపడుతుందని తల్లికి వందనం ఒక్క పథకానికే పదివేల కోట్లు కేటాయించడం విద్యాప్రమాణాల మెరుగుదలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఆయన చెప్పారు. మండలంలోని కుప్పంబాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం మెగా పేరంట్స్, టీచర్స్ మీటింగ్ 2.0 జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. అంతకు ముందు ప్రభుత్వ పాఠశాలలకు విచ్చేసిన మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి, మండలాధ్యక్షుడు ధరణి, సీనియర్ టీడీపీ నాయకులు తానికొండ కేశవులు నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు సుజనీ కుమారి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలవతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన, సరస్వతి దేవికి పూజాధి కార్యక్రమాలను నిర్వహించి, అనంతరం పేరెంట్స్ కమిటీ చైర్మన్ సునీత మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశానికి పట్టుకొమ్మలు ప్రభుత్వ బడులేనన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యనభ్యసించిన ఎందరో ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు. అయితే ఆధునిక పోకూడల తో సర్కారీ బడుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో.., వాటి పరిరక్షణకు కావలసిన చర్యలను ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిందని తెలియజేశారు. అధ్యాపకులు కూడా తల్లిదండ్రుల సమన్వయంతో ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. తామంతా గవర్నమెంట్ పాఠశాలలలోనే విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్నామని గుర్తుచేసుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలు.., ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడంలో తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు. కార్యక్రమాలను తిలకించడంతో పాటు విద్యార్థుల తల్లులు వేసిన రంగ వల్లులను ఆయన పరిశీలించారు. థగ్ ఆఫ్ వార్ లో తల్లితండ్రులతో కలిసి ఫోటో దిగి వారికి నగదు అందించారు. అనంతరం తల్లిదండ్రులు, టీచర్ల, నాయకులతో తాడు లాగే పందెంలో పాల్గొన్నారు రాష్ట్రంలో విద్యారంగ ప్రమాణాల పెంపుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లితండ్రులు విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో మెరుగైన విద్యను అందించేందుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్స్ స్కూల్స్ తెరిచేనాటికే అందించిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి దక్కిందని ఆయన చెప్పారు. కిట్స్ పై ఎవరి బొమ్మలు ముద్రించ లేదని ఆయన గుర్తు చేశారు. అలాగే పేదరికం కారణంగా విద్యకు ఏ ఒక్కరూ దూరం కాకుడదని తల్లికి వందనం పథకం కింద ఒక్కో విద్యార్థికి 13వేల రూపాయలు వారి తల్లుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందని ఆయన తెలిపారు. పది వేల కోట్లు ఒక్క తల్లికి వందనం పథకానికే ప్రభుత్వం ఖర్చు చేస్తోందని ఆయన చెప్పారు. విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వం అందింస్తోందని ఆయన చెప్పారు. కాగా ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకాన్ని గత ప్రభుత్వం నిలిపివేస్తే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి విద్యార్థి తన తల్లితండ్రులకు మొక్కలను బహుమతిగా ఇచ్చి నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని ఆయన చెప్పారు. పిల్లను ఎలా అయితే పెంచుతారో మొక్కలను అదేవిధంగా పెంచాలని తల్లితండ్రులను ఆయన కోరారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకుని తల్లితండ్రులకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి రావిళ్ళ గిరిబాబు, లెక్కల మహేష్ నాయుడు, లెక్కల సురేంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ ధనంజయులు,జె డి జగన్, మధుసూదన్ రెడ్డి, కొల్లం గుంట ముని రామిరెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి,డి.హరిప్రసాద్ , వెంకట ప్రసాద్, సాయి ప్రసాద్,కె జగదీష్ చౌదరి, మల్లి రెడ్డి, సంజీవి హరి,చిరంజీవి రాయలు, ఎంపిడిఓ ఇందిరా,మండల విద్యాశాఖాధికారులు మార్కొండేయులు నాయుడు,జయవేలు, సమగ్ర శిక్షణ ఎపిఓ డాక్టర్ సుధాకర్ నాయుడు,ఎపిఓ ఎఓ మమత,ఎపిఎం గురుమూర్తి,ఎపిఓ సుజాత, అంగన్వాడీ సూపర్ వైజర్ రేవతి, ఉపాధ్యాయులు సునీత, రవికుమార్ తల్లిదండ్రులు తదితరలు పాల్గొన్నారు.

# తుడా సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక

## తుడా పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులను వివరించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రానున్న ఐదేళ్లలో తిరుపతి నగర పరిధిని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యం తో జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలతో తుడా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. తుడా అభివృద్ధిపై స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయం ప్రొఫెసర్లు గురువారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుడా అధికారులు తుడా పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. తాము తుడాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యి తుడా అభివృద్ధికి సహకారం అందజేస్తామన్నారు. అనంతరం శెట్టిపల్లి భూములను తుడా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, పర్యాటక కేంద్రాలు ఉన్నందున నిత్యం లక్షలాదిమంది భక్తులు, పర్యాటకులు జిల్లాకు విచ్చేస్తున్నారని తెలియజేశారు. వారికి అన్ని రకాల వసతులు కల్పించడానికి తుడా కృషి చేస్తుందన్నారు. టీటీడీతో కలసి తుడా తిరుపతి నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నదని, అదే స్థాయిలో శ్రీకాళహస్తి దేవస్థానం తో కలిసి శ్రీకాళహస్తి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అందుకు అవసరమైన మాస్టర్ ప్లాన్ రోడ్లను వేస్తున్నామన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శుక్రవారం
11 జూలై 2025


# సూపర్ సిక్స్ పథకాల అమలు పై ప్రజల్లో హర్షం

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) (ఎస్.ఆర్.పురం మండలం) :** కూటమి ప్రభుత్వ సూపరిపాలనతో పల్లె ప్రాంతాలు ప్రశాంతంగా ఉన్నాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనా దక్షతను ప్రజలు మెచ్చుకుంటున్నారనీ వారు తెలిపారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాల అమలు పై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం.., ఎస్. ఆర్. పురం మండలం, కటిక పల్లెలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.., ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు.అంతకు ముందు.. కటిక పల్లెకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎస్. ఆర్. పురం మండలాధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు నేతృత్వంలో... టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజశేఖర్ నాయుడు , మండల ఉపాధ్యక్షులు నిరంజన్ రెడ్డి, కటిక పల్లి మాజీ సర్పంచులు బాబు నాయుడు, బుజ్జి ,మాజీ ఎంపీటీసీలు వేమా నాయుడు, కే.యం.రవి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి శేఖర్, బి.సి.సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సి.జీవన్ రెడ్డి , టీడీపీ నేతలు త్యాగరాజుల నాయుడు, మాధవ నాయుడు , బాలాజీ నాయుడు, ధనుంజయ నాయుడు, కూటమి నాయకులు కార్యకర్తలు మంగళ వాయిద్యాలు, బాణాసంచా.., గజమాలలతో ఘనంగా స్వాగతం పలికగా.., ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ థామస్... కూటమి శ్రేణులతో కలిసి సుపరిపాలాలు తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కటికపల్లెలోని ప్రతి గడప కెళ్ళి,.. సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంచుతూ.., ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ పథకాల అమలు తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను తక్షణం అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. అవ్వా తాతలు, ప్రత్యేక ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులు, డప్పు కళాకారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు సక్రమంగా అందజేస్తున్నారా లేదా..? అన్న విషయాన్ని వారినే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అవ్వలతో కూర్చొని కూటమి ప్రభుత్వం పని తీరు ఎలా పనిచేస్తుంది..! ఏమైనా లోపాలున్నాయా..! అని ఆ వయోవృద్ధులను అడగగా..అందుకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు. మళ్ళీ మాకు ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రావాలని కోరుకున్నారు.అనంతరం ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ... ఏడాది పాలనలో తాము చేసిన పనులు ప్రజలకు ఏ మేరకు దోహదపడ్డాయో అన్న విషయాలను స్వయంగా తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలు కూడా తమకు ఇస్తున్న గౌరవాన్ని బాధ్యతగా భావిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజల ఆశీస్సులతో.., ప్రజల ఆశయాలకు అనుగుణంగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ.., గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో.. టిడిపి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నేత, రిటైర్డ్ ఎస్పి స్వామి, పెనుమూరు మండలం మండలాధ్యక్షులు రుద్రయ్య నాయుడు, జీడి నెల్లూరు మండలం మండలాధ్యక్షులు స్వామి దాస్, కార్వేటి నగరం మండలం మండలాధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, వెదురు కుప్పం మండలం మండలాధ్యక్షులు లోకనాథ రెడ్డి, టిడిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఇందిరమ్మ, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, నియోజకవర్గ యువత అధ్యక్షులు కిషన్ చంద్ , కూటమి నాయకులు, రెడ్డెప్ప, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వెలుమ సంఘ అభివృద్ధికి కృషి

## తెలంగాణ రాష్ట్ర పౌల్ట్రీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జూపల్లి భాస్కర్ రావు



**నేటి సాక్షి, రాయికల్ :**పద్మనాయక వెలుమ సంక్షేమ సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర పౌల్ట్రీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జూపల్లి భాస్కర్ రావు అన్నారు. గురువారం హైదరాబాదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం సభ్యులు తమ గ్రామం లోని అసంపూర్తిగా ఉన్న భవనం పూర్తి చేయడానికి ఆర్థిక సాయం కోరగా రూ.రెండు లక్షల రూపాయలు వెలుమ సంక్షేమ సంఘం అధ్యక్షులు రత్నాకర్ రావు ఆధ్వర్యంలో గంౖడ శ్రీనివాస్ రావు సహాయ సహకారాలతో హైదరాబాద్ కి చెందిన తెలంగాణ పౌల్ట్రీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జూపల్లి భాస్కర్ రావు అధ్యక్షులకు అందజేశారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ అల్లిపూర్ కు చెందిన పద్మనాయక వెలుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. పద్మనాయక వెలుమ సంక్షేమానికి పాటుపడే వ్యక్తులకు వ్యవస్థలకు తన వంతు సహకారం తప్పక ఉంటుందని భాస్కర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐవా ప్రధాన కార్యదర్శి పూసుకూరి శ్రీకాంత్ రావు, గంౖడ శ్రీనివాస్ రావుగారికీ పద్మనాయక వెలుమ సంఘం యువజన అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస రావు కోశాధికారి ద్యావనాపెల్లి వేణుగోపాల్ రావు సంఘం తరుపున భాస్కర్ రావు కి, శ్రీనివాస్ రావు కి, శ్రీకాంత్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అలరించిన 'నారద మహా పురాణ' సప్తాహం

## వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన అష్టాదశ మహాపురాణ జ్ఞాన యజ్ఞంలో భాగంగా.. 3వ అనుగ్రహం 'శ్రీ నారద మహాపురాణం' అలరించింది. శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మచే కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరుగుతున్న సప్తాహం 7వ రోజు గురువారం వైభవంగా జరిగింది. సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ దంపతులు గురు వందనం చేశారు. ప్రవచనంలో భాగంగా పూరి జగన్నాథ క్షేత్ర వైభవాన్ని, ప్రయాగ క్షేత్ర మహత్యం వివరించారు. శ్రీ నారద మహాపురాణంలో వ్యాసుల వారు వివరించిన రుక్మాంగద మహారాజు ఏకాదశి వ్రత కథ, గంగా నది అవతరణ, ప్రాశస్త్యం గురించి బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ మనోహరంగా వివరించారు. సమితి అధ్యక్షులు మంచాల జగన్ మాట్లాడుతూ.. లోక కళ్యాణం కోసమే సనాతన ధర్మ ప్రచార సమితి పక్షాన 18 పురాణాల ప్రవచన జ్ఞాన యజ్ఞాన్ని చేపట్టామన్నారు. సప్తాహంలో భాగంగా ప్రతిరోజు సభాస్థలి వద్ద స్వయంగా 6 వందల మంది, ఆన్ లైన్లో లైవ్ ద్వారా సుమారు 2 వేల మంది ప్రవచనం వినడం సంతోషకరమని పేర్కొన్నారు. సప్తాహం ముగింపు, గురుపౌర్ణమి సందర్భంగా అమ్మవారికి, వేదవ్యాస భగవానులకు ప్రత్యేక పూజ నిర్వహించారు. సప్తాహం పరిసమాప్తి సందర్భంగా విచ్చేసిన భక్తులందరూ గురువు గారిని ఘనంగా సన్మానించి మహా ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సమితి పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, మహా ప్రసాద సమర్పకులు వెలుగూరి సంతోష్, నిర్వాహకులు దొంతుల సుందరవరదరాజన్, మర్రి శంకరయ్య, బాశెట్టి కిషన్, వొటారి చిన్న రాజన్న, శక్కరి వెంకటేశ్వర్, పిన్నంశెట్టి భానుమూర్తి, చౌడారపు శ్రీనివాస్, భోగ శ్రీధర్, ఎనుగందుల శ్రీనివాస్, వనపర్తి చంద్రం, కంటాల రవీందర్, పడిగెల పవన్, మహర్షి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# బాలికల ఆరోగ్యానికి పెద్ద సమస్య రక్తహీనత




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బాలికల ఆరోగ్యానికి సంబంధించి పెద్ద సమస్య రక్తహీనతకు దారితీసే పోషకాహార లోపం అని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రోజు గొల్లపల్లి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూక్ష్మపోషకాల లేమి వల్ల ప్రపంచవ్యాప్తంగా పందొమ్మిదేళ్ల లోపు బాలికలు దాదాపు అయిదుకోట్ల మంది తక్కువ బరువుతో ఉన్నారు. మరో పదికోట్ల మంది రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. మనదేశంలో 56 శాతం అమ్మాయిలు పోషకాహార లోపం కారణంగా తలెత్తే రక్తహీనత బాధితులు పిల్లలు ఇలా దీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడడం వల్ల వారి విద్య, ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లుతున్నయని ఆవేదన వ్యక్తపరిచారు. ఈపరిస్థితి లింగ సమానత్వానికి ప్రధాన ఆటంకంగా మారుతోంది. ఈ సమస్యల్ని అధిగమిస్తే లక్షలాది బాలికల ప్రాణాలు నిలవడమే కాదు, ఉత్పాదకత 17 శాతం పెరుగుతుందని తెలిపారు. స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ స్వరూప ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు . 36 మంది విద్యార్థినిలకు మందులను ఉచితంగా అందించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.అనిత, వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 10 :** దేవరకద్ర మున్సిపాలిటీ కమిషనర్ బి.నరేష్ ను గురువారం మండల మాజీ ఎంపీటీసీ ఉస్కిల్ల వెంకటరాములు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ నరేష్ ఇటీవల బదిలీపై దేవరకద్ర కు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీలో నూతనంగా వచ్చిన దేవరకద్ర మున్సిపల్ కమిషనర్ నరేష్ ను మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు పూలమాలవేసి, శాలువా కప్పి సత్కరించారు. అలాగే స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా సిత్యా నాయక్ ను కూడా ఘనంగా సన్మానించారు.

# వెంకన్న స్వామికి గరుడ సేవ



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలో గల అతి పురాతమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం గరుడ సేవ అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేక, అర్చనలు ఆలయ పూజారి బిర్గంది నరసింహచారి నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి విజేత హాస్పిటల్, కరీంనగర్ డాక్టర్ వెంకట్ రెడ్డి ఎల్మారెడ్డి మరియు డాక్టర్ సంతోష్ రెడ్డిలు దాతలుగా వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతి రాజం నర్సయ్య,ధర్మకర్తల నేతి శ్రీనివాస్, కటకం దివాకర్, గొడుగే రాములు, చిలివేలు విజయకుమార్,గంగాధర్, పద్మ, EO విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య వెంకటేశ్వర భజన మండలి, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ

## ఎస్సై వెంకటేశ్వర్లు



**నేటి సాక్షి,నారాయణపేట. జులై 10 :**నారాయణపేట జిల్లా కేంద్రంలో దొంగతనాల నివారణకు జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఎక్లాస్పూర్ ప్రధాన రహదారిపై ఫింగర్ ప్రింట్ డివైస్ తో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కర్ణాటక నుంచి వచ్చే పోయే వాహనాలను, అపరిచిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగిన, కనిపించిన వెంటనే ప్రజలు లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని SI గారు కోరారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని గారు తెలిపారు.

# డ్రోన్ తో నానో యూరియా పిచికారి డెమో

**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జులై 10 :**డ్రోన్ తో నానో యూనియ నానో డి ఏ పి మందులు పిచికారి డెమో రేలకుంట గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వ్యవసాయ శాఖ, ఇఫ్కో వారి ఆధ్వర్యంలో డ్రోన్ తో నానో యూరియా,నానో డి ఏ పి మందులు పిచికారి డెమో(ప్రదర్శన) కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇట్టి కార్యక్రమం లో ఇఫ్కో,వ్యవసాయ అధికారులు రైతులకు డ్రోన్ నానో యూరియా , డి ఏ పి పిచికారి ద్వారా కలిగే ప్రయోజనాలు, సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరిస్తారు.కావున అందరూ తప్పకుండా రైతులు హాజరు కావాలని మండల వ్యవసాయ అధికారి రజిత తెలిపారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ



**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బుధవారం నిండు గర్భిణీ పురిటి నొప్పులతో ఆరోగ్య కేంద్రంకు రాగా వైద్య సిబ్బంది లేకపోవడంతో ప్రసవ వేదనకు గురైంది. ఇట్టి విషయంపై పలు పత్రికలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవ వేదన ప్రచురితం కాగా గురువారం డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ ఓ డా.సుధాకర్ నాయక్, ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డా.కృపాబాయ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఇకముందు ఇటువంటి తప్పు జరగ కూడదని,తప్పు చేసినా వారిపైన క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.పీహెచ్ సీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలం గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఏవైనా అనుకోని విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు 108 కు అలాగే పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ఆదేశించారు. డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రు ల్లో మాత్రమే జరిగేలా చూడాలని,రోగ నిర్ధారణ అనంతరం కార్డు మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కమ్యూనిటీ అధికారి కే.వెంకటేశ్వర్, డీపీహెచ్ ఎన్ ఆర్ఎస్ పద్మ,ఎస్ యుఓ జగదీష్, వైద్యాధికారి డాక్టర్ రాజేష్, వసంత, సూపర్వైజర్స్ అపరంజి, రాంశెట్టి బాపు, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసీ అధికారి, ల్యాబ్ టెక్నీషియన్, ఎంఎల్ హెచ్ పిలు,ఎఎన్ఎం లు పాల్గొన్నారు.

## మహిమ సువార్త సభలు




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల్ జిల్లా కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో జూలై 15.16. మంగళ బుధ వారం రోజుల్లో కొండాపురం గ్రామంలో మహిమా సువార్త సభలు నిర్వహిస్తున్నట్లు బైబిల్ మిషన్ సంఘ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు గద్వాల్ జిల్లా లో చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి రాయచూర్ కర్ణాటక సరిహద్దుల నుంచి బైబిల్ మిషన్ సంఘ సభ్యులు అందరూ కలిసి సభలను విజయవంతం చేయగలరని సందేహం ఇచ్చారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో కళాజాత



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను పురస్కరించుకొని కళాజాత ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు రుణాలు, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వనమోత్సవ కార్యక్రమాలు, ఆదాయ అభివృద్ధి అవకాశాలు వంటి పథకాలపై పాటల రూపంలో, ప్రసంగాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ డీఆర్డీఓ సుధీర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విద్యాసాగర్,ఎంపీడీవో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ జెల్ల ప్రభాకర్, ఏపిఎం నర్సయ్య, సీసీలు సారయ్య, జీపి సెక్రటరీ ప్రణీత్, వివో పద్మ, కళాబృంద సభ్యులు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్లు కేజీ వీల్స్ తో రోడ్డు పైకి వస్తే కేసులు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రం లో ట్రాక్టర్లు కేజీ వీల్స్ తో రోడ్డు పైకి వస్తే కేసులు నమోదు చేస్తామని గొల్లపెల్లి ఎస్ఐ ఎం కృష్ణసాగర్ రెడ్డి హెచ్చరించారు. ఎస్సై మాట్లాడుతూ కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లపైకి కొందరు వ్యక్తులు తమ ట్రాక్టర్ కేజీ వీల్స్ తో రావడం వల్ల బీటీ రోడ్లు తారు రోడ్లు డ్యామేజ్. అవుతున్నా యన్నారు. కేజీ వీల్స్ తో రోడ్లపైకి వస్తే కేసులు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేస్తాము అని ఎస్సై తెలిపారు

## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే పర్యటన



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 10 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని ఆయా మండలాలలో శుక్రవారం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 10 గంటలకు చిన్న చింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో సైన్సు ల్యాబ్ ను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.అలాగే 11:00 గంటలకు మదనపురం మండలం లోని మార్కెట్ యార్డ్ లో హమాలి సంఘం భవన నిర్మాణం కోసం నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11:30 గంటలకు మదనపురం మండలం కొన్నూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గోవర్ధన్ నాయక్ కోరారు.

## పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నేటి సాక్షి. కొడిమ్యాల :** 10,జూలై చొప్పదండి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గంగాధర క్రాస్ రోడ్ చర్చిలో గురువారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా పర్లపల్లి ఏలీయా, ఉపాధ్యక్షుడిగా జాన్ ,ప్రధాన కార్యదర్శిగా సాము వినయ్ కుమార్,సంయుక్త కార్యదర్శిగా అశోక్,కోశాధికారిగా టైటస్ లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ఎస్.తిమోతి జయరాజ్,పి.అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఆరు మండలాల పాస్టర్లు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవాలు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక అర్చనలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరి, జూలై 10: చంద్రగిరి పట్టణంలోని శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి మహోత్సవాలు నేడు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. బాబాను దర్శించుకుని, ఆలయ ప్రాంగణం నుంచి నిర్వహించిన ఊరేగింపులో ఆయన స్వయంగా పాల్గొని వాహనాన్ని మోశారు.గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చక బృందం, కూటమి నాయకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు సాయి నాధుని దర్శనం కల్పించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల పేరుతోనూ, ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యుల పేరుతోనూ ఆలయ అర్చకులు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. గురుపౌర్ణమి ప్రాముఖ్యతపై ఎమ్మెల్యే నాని: ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడు తూ, ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా జరుపు కుంటారని తెలిపారు. గురువులకే గురువు అయిన వ్యాస మహర్షి జన్మదినాన్ని యావత్ భారతదేశం గురుపౌర్ణమిగా వేడుకగా జరుపుకుంటుందని చెప్పారు. దక్షిణామూర్తి, దత్తాత్రేయ స్వామి, శిరిడీ సాయినాధుడు, రాఘవేంద్ర స్వామిని గురుపౌర్ణమి రోజున ఆరాధిస్తే మంచి శుభ ఫలితాలు కలుగుతాయని వివరించారు. మతాలకు, ప్రాంతాలకు, కులాలకు అతీతంగా శిరిడీ సాయినాధుని సేవించడం వలన ఎంతో మానసిక ప్రశాంతత, కార్యసాధన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే నాని పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయినాధుని దర్శనం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. సాయినాధుని ఆశీస్సులతో చంద్రగిరి నియోజకవర్గానికి మరింత అభివృద్ధి కలుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని సాష్టాంగ నమస్కారం చేస్తూ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, తులసి రెడ్డి, గౌస్ భాషా,మంగాపురం భాస్కర్,మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాని కూటమి నాయకులను, భక్తులను, పట్టణవాసులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.

## విద్యుత్‌ను చౌర్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

- విద్యుత్ చౌర్యానికి పాల్పడిన 13 మందికి అపరాధ రుసుము నమోదు
- సూపరిండెంట్ ఇంజనీర్ జి. ఆంజనేయులు



**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల) జూలై10 :** విద్యుత్ ను చౌర్యం చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సూపరిండెంట్ ఇంజనీర్ జి. ఆంజనేయులు అన్నారు. బాపట్ల టౌన్ సెక్షన్ నందు విద్యుత్ అధికారులు 54 బృంధాలుగా ఏర్పడి ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడులలో మొత్తం 3517 సర్వీసులు తనిఖీ చేసి అందులో విద్యుత్ చౌర్యానికి పాలపడుతున్న 13 మందికి 65000, అనుమతికి మించి లోడ్ వాడుతున్న 138 మందికి 5,26,600 అపరాధ రుసుము విధించారు మరియు అనుమతి ఇచ్చిన కేటగిరి లో కాకుండా వేరొక కేటగిరీలో వాడుతున్న 18 మందికి 1,34,000 అపరాధ రుసుము విధించారు. అదేవిధంగా విద్యుత్తు మీటర్ లేకుండా దొంగతనంగా వైర్లపై వేసి కరెంటు తీసుకుంటే చట్ట చట్టరీత్యా నేరం అటువంటి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.ఈ దాడులలో బాపట్ల జిల్లా సూప రిండెంట్ ఇంజనీర్ జి. ఆంజనేయులు , బాపట్ల ఆపరేషన్ డివిజన్ ఈఈ జి. భాస్కర రావు , విజిలెన్స్ ఈఈ మన్నెం భాస్కర్ రావు , విజిలెన్స డిఈ విజయ శ్రీనివాస్ , బాపట్ల డిఈ తోటకూర శ్రీనివాస్ రావు , పొన్నూరు డి ఈ వెంకటేశ్వర రావు, బాపట్ల ఏ ఏ ఓ రామ సురేష్ మరియు బాపట్ల డివిజన్ ఏఈలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సూపరిండెంట్ ఇంజనీర్ జి. ఆంజనేయులు మాట్లాడుతూ విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలియచేసారు. సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి నిరంతర విద్యుత్ సరఫరాకు పలు సూచనలు చేశారు.

## దేవాలయాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలి

### సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన-ఎస్ఐ సౌజన్య



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల పరిధిలోగల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఉన్న శ్రీ శిరిడి సాయి దేవాలయాన్ని గురు పౌర్ణమి సందర్భంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్ఐ బీ. సౌజన్య. దేవాలయ యాజమాన్యం తో భద్రతాపరమైన అంశాలపై చర్చించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ఐ బి. సౌజన్య మాట్లాడు తూ, దేవాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను అరికట్టే అవకాశం ఉందని చెప్పారు. ఎస్ఐ సూచన మేరకు యాజమాన్యం సానుకూలంగా స్పందించి త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఇతర దేవాలయాల యజమాన్యాలు కూడా గుడులలో భద్రతను పెంచేందుకు సీసీ కెమెరాల ఏర్పాటును పరిగణనలోకి తీసుకోవాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ రావు, పోలీస్ సిబ్బంది, ఆలయ నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు తిరిగి బీసీల అభ్యున్నతికి కృషి చేస్తా

### చిత్తూరు ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్ పార్టీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా గోవర్ధన్ యాదవ్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని అనుపల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన్ యాదవ్ (శాంబయ్య)చిత్తూరు ఉమ్మడి జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అదేవిధంగా మా రాజకీయ గురువు యద్దుల చంద్రశేఖర్ రెడ్డి నాపై నమ్మకం ఉంచి ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి బి సి సెల్ కార్యదర్శిగా పదవిని అప్పగించినందుకు జిల్లా వ్యాప్తంగా పల్లె పల్లెకు తిరిగి బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందేలా న్యాయం జరిగేలా చేస్తానని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని నా వంతు శక్తి వంచన లేకుండా కష్టపడి చంద్రగిరి ఎమ్మెల్యే గా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని, మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని విజయం సాధించేందుకు బి సి నాయకులు కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానన్నారు